03-03Pg1exHMNWJQE.qxdO/P:03-03Pg1exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

3-3-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 31 పేజీలు: 16 వెల: 6.50


ఆరుకు చేరిన కల్తీపాల మృతులు

పురుగుల మందు తాగి ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

2

# జోరుగా వార్



ఇజ్రాయెల్- అమెరికా బాంబు దాడికి ఇరాన్‌లో ఎగిరిపోతున్న శాంతికపోతాలు

## మూడో రోజున దాడులు ముమ్మరం

ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ సతీమణి మృతి

హార్మోజ్ మూసివేతతో చమురు ధరలకు రెక్కలు



ఇజ్రాయెల్- అమెరికా దాడులతో ఇరాన్‌లో నేలకూలిన భవనాలు, ఎగసిపడుతున్న పొగలు

కువైట్‌లో మూడు అమెరికా యుద్ధవిమానాలు కూల్చివేత

70 హెజ్బొల్లా స్థావరాలు టార్గెట్‌గా ఇజ్రాయెల్ దాడులు

యుఎస్ బేస్‌లపై ఇరాన్ ప్రతీకార దాడులు

తాత్కాలిక సుప్రీం కమాండర్ కూడా దాడుల్లో మరణించినట్లు కథనాలు, ఖండించిన ఇరాన్

**టెహ్రాన్, మార్చి 2:** ఇరాన్ అణ్వాయుధ తయారీని నిలిపివేయాలని, ఒప్పందానికి నిరాకరించడంతో సైనిక చర్యలుచేపట్టిన అమెరికా, ఇజ్రాయెల్ దాడులు మూడోరోజు కూడా కొనసాగాయి. సుదూర లక్ష్యాలుఛేదించగలిగే క్షిపణులతో

>>2



యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదు

ఇరాన్ మిసైల్ వ్యవస్థను నాశనం చేస్తాం: ట్రంప్

# అన్ని శాఖల్లో ఏఐ

డ్రోన్, సిసిటివి, శాటిలైట్ డేటా సమీకృతం చేసే మెకానిజం

బాణాసంచా పేలుళ్ల నివారణకు శివకాశి విధానాలపై అధ్యయనం

బస్ స్టేషన్లలో వేసవి సౌకర్యాలు

ఆర్టీజీఎస్ సమీక్షలో సిఎం చంద్రబాబు



సోమవారం అమరావతిలో ఆర్టీజీఎస్‌పై సమీక్షలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని ప్రభుత్వ శాఖల్లో కృతిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత మరింత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... వివిధ అంశాలపై చర్చించారు. డ్రోన్, సీసీ టీవీ కెమేరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి. వినియోగించుకునేలా ఒక మెకానిజం తీసుకురావాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్‌స్టేషన్లలో మంచి నీటికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా జరిగేలా పరిస్థితులు ఉండాలన్నారు.ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా... ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలి అన్నారు. పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్ స్టేషన్‌లో తాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్, సీటింగ్ ఏరియాపై ప్రయాణికుల నుంచి అసంతృప్తి.. మొత్తం రాష్ట్రంలోని అన్ని బస్టేషన్‌లో టాయిలెట్స్ మరమ్మతులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలి... రాష్ట్రంలో వరుస ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలి, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలన్నారు. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలు, సిబ్బంది ప్రవర్తనపై సంతృప్తి

>>2

సిఎంఒ ఎక్స్ అఫిషియో స్పెషల్ సిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన కె. విజయానంద్

3

# భారత్‌కు కెనడా యురేనియం

ఉభయదేశాల మధ్య రూ.23 వేల కోట్ల ఒప్పందం

కొత్త అణుసాంకేతికతపై కలిసి పనిచేస్తామన్న ప్రధాని మోడీ, కెనడా ప్రధాని మార్క్ కెర్నీ



న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సోమవారం ప్రధాని మోడీతో భేటీ అయిన కెనడా ప్రధాని మార్క్

**న్యూఢిల్లీ, మార్చి 2:** మధ్యప్రాచ్యంలో ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారత్‌కు కీలకమైన దౌత్య, ఇంధన రంగానికి సంబంధించి శుభవార్త అందింది. భారత్, కెనడా మధ్య సుమారు 2.6 బిలియన్ డాలర్ల (రూ.23,000 కోట్లు) విలువైన దీర్ఘకాలిక యురేనియం సరఫరా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భారత శాంతియుత అణుశక్తి కార్యక్రమానికి స్థిరమైన ఇంధన భద్రత లభించనుంది. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కెనడా ప్రధాని మార్క్ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఈ ఒప్పందం ప్రకటించారు. 2026 చివరి నాటికి సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సిఇపిఎ)ను పూర్తి చేయాలని రెండు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ "దీర్ఘకాలిక

>>2

## గల్ఫ్ బాధితులను వెంటనే రప్పించండి

ప్రభుత్వానికి జగన్ విజ్ఞప్తి

**విజయవాడ మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** గల్ఫ్‌లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను వెంటనే వెనక్కి రప్పించాలని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.



మధ్య పాశ్చ్య దేశాల్లో యుద్ద వాతావరణం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు జగన్ గల్ఫ్ దేశాల్లో వేలాది మంది ఆంధ్రులు ఉద్రిక్త పరిస్థితుల్లో ఇరుక్కు పోయారని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, గల్ఫ్ దేశాల్లో వేలాది మంది ఆంధ్రులు ఉపాధి కోసం పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత

>>2



# గల్ఫ్‌లో చిక్కుకున్న తెలుగువారికి పూర్తి సాయం

అక్కడ మన పౌరులు సురక్షితంగా ఉండడానికి తగిన ఏర్పాట్లు: సిఎం చంద్రబాబు

**విజయవాడ మార్చి 2,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమాసియాలో తలెత్తిన యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దీనిపై ఆర్టీజీఎస్ అధికారులు, ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ తదితర దేశాల్లోని రాష్ట్ర ప్రజలు యుద్ధంకారణంగా ఎలాంటి ఇబ్బందులు పడకుండాచూడాలన్నారు. ఇందుకోసంకేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అక్కడ చిక్కుకుపోయిన వారిని సంప్రదించి, తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం నిర్దేశించారు. సహాయక చర్యల విషయంలో ఏపీ ఎన్ఆర్టీ, ఆర్టీజీఎస్ కలిసి పనిచేయాలని, నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులకు సీఎం చెప్పారు. కేంద్రం ద్వారా ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి, అందరూ సురక్షితంగా ఉండేలా చూడాలని చెప్పారు. వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన రాష్ట్ర ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఎయిర్ పోర్టులు మూసివేయడం, విమాన సర్వీసుల రద్దుతో వెంటనే రాష్ట్రానికి తిరిగి వచ్చే పరిస్థితులు లేనందున, పరిస్థితులు చక్కబడేవరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, దీనికి ఏపీ ఎన్ఆర్టీ సహకరిస్తుందని సీఎం చెప్పారు.

**హెల్ప్ లైన్ నెంబర్ 08632340678..**

గల్ఫ్ దేశాల్లో రాష్ట్ర ప్రజల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఎన్ఆర్టీతో కలిసి చర్యలు చేపట్టింది. వారికి సహాయం కోసం 08632340678 హెల్ప్ లైన్ నెంబర్, 85000 27678 వాట్సప్ నెంబర్‌ను 24 గంటలు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఏపీ ఎన్ఆర్టీ కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి కల్పిస్తున్నారు. ప్రవాసాంధ్రులు సంప్రదించిన వెంటనే ఏపీ ఎన్నార్టీ వారికి తక్షణం సహాయ, సహకారాలు అందించేలా ఏర్పాట్లు చేసింది. హెల్ప్ లైన్ నెంబర్లతో పాటు హెల్ప్‌లైన్ ఈ మెయిళ్లు,వెబ్సైట్‌ను కూడా సంప్రదించవచ్చు. ఈ సమీక్షలో ఆర్టీజీఎస్ అధికారులు, ఎన్ఆర్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐపిఎస్ అధికారి సునీల్ నాయక్‌కు హైకోర్టులో చుక్కెదురు

2

5వ తేదీలోగా విచారణకు హాజరు కావాలని ఆదేశం




03-03pg2exHMNWJQE.qxdO/P:03-03pg2exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1





వికారాబాద్‌లో డిసిసి అధ్యక్షుల సమావేశానికి వెళ్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, తెలంగాణ సిఎం రేవంత్, ఎపి పిసిసి చీఫ్ షర్మిల

# గల్ఫ్ బాధితులను వెంటనే రప్పించండి

>> ఉద్రిక్త పరిస్థితుల వల్ల వారి భద్రతపై తీవ్ర ఆందోలన నెలకొన్నదన్నారు. విమాన సర్వీసుల రద్దు, విమానాశ్రయాల్లో ఆంక్షలు విధించడంతో అనేక మంది అక్కడికక్కడే ఇరుక్కుపోయారి తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు వైఎస్ జగన్. అవసరమైతే ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేసి ప్రవాసాంధ్రులను సురక్షితంగా స్వదేశానికి తరలించాలని సూచించారు. అలాగే గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరపాలని, రాష్ట్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి హెల్ప్‌లైన్ నంబర్లను ప్రకటించాలని కోరారు. అక్కడి పరిస్థితులపై వారి కుటుంబాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రవాస ఆంధ్రుల భద్రత మరియు సురక్షిత ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యంగా ఉండాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్రానికి చెందిన వారందరినీ సురక్షి తంగా ఇక్కడికి తీసుకురావడంలో ప్రభుత్వం చొరవ చూపాలని, ఈ విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుని, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా వారందరి నీ తరలించాలని కోరారు. ఇంకా గల్ఫ్ దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలతో కూడా సమన్వయం చేసుకుని, ప్రవాస ఆంధ్రుల పరిరక్షణకు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా అక్కడి వారి పరిస్థితిని ఎప్పడికప్పుడు, వారి కుటుంబాలకు తెలియజేసే విధంగా ఇక్కడ ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నెంబర్లు కూడా అందుబాటులోకి తేవాలని జగన్ సూచించారు. ప్రవాసాంధ్రుల భద్రత, వారి సురక్షి త ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగా పేర్కొన్న జగన్, ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం పని చేయాలని ఆయన పదే,పదే విజ్ఞప్తి చేశారు. అటు కేంద్రం సైతం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. ఈ ఉద్రిక్తతల సమయంలో దేశంలో ముందస్తు చర్యల పైన హెచ్చరిక లు చేసింది. దేశంలో ఎక్కడా సామాజిక, మత పరమైన ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ లేఖ రాసింది. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా పూర్తి అప్రమత్తత తో వ్యవహరించాలని నిర్దేశించింది.

## ఇజ్రాయెల్, ఇరాన్ గల్ఫ్‌దేశాల భారతీయుల భద్రతపై సమీక్ష

### ప్రధాని మోడీ అధ్యక్షతన అత్యవసర భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 2:** ఇజ్రాయెల్‌ఇరాన్ మధ్య యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో పశ్చిమాసియా మొత్తం అల్లకల్లోలంగా మారింది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన అత్యున్నత స్థాయి భద్రతా కేబినెట్ కమిటీ సమావేశం జరిగింది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు పర్యటన ముగించుకుని న్యూఢిల్లీకి చేరుకున్న కాసేపటికే ప్రధాని మోదీ ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ అత్యున్నత స్థాయి సమావేశంలో దేశ భద్రత, వ్యూహాత్మక విషయాలపై ప్రధానంగా చర్చించారు. పశ్చిమాసియాలో నివసిస్తున్న సుమారు 9 మిలియన్ల మంది భారతీయుల భద్రతపై సిసిఎస్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ముఖ్యంగా ఇజ్రాయెల్‌లోని 40,000 మంది, ఇరాన్‌లోని 10,000 మంది భారతీయుల పరిస్థితిని సమీక్షించారు. యుద్ధ ఉద్రిక్తతల వల్ల విమాన సేవలు నిలిచిపోయి, దుబాయ్ వంటి విమానాశ్రయాలలో చిక్కుకుపోయిన వందలాది మంది భారతీయులను సురక్షితంగా తరలించే అంశంపై చర్చించారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల అనంతరం ఇరాన్ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ మరణంతో తలెత్తిన తాజా పరిస్థితులను ఉన్నతాధికారులు కమిటీకి వివరించారు. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ పాల్గొన్నారు. భారత చమురు వాహక సంస్థలకు ప్రధాన మార్గమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం వల్ల చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడే ప్రమాదంపై కూడా కమిటీ చర్చించింది. పశ్చిమాసియాలోని భారత రాయబార కార్యాలయాలు స్థానిక భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని, హెల్ప్‌లైన్‌లను అందుబాటులో ఉంచామని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# బీ అలర్ట్!

### మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు

### ప్రత్యేక నిఘా పెట్టండి: రాష్ట్రాలకు హోంశాఖ లేఖ

**న్యూఢిల్లీ, మార్చి 2:** మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. కొన్ని శక్తులు ఇరాన్‌లో కొనసాగుతున్న పరిస్థితిని వినియోగించుకుని దేశవ్యాప్తంగా హింసను రెచ్చగొట్టడానికి చూస్తాయని నిఘా సంస్థలు సంకేతాలు ఇచ్చిన నేపథ్యంలో కేంద్రం ఈ సమాచారం అందించింది. అమెరికా– ఇజ్రాయెల్ సైనిక చర్యలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందిన నేపథ్యంలో ఈ మేరకు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఎ) సోమవారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు లేఖ రాసింది. ప్రదర్శనల నుండి తలెత్తే ఏవైనా శాంతిభద్రతల సమస్యల పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇరాన్‌కు మద్దతుగా లేదా వ్యతిరేకంగా నిర్వహించే ఏవైనా నిరసనలను నిశితంగా పరిశీలించాలని, అటువంటి సమావేశాలు ప్రజా క్రమాన్ని దెబ్బతీయకుండా చూసుకోవాలని హోంశాఖ తన లేఖలో రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కోరింది. ఏవైనా అవాంఛనీయ సంఘటనలను నివారించడానికి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని, నిఘా సమాచారాన్ని నిశితంగా పరిశీలించాలని మంత్రిత్వ శాఖ నొక్కి చెప్పింది. కొన్ని అంశాలు అశాంతిని ప్రేరేపించడానికి పరిస్థితిని ఉపయోగించుకోవడానికి ప్రయత్నించవచ్చనే ఆందోళనల ఆధారంగా ఈ సలహా ఇవ్వబడింది.

## ఐపిఎస్ అధికారి సునీల్ నాయక్‌కు హైకోర్టులో చుక్కెదురు

### 5వ తేదీలోగా విచారణకు హాజరు కావాలని ఆదేశం

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ వ్యవహారంలో ఈ కేసు దర్యాప్తు చేస్తున్న అధికారి ముందు హాజరు కావాలని బిహార్ కేడర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ నాయక్‌ను హైకోర్టు ఆదేశించింది. మార్చి 5వ తేదీ లేదా అంతకంటే ముందు దర్యాప్తు అధికారి ఎదుట హాజరు కావాలని జారీ చేసిన ఆ ఆదేశాల్లో నాయక్‌కు హైకోర్టు స్పష్టం చేసింది. ఎలాంటి కఠిన చర్యలకు పాల్పడకుండా చట్టంలోని నిబంధనలను లోబడి సునీల్ కుమార్ నాయక్‌ను విచారించాలని దర్యాప్తు అధికారికి ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు సూచించింది. ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సోమవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు పై విధంగా స్పందించింది. ఇక మార్చి 9వ తేదీకి సునీల్ కుమార్ ప్రధాన బెయిల్ పిటిషన్ విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈ సందర్భంగా రాజకీయ కారణాలతో తన పిటిషనర్‌ను నిందితుడిగా చేర్చారంటూ సునీల్ తరఫు సీనియర్ న్యాయవాది పరమేశ్వర్ వాదనలు వినిపించారు. ఈ కస్టోడియల్ టార్చర్‌తో సునీల్ నాయక్‌కు సంబంధం లేదని కోర్టు దృష్టికి ఈ సందర్భంగా పరమేశ్వర్ తీసుకెళ్లారు. సునీల్ నాయక్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని పోలీసుల తరఫు సీనియర్ న్యాయవాది సిద్దార్ధ్ లూథ్రా కోర్టుకు వివరించారు. అలాగే సునీల్ నాయక్ ముందస్తు బెయిల్ కోరుతూ వేసిన పిటిషన్‌ను గుంటూరు కోర్టు గతంలో కొట్టి వేసిందంటూ హైకోర్టు దృష్టికి సిద్ధార్ధ్ లూథ్రా తీసుకెళ్లారు.

పోలీసుల మొదట నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో పేరు లేదనే కారణంతో పిటిషనర్ దర్యాప్తు నుంచి తప్పించుకో లేరని హైకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఎఫ్ఐ ఆర్‌లో అందరి నిందితుల పేర్లు చేర్చాల్సిన అవసరం లేదని.. ఈ కేసు దర్యాప్తు సాగుతున్నకొద్ది మరికొంతమంది నిందితులను చేర్చే అవకాశం ఉంటుందని హైకోర్టు పేర్కొంది. దర్యాప్తునకు సహకరించాల్సిన చట్టబద్ధమైన విధి పిటిషనర్‌కు ఉందని హైకోర్టు తెలిపింది. ఈ కేసు విచారణను ఈ నెల 13కు వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

03-03-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
○పౌర్ణమి సా.5.11, మఖ ఉ.7.32
వర్జ్యం : మ.3.34-సా.5.11
దు.ఉ.8.47-9.34, రా.11.00-11.47
శుభసమయం:ఉ.6.30-7.30, సా.6.30-7.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగంలో నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ధన లాభం.

**వృషభం:** సంతానం విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తారు. నూతన వరిశ్రమలను ప్రారంభిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

**మిథునం:** విధుల నిర్వహణలో వ్యాపార రంగాలలో అభివృద్ధి కనిపిస్తుంది. విదేశీ యానాలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి.

**కర్కాటకం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** అనుకోని అతిథుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. వస్త్రలాభం.

**కన్య:** ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి. శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. భూముల కొనుగోలు చేస్తారు.

**తుల :** సన్నిహితుల నుండి ఆశ్చర్యకరమైన వార్తలు అందుకుంటారు. చాకచక్యంగా వ్యవహరించి ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** నూతన ఉద్యోగానికై చేసే దరఖాస్తులు, సంప్రదింపులు, పర్యటనలు లాభిస్తాయి. క్రయవిక్రయాలలో లాభాలు.

**ధనుస్సు:** ఆస్తి తాలూకా వివాదాలను సాధ్యమైనంత తొందరగా పరిష్కారం చేసుకోవడమే మంచిదని భావిస్తారు.

**మకరం:** ఋణ యత్నం ఫలిస్తుంది. ఆరోగ్యం సాధారణంగా వుంటుంది. పనులు నెమ్మదిగా పూర్తిచేస్తారు.

**కుంభం:** పెట్టుబడులకు తొందరపాటు వద్దు. భూముల విషయంలో నెలకొన్న వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**మీనం :** నూతన ఒప్పందాలలో జాగ్రత్తలు పాటించండి. కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. ప్రయాణాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అన్ని శాఖల్లో ఎఐ

>> వ్యక్తమైందని వివరించిన అధికారులు. అవినీతికి తావులేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం ఇవ్వాలని చెప్పిన సీఎం అటు పెన్షన్ల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే, ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా, అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి తప్ప, పదేపదే ఒకేరకమైన సమాచారం కోసం ప్రజలను, ప్రభుత్వ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మరోవైపు రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కి పెంచినట్టు తెలిపారు. అయితే వీటన్నింటినీ సులభంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం చెప్పారు.

ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదు. ప్రజా సేవకుడు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోంది. తల్లికి వందనం కింద ఏడాదికి రూ.10,090 కోట్లు 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేస్తున్నాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం స్త్రీ శక్తి పథకం తీసుకువచ్చాం. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందిస్తున్నాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల వద్దకే ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. సంజీవని కార్యక్రమం ద్వారా ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాం. పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు ఆడబిడ్డలతో తెలుగుదేశం పార్టీ అనుబంధం ఈ నాటికి కాదు. ఆనాడు ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. మహిళల కోసం తిరుపతిలో పద్మావతీ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. నేను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాల ద్వారా మహిళకు ఆర్థిక భరోసా కల్పించాను. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల్లో 89 లక్షలమంది, మెప్మా సంఘాల్లో 24 లక్షల మంది సభ్యులున్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే బ్యాంకులు మరిన్ని రుణాలు ఇస్తాయని నేను చెప్పిన మాటను పొదుపు మహిళలు తూచా తప్పకుండా పాటించి ఆర్థిక ప్రగతి సాధించారు. 202425లో రూ. 46 వేల 590 కోట్ల రూపాయి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. నేనిచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది దేశ విదేశాల్లో ఆర్థికంగా ఉన్నతంగా స్థిరపడ్డారు. ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 93 వేలమంది మైక్రో, ఎంఎస్ ఎంఈ ఎంట్రప్రెన్యూర్లు అయ్యారు. డ్వాక్రా మహిళలు విదేశాలు కూడా వెళ్లి ఎంతోమందికి ట్రైనింగ్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలను మరింత సమర్థవంతంగా తయారుచేసే బాధ్యత నాదని సీఎం చంద్రబాబు అన్నారు.



న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సోమవారం ప్రధాని మోడీ, కెనడా ప్రధాని మార్క్ సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకొంటున్న ఇరు దేశాల విదేశాంగ మంత్రులు

# భారత్‌కు కెనడా యురేనియం

>> యురేనియం సరఫరాలపై కీలక ఒప్పందానికి చేరుకున్నాం. చిన్న మాడ్యులర్ రియాక్టర్లు, కొత్త అణు సాంకేతికతలపై కలిసి పనిచేస్తాం" అని తెలిపారు. ఈ ఒప్పందాన్ని రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంలో పెద్ద ముందడుగుగా కార్నీ అభివర్ణించారు. ఈ సమావేశంలో ముఖ్యమైన ఖనిజాలు, పునరుత్పాదక శక్తి, సాంస్కృతిక మార్పిడి రంగాల్లో అనేక అవగాహన ఒప్పందాలపై కూడా సంతకాలు జరిగాయి. విదేశాంగ మంత్రి జయశంకర్, కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ సమక్షంలో పత్రాలు మార్పిడి చేశారు.

2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 50 బిలియన్ డాలర్లకు పెంచాలని రెండు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. పునరుత్పాదక ఇంధనం, ఎఐ, క్వాంటం టెక్నాలజీ, సెమీకండక్టర్లు, సూపర్‌కంప్యూటింగ్ వంటి రంగాల్లో సహకారాన్ని పెంచాలని మోడీ నొక్కిచెప్పారు. విద్యా రంగంలో కూడా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎఐ, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి రంగాల్లో కొత్త విశ్వవిద్యాలయ భాగస్వామ్యాలు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. కెనడియన్ విశ్వవిద్యాలయాలు భారత్‌లో క్యాంపస్‌లు ప్రారంభించేందుకు కూడా అంగీకారం కుదిరింది. కాగా, విద్యుత్, టెక్నాలజీ రంగాల్లో సహకరించుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, అడ్వాన్స్‌డ్ రియాక్టర్ల తయారీలోనూ ఇరు దేశాలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. అంతర్జాతీయ సౌరశక్తి కూటమిలో చేరాలని కెనడా నిర్ణయించింది. గ్లోబల్ బయోఫ్యూయల్ కూటమిలో చేరాలని కెనడా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. కెనడా నిర్ణయాన్ని ప్రధాని మోడీ స్వాగతించారు.

## ఇరాన్‌పై యుద్ధం మేం ప్రారంభించిందికాదు..!

### నియంతృత్వపాలనను అంతంచేసాం: అమెరికా రక్షణ మంత్రి పీటర్ హెగ్సెత్

**వాషింగ్టన్, మార్చి 2:** ఇరాన్‌తో యుద్ధం మేం ప్రారంభించలేదని, అయితే జరుగుతున్న యుద్ధాన్ని మేమేముగిస్తామని అమెరికా రక్షణ మంత్రి పీటర్ హెగ్సెత్ అన్నారు. మిలిటరీ ఆపరేషన్‌ను ఆపరేషన్ ఎపిక్‌ఫ్యూరీగా ప్రారంభించామని, జాతినిర్మాణంపైన కానీ, మిలిటరీ సత్తాను చూపించుకోడానికో చేసింది కాదని, ఇరాన్‌అణు తయారీని పూర్తిగా నిర్మూలించాలని, క్షిపణుల, నౌకా దళ ఆస్తులు, అణ్వాయుదతయారీని నిలిపివేసేందుకే ఈ దాడులు చేస్తామని రక్షణ మంత్రి పేర్కొనడం గమనార్హం. ఇరాన్ ప్రజలకు ఇదొక మంచి అవకాశమని ఖమైనీ నియంతృత్వ పాలన అంతం చేసామని, ప్రజాస్వామ్య స్రవంతిలోకి వచ్చేందుకు ఇరాన్‌పౌరులు సిద్ధం కావాలని అన్నారు. ఇరాన్‌లో అత్యధికశాతం ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఇదే చక్కటి అవకాశం అని ట్రంప్ ఇచ్చిన అవకాశం చేజార్చుకోకూడదని అన్నారు. ప్రభుత్వాన్ని కూలదోసే లక్ష్యంతో ఈ దాడిజరగలేదన్నారు. కేవలం ఇరాన్ క్షిపణులు ధ్వంసంచేయడమే మా లక్ష్యమని ఇరాన్ అణ్వాయుధాలను కూడా ధ్వంసంచేస్తామని అన్నారు. మెరుపుదాడులతో వాటిని తుదముట్టించామని హెగ్సెత్ చెప్పారు. గతంలో మధ్యప్రాచ్యంలో అమెరికా సైనికచర్యకు ఇరాన్‌పై దాడులకు చాలా తేడా ఉందని, ఇదేమీ ఇరాక్‌కాదని, ఇదొక ముగింపులేని యుద్ధం కానేకాదని అన్నారు. ఈ దాడుల్లో ఐదుగురు అమెరికన్ దళ సభ్యులుచనిపోయారని, మరింతగా సైనిక నష్టం ఉండవచమని ట్రంప్ ఇప్పటికేప్రకటించిన సంగతి తెలిసిందే. జాయింట్‌చీఫ్స్ ఆఫ్‌స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కైన్ మాట్లాడుతూ ఈ దాడుల్లో అమెరికాకు కొంత నష్టం ఉంటుందని ముందుగానే అంచనావేసామన్నారు. సుదీర్ఘకాలంగా అమెరికాపై ఇరాన్ దాడులకు పాల్పడుతోందని అమెరికాపై ఏకపక్ష యుద్ధానికి ఇరాన్ తెగబడిందని మంత్రి అన్నారు. ప్రస్తుత ఆపరేషన్ ఈప్రాంతంలో అమెరికా, మిత్రపక్షాల శ్రేయస్సు కోసమేనని పేర్కొన్నారు.

## ఆరుకు చేరిన కల్తీపాల మృతులు

### విషమంగానే పలువురి ఆరోగ్యం

### ఇప్పటికీ అధికారులకు అందని రిపోర్టులు

### రాజమండ్రి కల్తీ పాల ఘటనలో మరికొంతమంది ఇంకా వెంటిలేటర్ పైనే

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో మార్చి 2 ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో జరిగిన కల్తీ పాలు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. మృతుల సంఖ్య సోమవారం ఐదు నుండి 6గురికి చేరింది. దీంతో, 20 మంది కల్తీపాల బాధితుల్లో.. మరో 14 మంది ఇంకా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. ఈ కల్తీపాల వ్యవహారంలో ప్రభుత్వం సీరియస్ గా ఉండడంతో.. యంత్రాంగం బాధితుల వైద్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. వైద్య నిపుణులను రంగంలోకి దించడంతోపాటు, ఆధునిక వైద్య పరికరాలను కూడా ఇక్కడకు రప్పించారు. వారి పర్యవేక్షణలో వైద్య పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ వారందరినీ ఆరోగ్య వంతులుగా చేయడానికి తమవంతు ప్రయత్నం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో వీరికి వైద్య సేవలు ఆరంభించే సమయానికి వాళ్ల పరిస్థితి విషమంగా ఉండడంతో.. కొందరు ఇప్పటికీ కోలుకోవడం లేదు. దీంతో వారి ఆరోగ్యంపై ఇప్పటికీ తీవ్ర ఉత్కంఠ కనిపిస్తూనే ఉంది. ముఖ్యంగా కల్తీ పాలు సేవించి అనారోగ్యం పాలైన వారి వైద్య పరీక్షల్లో రక్తంలో యూరియా సీరమ్ క్రియాటినిన్ స్థాయిలు పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. మరో పక్క బాధ్యత కుటుంబాల్లో ఇప్పటికి ఆందోళన విషాదఛాయలు కొనసాగుతూనే ఉన్నాయి. 15 మంది బాధితులలో 11 మంది వెంటిలేటర్లపై ఉండే, డయాలసిస్ చికిత్స పొందుతున్నారు. మరో నలుగురు డయాలసిస్ చేయించుకుంటున్నారు. వీరిలో సోమవారం వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న బాధితుడు సత్యనారాయణ అనే వ్యక్తి మృతి చెందాడు. దీంతో.. మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మిగిలిన వారికి యధాతథంగా వైద్య సేవలు కొనసాగుతున్నాయి.

## పురుగుల మందు తాగి ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

**కోవూరు (నెల్లూరు), మార్చి 2, ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలో సోమవారం విషాద చాయలు చోటు చేసుకున్నాయి. ఈ గ్రామానికి చెందిన ఓ ఇంజనీరింగ్ విద్యార్థి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పాటూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమారుడు పవన్‌సాయి(19) గంగవరం గ్రామంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున పవన్‌సాయి తన ఇంటిలోనే గడ్డిమందు సేవించాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.

# జోరుగా వార్

>> ఇజ్రాయెల్, అమెరికాలు దాడులు చేసాయి. ఇరాన్‌లోని నాటాంజ్ అణు స్థావరంపై ఇజ్రాయెల్ అమెరికా దాడులు చేసాయని ఇరాన్ ప్రతినిధి అంతర్జాతీయ అణుధార్మిక ఏజెన్సీకి ఫిర్యాదులుచేసారు. ఒక్కదెబ్బకే 48 మందిని ఖతంచేసామని ప్రకటించిన అమెరికా దాడులు మరోనాలుగు వారాలు కొనసాగుతాయని స్పష్టంచేసింది. ట్రంప్‌సైతం ఇదే నిర్ణయం ప్రకటించారు. దాడుల క్రమంలో ఇకపై అమెరికాతో చర్చలు లేవని ఇరాన్‌ప్రకటిం చింది. ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నివాసంపై దాడులుచేసామని ఇరాన్‌ప్రకటించినా ఇజ్రాయెల్ కొట్టివేసింది. అమెరికాకు చెందిన మూడు యుద్ధవిమానాలు కువైట్‌లో కుప్పకూలాయి. అమెరికా మాత్రం ఇవి ఫ్రెండ్లీఫైర్‌లో కూలిపోయాయని సమర్థించింది. ఇజ్రాయెల్ మిలిటరీ కూడా ఈజిప్టుపై దాడులు ముమ్మరంచేసింది. ఉత్తర, తూర్పు లెబనాన్‌లో జరిపిన వైమానిక దాడుల్లో హెజ్‌బొల్లా ఇంటెలిజెన్స్ కమాండర్ మహ్మద్‌రాడ్‌ను ఖతంచేసామని ఇజ్రాయెల్‌ప్రకటించింది. ఇదిలా ఉంటే శనివారం ఖమైనీ నివాసంపై జరిపిన దాడుల్లో తీవ్రంగా గాయపడిన ఖమైనీ సతీమణి మన్సూ రెఖోజాస్తే ఆసుపత్రిలో చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందారు. 78 ఏళ్ల ఆమె అమరవీరుల హోదా పొందారని ఇరాన్ అదికారికంగాప్రకటించింది. ఇదిలా ఉంటే ఇరాన్ తాత్కాలిక సుప్రీం కమాండర్ అలీరె జాను కూడా అంతంచేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించినా ఇరాన్ మాత్రం ఈ వార్తను ధృవీకరించలేదు. ఇదిలా ఉంటే సౌదీలోని అతిపెద్ద చమురు రిఫైనరీ కేంద్రాలపై ఇరాన్ క్షిపణి దాడులుచేయడంతో రెండింటినీ మూసివేసారు. దీనితోప్రపంచ దేశాలకు చమురుసరఫరాలో తీవ్ర ఆటంకాలు ఎదురయ్యాయి. దీనికితోడు చమురురవాణాకు అత్యంత కీలకమైన హార్మోజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో చమురురవాణా మొత్తం స్తంభించిపోయింది.

**ఇరాన్ భీకర ప్రతిదాడులు**

తమ దేశంపై వైమానిక దాడులతో తమ సుప్రీం నేతను హతమార్చిన అమెరికా, ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించిన ఇరాన్ తన దాడుల



ఇజ్రాయెల్– అమెరికా బాంబు దాడులతో టెహ్రాన్‌లోని ఇళ్ల మధ్య ఏర్పడిన గొయ్యి

వ్యూహం కూడా మార్చింది. సుమారు పది గల్ఫ్‌దేశాల్లో ఏర్పాటుచేసిన అమెరికా స్థావరాలపై దాడులుచేసిన ఇరాన్ తాజాగా తన వ్యూహం మార్చి పౌరనివాసాలు, ఆకాశహర్మ్యాలను టార్గెట్‌చేసింది. పదిదేశాల్లోని ఎయిర్‌పోర్టులు కూడా ఈ దాడులతో మూసివేసారు. అత్యంత రద్దీ ఎయిర్‌పోర్టులు అయిన అబూదాబి, దుబాయి, దోహా ఎయిర్‌పోర్టుల్లో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. సుమారు 3400కిపైగా విమానాలు ఎక్కడికక్కడ నిలిచిపోయినట్లు గల్ఫ్‌దేశాలుప్రకటించాయి. గల్ఫ్‌దేశాల్లో అమెరికా స్థావరాలకు అనుమతించడంవల్లనే ఇరాన్‌పై దాడులుచేస్తోందని ఆరోపిస్తున్న ఇరాన్ దుబాయిలోని బుర్జ్‌ఖలీఫా సమీపంలో దాడులుచేయడంతో అత్యంత ఎత్తయిన ఈ ఖలీఫాను ఖాళీచేయిస్తున్నారు. అలాగే దుబాయి అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుపైనా టార్గెట్‌గా దాడులుచేయడంతో సౌదీ ప్రభుత్వం తక్షణ చర్యలుచేపట్టింది. బహ్రెయిన్, ఖతార్, యుఎఇ, ఓమన్ వంటి దేశాలో ఉన్న వైమానిక స్థావరాలను కూడా ఇరాన్ టార్గెట్‌చేయడంతో ఆదేశాల్లో వణుకు బయలుదేరింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీపైనా ఇరాన్ వైమానిక దాడులుచేసింది. అలాగే కువైట్‌లోనే మూడు అమెరికా యుద్ధవిమానాలను కూల్చివేసినట్లు ఐఆర్జీసీ ప్రకటిస్తే ఇది ఫ్రెండ్లీ ఫైర్‌లోనే కూలిపోయాయని అమెరికా సర్దుబాటుచేసుకుంది.

**మూడురోజుల్లో 555మంది ఇరానీయులు మృతి**

సోమవారం కూడా మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అలాగే కొనసాగాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు సంయుక్తదాడులు కొనసాగుతుంటే అమెరికా రక్షణ మంత్రి పీటర్ హెగ్సెత్ యుద్ధం తాముప్రారంభించిందికాదని, కానీ ముగింపు మేమే ఇస్తామని ప్రకటించడం, అమెరికా అద్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సైతం నాలుగు వారాల్లోనేయుద్ధం ముగించేస్తామనిప్రకటించడం చూస్తుంటే రానున్న రోజుల్లో మరింత భీకర దాడులుచేయవచ్చున్న అంచనాలు పెరిగాయి. మరోపక్క హెజబొల్లా ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులుచేస్తున్నదన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఇజ్రాయెల్ బీరూట్, లెబనాన్‌లోని తూర్పు ఇతర ప్రాంతాలపై భీకర దాడులు జరిపింది. లెబనాన్‌లోని ఖుద్స్ బ్రిగేడ్ టాప్‌కమాండర్‌ను అంతంచేసినట్లు ఇజ్రాయెల్‌ప్రకటించింది.

అధమ్ అద్నన్ అల్‌ఒథ్‌మాన్ తమ దాడుల్లో హతమయ్యారని ప్రకటించింది. లెబనాన్‌లోని 70 హెజ్‌బొల్లా కేంద్రాలను టార్గెట్‌గా ఇజ్రాయెల్ దాడులుచేసింది. కాగా అబూదాబి, బహ్రెయిన్, ఖతార్ దేశాలు తాము ఇరాన్‌డ్రోన్లను అడ్డుకున్నామని, కొన్నింటినికూల్చివేసినట్లుప్రకటించినా ఇరాన్‌ప్రతీకార దాడులు మాత్రం భీకరంగానే ఉన్నాయి.

03-03Pg3exHMNWJQEPC.qxd:03-03Pg3exHMNWJQEPC.qxd 1/1/02 6:41 AM Page 1





## సిఎంఒ ఎక్స్ అఫిషియో స్పెషల్ సిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.విజయానంద్

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:**సియంఓ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 28న సిఎస్‌గా పదవీ విరమణ చేసిన విజయానంద్‌ను ప్రభుత్వం ముఖ్య మంత్రి వర్యుల ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో సోమవారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం మరియు టిటిడి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు విజయానంద్ కు తదితరులు విజయానంద్ కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీ ఎన్ఆర్ఐ సాధికారిత వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఏపీ ఎన్నార్టీ కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని కోరారు. సోమవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయిల్ ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం కారణంగా, గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారి క్షేమం కోసం నిరంతరం తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పుకొచ్చారు. వారిని తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఆయా దేశాల్లో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా కొన్ని విమానాశ్రయాల్లోని ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, తాము ఎప్పటికప్పుడూ పరిస్థితులను పర్యవేక్షి స్తున్నా మని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ(ఏపీఎన్నార్టీ) ద్వారా ఇబ్బందుల్లో ఉన్న ప్రవాసాంధ్రులకు అవసరమైన సహాయం చేసేందుకు గానూ చర్యలు చేపడుతున్నామని వివరించారు. గల్ఫ్ దేశాల్లోని ఏపీ ఎన్నార్టీ కోఆర్డినేటర్లను అప్రమత్తం చేసి, స్థానికంగా ఉన్న తెలుగు కుటుంబాల సహకారం తీసుకోవాలని సూచించారు. వారి ద్వారా తాత్కాలిక వసతి, భద్రత, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఏపీ ఎన్నార్టీ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని మానిటర్ చేస్తూ, కోఆర్డినేటర్లతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించు కోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్‌లైన్ 0863 2340678, వాట్సాప్: +91 85000 27678 నెంబర్లలో సం ప్రదించాలని సూచించారు. వీటితో పాటు ఈ మెయిల్ అత్య వసర పరిస్థితుల్లో ఉన్న వారు వెంటనే సంప్రదించి స హాయం పొందాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌ఇరాన్ యుద్ధంతో కోనసీమ జిల్లా వాసుల్లో తీవ్ర ఆందోళన చేపట్టారు. గల్ఫ్ దేశాల్లో సుమారు 2 లక్షల మంది ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వాసులు ఉపాధి పొందు తు న్నారు. వారిలో సఖినేటిపల్లి, మలికిపురం, రాజో లు, అల్లవరం, ఉప్పలగుప్తం, కమలాపురం వాసు లు ఉన్నారు. అక్కడ యుద్ధవాతావరణం నెలకొన డంతో స్థానికంగా తీవ్ర ఆందోళన చెందు తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు తమ వాళ్లకు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# తిరుమల సమాచారం

## నేడే సంపూర్ణ చంద్రగ్రహణం!

### - నేడు తిరుమల ఆలయం మూత - ఉదయం 9గంటల నుండి సాయంత్రం 7.30గంటల వరకు దర్శనాలు నిలుపుదల



**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** సంపూర్ణచంద్రగ్రహణం కారణంగా నేడు మంగళవారం ఉదయం 10.30గంటలు పాటు తిరుమలేశుని ఆలయాన్ని మూసి వేస్తున్నారు. నేటి సాయంత్రం 3.20 గంటల గంటలకు గ్రహణం ప్రారంభమై సాయంత్రం 6.47గంటలకు పూర్తవు తుంది. సాధారణంగా గ్రహణ సమయానికి ఆరుగంటలు ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. మంగళవారం ఉదయం చంద్రగ్రహణం ప్రభావంతో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 7.30గంటల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసివేసి అన్ని దర్శనాలను రద్దుచేశారు. సాయంత్రం 7.30గంటలకు ఆలయం తలుపులు తెరచి శుద్ధి, పుణ్యాహావచనం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 8.30గంటలకు శ్రీవారి భక్తులకు స్వామివారి దర్శనం పునఃప్రారంభమవుతుంది. ఆరోజు ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మా రాధనసేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. అలాగే తిరుపతిలోని స్థానిక ఆలయాలను కూడా పూర్తిగా మూసివేసి భక్తులకు దర్శనాలు రద్దుచేశారు.

## తెప్పపై మలయప్పస్వామి అభయం



**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో పవిత్ర మైన పుష్కరిణిలో జరుగు తున్న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు సోమవారం రాత్రి ముగి శాయి. చివరగా ఐదవరోజు సోమ వారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై భక్తులకు అభయమిచ్చారు. అంతకు ముందు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు ఉత్సవమూర్తులు ఆశీనులై పుష్కరిణిలో ఏడుచుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ తెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

## భక్తులకు చక్కటి దర్శనం అద్భుతం

### - స్వామివారి ప్రసాదాలు నాణ్యత బావుంది - పలువురు సినీప్రముఖులు



**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో తీసుకున్న మార్పులతో ప్రముఖులేగాక సామాన్యభక్తులు కూడా చక్కటి దర్శనం చేసుకుని ఆ దేవదేవుడ్ని తనివితీరా వీక్షిస్తున్నారని పలువురు సినీప్రముఖులు తెలిపారు. మరింతగా త్వరిగతిన దేవుడి దర్శనం చేసుకునేలా చూస్తుండటంతో టిటిడి అధికారులు ప్లానింగ్‌తో పనిచేస్తున్నారని అర్థమవుతుందన్నారు. భక్తులందరికీ సంతోష దర్శనం చేయించడం, స్వామివారి అన్నప్రసాదాల నాణ్యత బావుందన్నారు. అందరికీ ప్రసాదాలు పంపిణీ చేసి ఆ దేవుని అనుగ్రహం కలిగిస్తుండటం ఆనందంగా ఉందని విశ్వాసం వెలిబుచ్చారు. స్వామివారి అనుగ్రహంతోనే అంతా మంచి జరుగుతుందని ఆకాంక్షించారు. సోమవారం ఉదయం నైవేద్యవిరామ సమయంలో కర్నాటక మంత్రి దినేశ్‌గుండూరావు, ఎంపీ అంబికా జి లక్ష్మీ మ్నారాయణ,క్రికెటర్ వెంకటేష్ అయ్యర్,చిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను,సినీనటి జెనీలియా,నటుడు శ్రీవిష్ణు తదితరులు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అదికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఫిబ్రవరి నెల హుండీ ఆదాయం రూ. 107కోట్లు

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగానే పిబ్రవరి నెలకు 28రోజులు కావున ఏడుకొండల స్వామి హుండీ ఆదాయంపై కూడా తగ్గుదలరోజుల ప్రభావం చూపుతుంది. పిబ్రవరి నెలలో కానుకల ద్వారా హుండీ ఆదాయం 107.36కోట్లు రూపాయలు లభించింది. నూతన ఏడాది ఆరంభంలోనూ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యను గమనిస్తే గణాంకాలు మాత్రం భక్తుల సంఖ్యతోబాటు వెంకన్న హుండీ ఆదాయం కూడా పెరిగింది. భక్తులు తమతమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి సమర్పించిన కానుకలు మొక్కుబడుల రూపంలో హుండీలో సమర్పించిన ఆదాయం 107.36 కోట్ల రూపాయలు చేకూరింది. వెంకన్నను దర్శనం చేసుకున్న భక్తుల సంఖ్య 20,04,968 మంది .భక్తులకు సత్వర సంతోషదర్శనాలు చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆలయ అదికారులు ఎఐ అమలుచేస్తూన్నారు. పిబ్రవరిలో వరుసగా 23వతేదీ 4.66కోట్లు, 1న 4.57కోట్లు, 17న 4.20కోట్లు, 16న 4.42కోట్లు, 25న 4.48కోట్లు, 26న 4.21కోట్లు, 10న 4.23కోట్లు, 11న 4.31కోట్లు 27న 4.1కోట్లు ఆదాయం హుండీకి చేకూరింది. మిగిలిన రోజుల్లో సరాసరి 3.50కోట్ల రూపాయల నుండి 3.90కోట్ల రూపాయలవరకు కానుకల రూపంలో ఆదాయంలభించింది. ఇక భక్తులు కూడా సరాసరి రోజువారీగా 70వేలనుండి 80వేలమంది వరకు తిరుమలకుచేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు.

# రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం - కాంట్రాక్టు సంస్థలపై మంత్రి నారాయణ ఆగ్రహం

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:**రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం చేస్తున్నారంటూ కాంట్రాక్టు సంస్థలపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన అయన నేలపాడులో నిర్మిస్తున్న గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూపు డి ఉద్యోగుల క్వార్టర్స్ తో పాటు వివిధ నిర్మాణాలు పరిశీలించారు. పని చేయలేకపోతే వెళ్లిపోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా షాపూర్ జీ పల్లోంజీ కన్స్ట్రక్షన్ నిర్మాణ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను పంపించేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. సంస్థ యాజమాన్యం సీఎం చంద్రబాబుకు పనుల ఆలస్యంపై సంజాయిషీ ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టు నిర్మాణ సంస్థలు పని చేయాలని తెలిపారు. అలా పనులు చేయకుంటే ప్రభుత్వపరంగా గట్టిగా అడిగి తీరుతామని వివరించారు. వైఎస్సార్సీపీ అమరావతిపై చేసే విమర్శలు అర్ధరహితమన్న మంత్రి నారాయణ, నిరాధార ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు నిర్మిస్తున్న 4,026 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని, గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడకుండా ఉంటే ఈ పాటికి అన్నీ అందుబాటులోకి వచ్చేవని విమ ర్శించారు.గత 3 నెలలో రాజధానిలో నిర్మాణం పనులు వేగం పుంజుకు న్నాయని మంత్రి నారాయణ తెలిపారు. ఏపీ రాజధాని అమరా వతిలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ కార్యాలయ నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతులమీదుగా శంకుస్థాపన జరిగింది. ప్రస్తుతం హైకోర్టుకు సమీపంలో నిర్మించనున్న ఏపీ హైకోర్టు అతిథి గృహం, క్లబ్ భవనాల నిర్మాణాలకు సైతం శంకుస్థాపన చేశారు. రాబోయే 3 ఏళ్లలో పరిపాలనకు సంబంధించిన భవనాలు అందుబాటులోకి తెస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రహదారులు పనులు 3 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి అన్నారు. ఈసారి వర్షాకాలంలో నిర్మాణ పనులకు ఇబ్బంది లేకుండా భూగర్భ పనులను ముందుగానే పూర్తి చేస్తామని నారాయణ స్పష్టం చేశారు.



నేలపాడులో నిర్మిస్తున్న వివిధ నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ

## రేపు ఎస్పీడిసిఎల్ జాబ్ మేళా..

### - సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 4వ తేదీ బుధవారం(రేపు) జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సోమవారం తెలిపారు.ఎస్పిడిసిఎల్ పరిధిలో పొరుగుసేవల కింద ఉద్యోగాల కోసం అభ్యర్థుల ఒత్తిడి ఎక్కువగా వున్న నేపథ్యంలో వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ నియామకాలకై ఎస్పీడీసీఎల్ అభ్యర్థన మేరకు రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టేందుకు ముందుకు వచ్చిందన్నారు. తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో రేపు ఉదయం 8:30 గంటల నుండి జరిగే జాబ్ మేళాలో వివిధ ప్రైవేటు సంస్థల ప్రతినిధులతో అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహించి, అభ్యర్థులను ఎంపిక చేసుకోవడం జరుగు తుందన్నారు. 10వ తరగతి, ఐటిఐ, ఇంటర్మీడియట్, డిగ్రీ/బి.టెక్., పాసైన అభ్యర్థులు ఈ ముఖాముఖికి హాజరై కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందవచ్చన్నారు.



## ఆటోనగర్‌లో అగ్నిప్రమాదం

### - రూ. 10 లక్షల ఆస్తి నష్టం

**నెల్లూరు క్రైమ్, మార్చి 2, ప్రభాతవార్త:** నగరంలోని ఆటోనగర్‌లో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వివ రాల్లోకి వెళ్తే. రంగనాయకుల పేటకు చెందిన పఠాన్ అక్బర్ ఖాన్ ఆటో నగర్ ఫేజ్ 1లో ప్లాస్టిక్ చెత్త దుకాణం నిర్వహిస్తుంటాడు. సోమవారం తెల్లవారుజామున దుకాణంలో మంటలు చెలరేగాయి. మంటలు చూసిన చుట్టు పక్కల వారు సమాచారం ఇవ్వడంతో అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ వాకా శ్రీని వాసరెడ్డి, వేదయపాలెం పోలీస్ స్టేషన్ సిఐ కే శ్రీనివాసరావు సంఘటనా స్థలా నికి చేరుకుని ప్రమాద నివారణ చర్యలను పర్య వేక్షించారు. ఆకుతాయిలు సిగరెట్ తాగి విసిరి వేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధి కారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ ప్రమాదంలో రూ. 10 లక్షల విలువ చేసే ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొ న్నారు.

## త్వరలో బిసిల భారీ సదస్సు

**విజయవాడ, మార్చి 2, ప్రభాతవార్త :** బీసీల ప్రధాన డిమాండ్లపై ఉద్యమ కార్యాచరణను రూపొందించేందుకు, త్వరలో రాష్ట్రస్థాయి భారీ సదస్సును విజయవాడలో నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. సోమవారం విజయవాడ టిక్కెల్ రోడ్డులోని ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా బీసీల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పలు విజ్ఞాపనలిచ్చామని, బీసీ విద్యార్థుల, నిరుద్యోగుల, వివిధ కుల సంఘాల కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజలందరి సంక్షేమంఅభివృద్ధి కోరుతూ అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించామని, రాష్ట్రస్థాయిలో 50 ఏళ్లు నిండిన బీసీలందరికీ వృద్ధాప్య పెన్షన్, ప్రత్యేక రక్షణ చట్టం నుండి కేంద్ర లో ప్రత్యేక మంత్రిత్వ శాఖబీసీ సబ్ ప్లాన్ మేరకు బడ్జెట్లో నిధుల కేటాయింపులతో పాటు స్థానిక సంస్థల నుండి చట్టసభల వరకు బీసీలకు రిజర్వేషన్లు జనాభా దామాషా మేరకు కేటాయించాలన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

### - సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతి,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ఎస్పీడీసీఎల్ కృషి చేస్తుందని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమానికి 56 వినతులు అందినట్లు తెలిపారు. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నమోదయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతనివ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, ఆర్. పద్మ, కె. ఆదిశేషయ్య, ఎం. ఉమాపతి, యం. మురళీ కుమార్, యం. కృష్ణా రెడ్డి, సిహెచ్ రామచంద్ర రావు, కె. సంపత్ కుమార్, జనరల్ మేనేజర్లు చక్రపాణి, సురేంద్రరావు, భాస్కర్ రెడ్డి, లత పాల్గొన్నారు.

# బాణాసంచా పేలుడులో 25కు చేరిన మృతులు

## ముగ్గురు పరిస్థితి ఇంకా విషమం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి2 (ప్రభాతవార్త):** వేట్లపాలెం బాణాసంచా పేలుడు ప్రమాదంలో మృతులు సంఖ్య 25 కు చేరింది. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఇటువంటి సంఘ టనలు తిరిగి పునరావృతం కాకుండా భద్రతా చర్యలు చేపడుతుందని సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రులతో కలిసి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మృతి చెందిన బాధితుల కుటుంబాలకు బాణాసంచా పేలుడు లో 25కు చేరిన మృతులు.... ముగ్గురు పరిస్థితి విషమం, వేట్లపాలెం బాణాసంచా పేలుడు ప్రమాదంలో మృతులు సంఖ్య 25 కు చేరింది. విషాదంతో నిండిన కుమ్మర వీధి.. సంఘటనా ప్రదేశంలో ఇద్దరు సజీవదహనం చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి పట్టణ పరిధిలో కుమ్మరవీదిలో ఎంఆర్‌పీఎస్‌కు చెందిన మాదిగలు ఎక్కువగా నివాసం ఉంటారు. ఆ ప్రాంతానికి చెందిన కుటుంబ సభ్యులు ఏ రోజు కూలి పని ఆ రోజు చేసు కొంటూ జీవనం గడుపుతారు. ఈ మేరకు వారికి తెలిసిన విద్య బాణా సంచాతయారీ కావడంతో వేట్లపాలెంలోని సూర్యశ్రీ ఫైర్ వర్క్సులో పని చేయడానికి వెళ్లిన కుమ్మర వీదికి చెందిన నలుగురు మృతి చెందడం, ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో ఆ ప్రాంతం విషాదంలో మునిగి పోయింది. కుటుంబ సభ్యులు, బంధువుల ఆర్తనాదాలతో స్థానికుల హృదయాలను కదలించి వేసింది. శనివారం జరిగిన సంఘటనలో బాణా సంచా ప్రదేశంలో కుమ్మర వీధికి చెందిన దర్శిపాటి నాని, ఏడిద శ్యామ్‌కుమార్‌లు సజీవ దహనం అయిన విషయం తెలిసిందే. కాగ ఆదివారం ఉదయం అదే ప్రాంతానికి చెందిన దర్శిపాటి లోవరాజు, దర్శిపాటి రాజులు కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. దర్శిపాటి రాజు మృత దేహం సోమవారం మహాప్రస్థానం వాహనంలో తీసుకు రాగ ఒక్కసారిగా కుటుంబ సభ్యులు గుండెలు బాదుకొంటూ చేసిన రోధనలతో ఆ ప్రాంతం అర్త నాదాలతో హోరెత్తింది. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఇటువంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా భద్రతా చర్యలు చేపడుతుందని సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రులతో కలిసి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మృతి చెందిన బాధితుల కుటుంబాలకు మట్టి సహాయం నిమిత్తం రూ. 25 వేలు ఖననం ఖర్చులకు ప్రభుత్వం సాయం అందించింది.

వేట్లపాలెం లో మృతి చెందిన దళితులందరి మృతదేహాలను శివాలయం రోడ్ వద్ద సామూహికంగా ఖననం చేశారు.

## ఈతకెళ్లి యువకుడు మృతి

**దగదర్తి (నెల్లూరు), మార్చి 2, ప్రభాతవార్త :** చెరువులో ఈతకు వెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన దగదర్తి మండలం సున్నపుబట్టి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. యశ్వంత్ ఆదివారం సాయంత్రం స్నేహితులతో కలిసి సున్నపుబటి చెరువులో ఈతకు వెళ్లి తిరిగి రాలేదు. ఆదివారం రోజు ఎంత గాలించిన యశ్వంత్ జాడ తెలియలేదు. సోమవారం రోజు దగదర్తి పోలీసులు రిస్కోటీం సున్నపుబట్టి యువకుల సాయంతో సాయంత్రం 3గంటల సమయంలో యువకుడు మృతదేహాన్ని చెరువులో నుంచి బయటకు తీశారు. సున్నంబట్టి గ్రామ ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు బెల్లంకొండ సీనమ్మకు ఇద్దరు కుమారులు. ఆమె పెద్ద కుమారుడైన యశ్వంత్(19) డిగ్రీ చదువుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం స్నేహితులతో కలిసి చెవరుకు ఈతకు వెళ్లాడని, చెరువులో దిగిన స్నేహితులు తిరిగి ఒడ్డుకు చేరారని యశ్వంత్ తిరిగి రాలేదని స్నేహితులు గ్రామంలోకి వచ్చి వారి బంధువులకి చెప్పడంతో,

వారు వెళ్లి గాలించిన యశ్వంత్ జాడ తెలియలేదని చివరికి యశ్వంత్ మృతదేహం కనిపించిందని తెలిపారు.

యశ్వంత్ మృతదేహాన్ని పోస్టుమార్టంకై నెల్లూరు జీహెచ్‌సీకి పంపించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జంపని కుమార్ తెలియజేశారు.

# 40కిలోల గంజాయి స్వాధీనం

### - 8మంది అరెస్ట్ : డిఎస్పీ పార్థసారథి - ఒడిశా నుంచి కేరళకు తరలింపు - నిందితులు పశ్చిమబెంగాల్ వాసులు !



గంజాయితో పట్టుబడిన నిందితుల అరెస్ట్ చూపుతున్న డిఎస్పీ

**కుప్పం, మార్చి 2 ప్రభాతవార్త :** ఒడిషా రాష్ట్రం నుంచి కేరళకు అక్రమంగా తరలిస్తున్న నలభై కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఎనిమంది అంతరాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసినట్లు కుప్పం డిఎస్పీ పార్థసారథి తెలిపారు. సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అర్బన్ సిఐ శంకరయ్యతో కలసి వివరాలను ఆయన వెల్లడించారు. ముందస్తుగా రాబడిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ఆదేశాలతో ఆపరేషన్ వజ్ర పహార్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫ్లైఓవర్ వంతెన వద్ద సోమవారం కుప్పం అర్బన్ సిఐ శంకరయ్య, ఎస్సై బాబు సిబ్బందితో కలసి విస్తృత తనిఖీలను చేపట్టారన్నారు. ఈ సమయంలో ఎనిమంది యువకులు అనుమానాస్పద రీతిలో ఉండగా వారిని అదుపులో తీసుకుని వారి వద్ద ఉన్న నలభై కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితులు పశ్చిమబంగా (పశ్చిమబెంగాల్) రాష్ట్రం ముర్షియాబాద్ జిల్లాకు చెందిన హాసిబుల్ (23), నామిజుల్ (20), సౌమిక్ మండల్ (23), సుమన్ దాస్ (20), హానినూర్ సమాన్ (31), ముత్తకిమ్ మాలిత (23), కిరణ్ మండల్ (27), మోజమ్ మండల్ (54)లు ఉన్నారన్నారు. ఒడిషా నుంచి కేరళకు తరలిస్తూ : నిందితులు గంజాయిని ఒడిషా రాష్ట్రం కటక్ ప్రాంతం నుంచి కేరళకు తరలించేవారని డిఎస్పీ తెలిపారు. వీరు హౌరా ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి జోలార్‌పేట మీదుగా కేరళ వెళ్లేవారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
షార్ట్ టెండరు నోటీసు
సంఖ్య: 673/2025-26, తేది: 25.02.2026
పనిపేరు : పాతపట్నం యొక్క IWQM ప్రయోగశాల మరియు RWS&S సబ్ డివిజన్ కార్యాలయ యొక్క పునర్నిర్మాణం. అంచనా ధర: రూ.10.00 లక్షలు. షెడ్యూల్ లభ్యత ప్రారంభ తేది: 02.03.2026, ఉ.11.00గం.ల నుండి మరియు టెండర్ స్వీకరించు తేది: 17.03.2026 సా.4.00గం.ల వరకు. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్యం శాఖ, శ్రీకాకుళం.
DIPR.NO. 19218/CL/ADVT/1/1/2022-23 తేది: 02.03.2026

# ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ప్రణాళికలు ఎపిఐటిసిఓ బృందం పరిశీలన



చైర్మన్, ఇఒతో సమావేశమైన ఎపిఐటిసిఓ బృందం

ఇంద్రకీలాద్రి, మార్చి 2 ప్రభాతవార్త: ఇంద్రకీలాద్రిపై మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ఎపిఐటిసిఓ ఎండి రాజీవ్ మెహ్రా బృందం ఆలయ ఇఒ శీనానాయక్, చైర్మన్ బి.రాధాకృష్ణలతో చర్చలు జరిపింది. ప్రతిపాదిత నూతన క్యూ లైన్ కాంప్లెక్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ భవనానికి సంబంధించి డిజైన్ తయారీపై, అన్నదానం కాంప్లెక్స్, సెల్లార్ స్పేస్ వినియోగంపై బృందం కీలక సూచనలు చేసింది. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, వారి సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఐదు దశాబ్దాల అనుభవం ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ ఎపిఐటిసిఓ సేవలను ఆలయ అభివృద్ధికి వినియోగించుకునేలా చేయడంలో ఎంపి కేశినేని చిన్ని కీలక పాత్ర పోషించారని బృందం పేర్కొన్నారు. ఆలయ ఆధ్యాత్మికత దెబ్బతినకుండా, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఆధునిక హంగులతో మార్పులు చేయడానికి ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమాదేవి, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

**మహా కుంభాభిషేక పనులను సత్వరమే పూర్తి చేయాలి:** మహా కుంభాభిషేక మహోత్సవానికి సంబంధించి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి మరియు జీర్ణోద్ధరణ పనులను నిర్ణీత గడువులోగా, అత్యంత నాణ్యతతో పూర్తి చేయాలని ఆలయ ఆలయ ఇఒ శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు అధికారులను ఆదేశించారు. సోమవారం ఇఒ శ్రీమా, డిఇఇ అశోక్ కుమార్‌తో కలిసి ప్రధాన ఆలయ పైభాగంలోని విమాన గోపురం వద్ద జరుగుతున్న పనులను, ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్, ఇఒ మాట్లాడుతూ భక్తుల సెంటిమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని, మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ముఖ్యంగా విమాన గోపురం వద్ద జరుగుతున్న పనుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని, తుది మెరుగులు దిద్దే పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రధాన ఆలయ శోభ ఉట్టిపడేలా, భక్తులకు కంటికి విందుగా ఉండేలా ఏర్పాట్లు ఉండాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**గ్రహణం కారణంగా మంగళవారం గిరి ప్రదక్షిణ రద్దు:** ఫాల్గుణ పౌర్ణమి అయిన 3వ తేదీ మంగళవారం మధ్యాహ్నం చంద్ర గ్రహణము సంభవిస్తున్నందున దేవస్థాన వైదిక కమిటీ వారి సూచన మేరకు ఆగమ శాస్త్ర ప్రకారము ఉదయం 10గం.ని.లకు శ్రీ అమ్మవారి ప్రధానాలయం, ఇతర ఉపాలయములు కవాట బంధనము చేసి, 4వ తేదీ బుధవారం ఉదయం 3 గంటలకు శ్రీ అమ్మవారి ప్రధానాలయము, ఉప ఆలయములు కవాట ఉద్ఘాటన చేసి దేవతామూర్తులకు స్నపనాభిషేకములు నిర్వహించిన అనంతరం అర్చన, మహానివేదన, హారతి నిర్వహించి చేసిన తదుపరి ఉదయం 8గంటలకు భక్తులకు దర్శనము కల్పించబడునని ఇఒ వి కె శీనా నాయక్ తెలిపారు. గ్రహణ స్పర్శ కాలము మధ్యాహ్నం 3 గంటల 20ని.లు నుండి గ్రహణ మోక్ష కాలము సాయంత్రం 6.48 వరకు మొత్తం గ్రహణ కాలము 3.28 గం.ని.లు ఉన్నందున ఆలయ వైదిక కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరిప్రదక్షిణ, శాంతి కళ్యాణం, చండీ హోమం, పంచ హారతులు, పల్లకీ సేవలు రద్దు చేశామన్నారు.

**4న ఆర్జిత సేవలు రద్దు:** బుధవారం తెల్లవారుజామున 3 గం.లకు స్నపనాభిషేకములు, అర్చనాది కార్యక్రమములు నిర్వహించు సందర్భముగా తెల్లవారు జామున నిర్వహించు ఆర్జిత సేవలు అయిన 'సుప్రభాతం, వస్త్రం సేవ, ఖడ్గమాలార్చన, నవగ్రహ శాంతి హోమం, గణపతి హోమము'లను రద్దు చేశామని, ఉదయం 7.30గం.ని.లకు ప్రారంభము అగు ఆర్జిత సేవలను ఉదయం 8.30గం.ని.ల నుండి ప్రారంభించి నిర్వహిస్తారన్నారు.

# మహిళలపై నేరాలు 4.4శాతం తగ్గాయి

● మహిళా రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ● వనిత భద్రత సమాజ భద్రతకు మూలస్తంభం ● ఆడ, మగ తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలి ● విజయవాడలో అవగాహన ర్యాలీలో హోంమంత్రి అనిత




విజయవాడ, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళా భద్రత వారోత్సవాల సందర్భంగా విజయవాడ సత్యనారాయణపురం సిగ్నల్ నుండి శివాజీ గేటు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ, ఐజి రాజకుమారి, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఎస్పీ సరిత, ఈగల్ ఎస్పీ నగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో మహిళా భద్రతపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత శక్తి టీమ్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ఎన్డీయే ప్రభుత్వం మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు 4.4శాతం తగ్గినట్లు వెల్లడించారు. ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, మహిళ సాధికారత సాధిస్తే కుటుంబం మొత్తం సాధికారత సాధించినట్లేనని చెప్పారు. మహిళ భద్రత సమాజ భద్రతకు మూలస్తంభమని, మహిళా అభివృద్ధి దేశ అభివృద్ధికి కొలమానమని పేర్కొన్నారు. ఆడ, మగ తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలని, ఆడపిల్లలతో పాటు మగపిల్లలను కూడా బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి ఆడపిల్లను తల్లి, సోదరి భావనతో గౌరవించాలని, మహిళల పట్ల గౌరవం ఇంటి నుంచే ప్రారంభమవ్వాలని అన్నారు. పిల్లలకు కోట్ల ఆస్తి కంటే సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, పరిష్కార శక్తి ఇవ్వడం ముఖ్యమని, తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. ఒక తల్లి ప్రసవ వేదనను మాటల్లో చెప్పలేమని, మహిళల శక్తి అపారమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీల పక్షపాతిగా ఉన్నారని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆస్తుల్లో మహిళలకు సమాన వాటా తీసుకువచ్చినది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అని గుర్తుచేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై "సెక్సువల్ అఫెండర్ షీట్" ఓపెన్ చేసి, కఠిన నిఘా ఏర్పాటు చేస్తామని హోం మంత్రి స్పష్టం చేశారు. మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# ఖమేనీ కుటుంబంలో తీవ్రవిషాదం

## అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో సుప్రీం లీడర్ భార్యకు తీవ్రగాయాలు



### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

**టెహ్రాన్, మార్చి 2:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఖమేనీ భార్య మన్సూరేహ్ ఖోజస్తే బాగెర్‌జాదే అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా జరిపిన దాడుల్లో తీవ్రంగా గాయపడి మరణించారు. శనివారం ఇరాన్‌పై జరిగిన వైమానిక దాడుల్లో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయని, ఆ తర్వాత కోమాలోకి వెళ్లి సోమవారం తుదిశ్వాస విడిచారని ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. ఆమె మరణంతో షహీద్ (అమరవీరుల) స్థాయికి చేరుకున్నారని ఆదేశ ప్రసారసంస్థ ఇర్నా ప్రకటించింది. ఇదే దాడుల్లో అయతొల్లా ఖమేనీ కూడా మరణించినట్లు ఇరాన్ మీడియా ఇదివరకే ప్రకటించింది. కేవలం ఖమేనీ దంపతులే కాకుండా.. వారి కుమార్తె, మనవరాలు, కోడలు, అల్లుడు కూడా ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇరాన్ అత్యున్నత నాయకుడి కుటుంబం మొత్తం తీవ్ర ప్రభావానికి లోనైంది. 1947లో మష్హద్‌లోని ఓ వ్యాపారి కుటుంబంలో జన్మించిన మన్సూరేహ్, 1964లో ఖమేనీని వివాహం చేసుకున్నారు. వీరికి ఆరుగురు సంతానం కాగా, ఆమె జీవితాంతం బయటి ప్రపంచానికి దూరంగా, అంతర్ముఖంగానే ఉన్నారు. తాజా పరిణామాలతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ దాడులకు ప్రతీకారంగా దీర్ఘకాలిక యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ అధికారులు ప్రకటించడంతో అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# ఫినో పేమెంట్స్ బ్యాంక్ సిఇఒ రిషిగుప్తా అరెస్టు



హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త: ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారంలో జిఎస్‌టి ఎగవేతకు సంబంధించి జరిగిన భారీ గోల్‌మాల్‌లో ఫినో పేమెంట్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరక్టర్, సీఈఓ రిషి గుప్తాను డైరక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) అధికారులు అరెస్టు చేశారు. మూడు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన సోమవారం వెలుగు చూసింది. రిషి గుప్తా అరెస్టు ప్రైవేటు బ్యాంకింగ్. ఫైనాన్స్ రంగాలలో తీవ్ర సంచలనం రేపింది. ఆ న్‌లైన్ గేమింగ్ సిండికేట్‌కు సంబంధించిన పన్నుల ఎగవేత కేసులో రిషి గుప్తాను అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. వివరాలు ఇలావున్నాయి. ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్ ఫారంల ద్వారా జరుగుతున్న అక్రమ లావాదేవీలపై డిజిజిఐ దేశ వ్యాప్తంగా కొంత కాలంగా నిఘా వుంచగా పలు ప్రైవేటు బ్యాంకులకు చెందిన ఉన్నతస్థాయి వ్యక్తులు అక్రమాలకు పాల్పడినట్లు వెలుగు చూశాయి. హైదరాబాద్‌తో పాటు దేశంలోని పలు నగరాలలో సేవలం దిస్తున్న ఫినో పేమెంట్స్ బ్యాంక్ ఎండి, సీఈఓగా వున్న రిషి గుప్తా ఈ తరహా నేరానికి పాల్పడినట్లు డిజిజిఐ పక్కా ఆధారాలు సేకరిం చింది. 13 కోట్ల రూపాయలకు పైగా ఆయన ఆన్‌లైన్ గేమింగ్ సిండికేట్ కార్యకలాపాలకు సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు డిజిజిఐ అధికారులు గుర్తించా రు. ఈ సిండికేట్ నిర్వహణలో భారీగా జిఎస్‌టి ఎగవేతకు పాల్పడినట్లు డిజిజిఐ తేల్చింది. ఈ అక్రమ లావాదేవీలన్నీ ఫినో బ్యాంకు ఖాతాల ద్వా రానే జరిగినట్లు తేలింది. ఈ గోల్‌మాల్‌లో ఫినో బ్యాంక్ సుమారు 840 కోట్ల రూపాయల జిఎస్‌టి ఎగ్గొట్టినట్లు డిజిజిఐ నిర్ధారించింది. గేమింగ్ కంపెనీలతో కుమ్మక్కై, నిబంధనలకు విరుద్ధంగా ఆర్థిక లావాదేవీలకు బ్యాంకు సహకరించిందని డిజిజిఐ తేల్చింది. కాగా జిఎస్‌టి ఎగవేతలో కొత్త తరహా మార్గాలను రిషి గుప్తా ఎంచుకున్నట్లు డిజిజిఐ నిర్ధారించింది. ఇందుకుగానూ రిషి గుప్తాను డిజిజిఐ బాధ్యుడుగా తేల్చింది. ఈ కేసులో నాం పల్లిలోని ఆర్థిక నేరాల కోర్టులో రిషి గుప్తాను హాజరు పరిచగా దీనిని విచారించిన న్యాయమూర్తి రెండు వారాల రిమాండు విధించారు.

కాగా ఈ కేసులో రిషి గుప్తాతో పాటు ఇంకా ఎవరెవరున్నారనే కోణంలో డిజిజిఐ విచారిస్తోంది. దీంతో పాటు గోల్‌మాల్‌కు సంబంధించిన నిధులు ఎక్కడి వెళ్లాయనే కోణంలో విచారణ సాగుతోంది. దేశంలో ఒక ప్రముఖ పేమెంట్స్ బ్యాంక్ సీఈఓ ఇలాంటి కేసులో అరెస్టవడం ఇన్వెస్టర్లతో పాటు ఖాతా దారుల్లో ఆందోళన రేకెత్తించింది.

# సాగునీటి భద్రతకు భరోసా

● వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుతో రైతులకు భారీ ఊరట ● సిఎం చంద్రబాబు, మంత్రి రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు



సచివాలయం, మార్చి 2 ప్రభాతవార్త: ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు గొప్ప ఊరట కలిగించిందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైతుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. మొత్తం 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను దశలవారీగా మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో ఎపిసిపిడిసిఎల్ పరిధిలో 6,593, ఎస్‌పిడిసిఎల్ పరిధిలో 11,926, ఇపిడిసిఎల్ పరిధిలో 27,594 కనెక్షన్లు ఉన్నాయని వెల్లడించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు తన విజ్ఞప్తికి వెంటనే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకున్న సిఎం చంద్రబాబు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కనెక్షన్ల మంజూరుతో రైతులకు సాగునీటి భద్రత లభించి, పంటల దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. గతంలో అనేక కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఇప్పుడు ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చి పరిష్కరించడం రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్ సరఫరా, సాగునీటి వనరులను మెరుగుపరచడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. రైతుల అభ్యున్నతి కోసం తీసుకునే ప్రతి నిర్ణయం వారి భవిష్యత్తుకు భరోసా కలిగించే విధంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.

# బహ్రెయిన్‌లో చిక్కుకున్న తెలుగు పర్యాటకులు

## వైమానిక దాడుల నేపథ్యంలో స్వదేశానికి చేరలేక ఇబ్బందులు.. ఆశ్రయం కల్పించిన తెలుగువారు



హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 2, ప్రభాతవార్త: బహ్రెయిన్‌లోని అమెరికా నౌకాదళ స్థావరమే లక్ష్యంగా జరిగిన వైమానిక దాడుల నేపథ్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొనే సాల్మన్ రాజ్ , సభ్యులు విజయ్ భాస్కర్ దేవరకొండ, పాల్ రాజు కలిగితి, కనపాల విన్నయ్య, బెంజిమన్ శామ్యూల్ మార్పు, ప్రేమ్ కుమార్ జొన్నకుటి నాలుగు రోజుల కింద బహ్రెయిన్ వెళ్లారు. సోమవారం బహ్రెయిన్‌లో తాను క్షేమంగా ఉన్నట్లు చిత్రాలను ప్రభాతవార్త కు పంపించారు. అకస్మాత్తుగా దాడులు మొదలు కావడంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 100 మంది పర్యాటకులు మనామా విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. ఫిబ్రవరి 24న గల్ఫ్ ఎయిర్ ద్వారా పర్యాటకులుగా బహ్రెయిన్ చేరుకున్న వీరు, షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 28న మధ్యాహ్నం 2:30 గంటలకు తిరుగు ప్రయాణం కావాల్సి ఉంది. అయితే, విమానాశ్రయంలో చెక్‌ఇన్ ప్రక్రియ పూర్తి చేసుకునే తరుణంలో ఒక్కసారిగా యుద్ధ వాతావరణం నెలకొనడం, విమాన సర్వీసులు నిలిచిపోవడంతో వీరంతా అక్కడే ఉండిపోయారు. విమానాశ్రయంలో సుమారు 100 మందికి పైగా తెలుగు మాట్లాడే వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొనే సోలోమన్ రాజ్ , సభ్యులు విజయ్ భాస్కర్ దేవరకొండ, పాల్ రాజు కలిగితి, కనపాల విన్నయ్య, బెంజిమన్ శామ్యూల్ మార్పు, ప్రేమ్ కుమార్ జొన్నకుటి అనే ఆరుగురు వ్యక్తులతో పాటు మరికొందరు మనామాలోని అద్లియా అవెన్యూలో గల 'ది ఇన్ఫినిటీ సూట్స్' హోటల్‌లో ఆశ్రయం పొందుతు న్నారు. వీరందరికి శ్రీనివాస్ తో పాటు మరికొందరు తెలుగువారు ఆశ్రయం కల్పించి వారికి భోజన, వసతి సదుపాయాలు కల్పించారు. భారత రాయబారకార్యాలయం నుంచి కానీ, గల్ఫ్ ఎయిర్‌వేస్ యాజమాన్యం నుంచి కానీ మాకు ఎటువంటి స్పష్టమైన సమాచారం అందడం లేదు.

# దుబాయ్‌లో చిక్కుకుపోయిన మంత్రి తుమ్మల



హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్యన నెలకొన్న యుద్ధం కారణంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు దుబాయిలో చిక్కుకుపోయారు. వీరిలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయన కుటుంబ సభ్యులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి అయిదు రోజుల క్రితం దుబాయికి వెళ్లారు. తన అల్లుడు అకస్మా త్తుగా అనారోగ్యానికి గురవడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆయన దుబాయికు వెళ్లినట్లు సమాచారం. చికిత్స అనంతరం తుమ్మల, ఆయన కటుంబసభ్యులు తిరిగి రావాలని భావిస్తున్న తరుణంలో పశ్చిమా సియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో ఆ ప్రభావం దుబాయిపై పడింది. దుబాయ్‌లోని పలు ప్రాంతాల్లో.. ఇరాన్ దాడులకు పాల్పడింది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై కూడా దాడులు జరిగాయి. దీంతో విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసి వేశారు. విమాన రాకపోకలు నిలిచిపోయాయి. ఎమిరేట్స్ సహా భారతీయ విమాన సంస్థలైన ఎయిర్ ఇండియా, ఇండిగో కూడా తమ సర్వీసులను రద్దు చేశాయి. దీంతో తుమ్మల, ఆయన కుటుంబ సభ్యులు దుబాయిలో చిక్కుకుపోయారు. ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ వచ్చే వరకూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇండియాకు తిరిగిరాలేని పరిస్థితి నెలకొంది. అయితే ప్రస్తుతం దుబాయ్‌లో మంత్రి తుమ్మల, ఆయన కుటుంబ సభ్యులు సురక్షితంగానే ఉన్నారు. రెండు రోజుల్లో విమాన సర్వీస్సులు ప్రారంభంకాగానే ఆయన హైదరాబాద్ తిరిగిరానున్నారు. అయితే, ఇరాన్ బాంబుల వర్షం కురిపిస్తున్న వేళ తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు.



# క్షతగాత్రులకు మందకృష్ణ మాదిగ పరామర్శ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 2 ప్రభాతవార్త: వేట్లపాలెం బాణాసంచా పేలుడు ఘటనలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పరామర్శించి బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో సంభవించిన బాణాసంచా పేలుడు దుర్ఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను, సామర్లకోట కుమ్మరవీధి ప్రాంతంలోనూ మందకృష్ణ మాదిగ పర్యటించి బాధిత కుటుంబ సభ్యులకు ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు తాను ఎప్పుడూ అండగా ఉండడం జరుగుతుందని, న్యాయం జరిగేలా పోరాడడం జరుగుతుందని మృతుల కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాతపూడి కృష్ణ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మదర్ డెయిరీ టేకోవర్

● రంగంలో జాతీయ పాడి పరిశ్రమ సంస్థ ● నిర్వహణ బాధ్యతలకు బోర్డు గ్రీన్‌సిగ్నల్ ● నష్టాల్లో ఉన్న సంస్థను గాడిన పెట్టే నిర్ణయం

హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త: పాడి రైతుల శ్రేయస్సు కోసం పురుడుపోసుకున్న నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం (నార్ముల్ మదర్ డెయిరీ) నష్టాల ఊబిలో కూరుకుపోయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. రాష్ట్రానికి చెందిన ఈ మదర్ డెయిరీ మూసివేతకు సిద్ధమైంది. దీన్ని గాడిన పెట్టేందుకు జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ రంగంలోకి దిగింది. ఈ డెయిరీని టేకోవర్ చేసుకునేందుకు పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒక దశలో లాభాలతో స్థిరాస్తులు కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన ఈ డెయిరీ కొన్నేళ్లుగా రాజకీయ జోక్యం, పాలకవర్గాలు తీసుకున్న అస్థవ్యస్థ, తప్పుడు విధానాలు, అవినీతికి తోడు, క్షేత్రస్థాయి సిబ్బంది అక్రమాలు, మార్కెట్లో పెరిగిన పోటీ వంటి కారణాలతో రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన మదర్ డెయిరీ నష్టాల్లో మునిగిపోయింది. దీనికి తోడు ప్రస్తుత పరిస్థితుల్లో ఈ డెయిరీని గట్టెక్కించాలంటే దాదాపు రూ.75 కోట్ల వరకూ నిధులు అవసరం కానుండగా, సంస్థ నిర్వహణకు మరికొంత ఆర్థిక సాయం అత్యవసరం కానుంది.

కాగా రాజకీయాలకు వేదికగా మారిన ఈ డెయిరీని పటిష్ట పరచకపోగా, అస్థిరత్వానికి గురయ్యేలా చేశారనే అపవాదు ఉంది. ఈ డెయిరీ నిర్వహణను పాలకవర్గాలు పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. 2003 స్వయం ప్రతిపత్తి సంస్థగా మారిన తర్వాత పాల మార్కెటింగ్‌కు ఢిల్లీకి చెందిన మదర్ డెయిరీతో 2005లో ఒప్పందం చేసుకుంది. అప్పటి నుండి లాభాల బాటలో కొనసాగుతూ వచ్చింది.

2015లో అమూల్ పాలు ప్యాకింగ్ చేసేందుకు నార్ముల్ ఒప్పందం చేసుకుంది. అయితే మార్కెట్లో తమకు పోటీగా ఉన్న అమూల్ పాల ప్యాకింగ్‌కు ఒప్పందం చేసుకోవడం ఢిల్లీ మదర్ డెయిరీ వ్యతిరేకించింది. దీని పర్యవసానంగా నార్ముల్ డెయిరీతో ఢిల్లీ మదర్ డెయిరీ చేసుకున్న మార్కెటింగ్ ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. దీంతో నార్ముల్ మదర్ డెయిరీకి నష్టాలు ఆరంభమయ్యాయి. పదేళ్లలో బ్యాంకు రుణాలు రూ.35.15 కోట్లకు చేరడం, ఏడాదికి రూ.4 కోట్లు చొప్పున వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. అంతేకాకుండా పాలు పోసే వారికి బిల్లులు చెల్లించాల్సి ఉంది. మరోపక్క రాజకీయ జోక్యం, ఒత్తిళ్ల కారణంగా అవసరానికి మించి ఉద్యోగులను ఇబ్బడిముబ్బడిగా నియమించారు. దీంతో ప్రతీ నెలా సుమారు రూ.40 లక్షల మేర అదనపు భారం పెరిగింది. దీనికి తగినట్లుగా 240 మంది తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో ఆర్థిక భారం మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో ఇటీవల మదర్ డెయిరీ పాలకవర్గం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ మదర్ డెయిరీని నిర్వహించేం దుకు అనుమతించాలని కోరింది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సుముఖత కనపరిచన నేపథ్యంలో సంస్థ బోర్డు జాతీయ పాడి పరిశ్రామిభివృద్ధి సంస్థ బోర్డుతో భేటీ అయి, డెయిరీ ఆర్థిక పరిస్థితులు, మనుగడ తదితర అంశాలను చర్చించి, టేకోవర్ చేసుకోవాలని ప్రతిపాదించింది. ఇందుకు జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ బోర్డు షరతులతో కూడిన నిర్వహణకు అంగీకరించడంతో మదర్ డెయిరీ టేకోవర్ చేసుకోనుంది.

# గుంటూరు కలెక్టరేట్‌లో ఆత్మహత్యాయత్నం



గుంటూరు మార్చి2 ప్రభాతవార్తప్రతినిధి: గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఓ వృద్ధుడి ఆత్మహత్యా యత్నం కలకలం రేపింది. ఫిరంగిపురం మండలం, 113 తాళ్లూరు గ్రామానికి చెందిన దాసరి పాపయ్య అనే వృద్ధుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం చేశాడు. అక్కడే వున్న పోలీసులు, ఆర్డీవో శ్రీనివాసరావు వెంటనే స్పందించి వృద్ధుడిని వారించి ఒంటిపై నీళ్లు పోశారు. ఈ హఠాత్ పరిణామంతో పిజిఆర్ఎస్‌కు వచ్చిన ఆర్జీ దారులు నిర్ఘాంతపోయారు.

ఈ సందర్భంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన దాసరి పాపయ్య మాట్లాడుతూ తన అన్న కూతురు శాఖమూరి లలిత కుమారి వద్ద నివాసం ఉంటూ రూ.70 లక్షలు ఇచ్చినట్లు తెలిపాడు. తనను నమ్మించి రూ.70 లక్షలు తీసుకొని ఇంట్లో నుండి బయటకు పంపించిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంట్లో సామాన్లు సైతం లలితకుమారి బయటపడ వేసిందని కన్నీటి పర్యంత మయ్యాడు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసరావు స్పందిస్తూ దాసరి పాపయ్యకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటన పై నగరం పాలెం పోలీసులు విచారణ చేస్తున్నారు.

# ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు విచారణ

● వాడివేడిగా ఇరుపక్షాల వాదనలు ● విచారణ నేటికి వాయిదా

హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై హైకోర్టులో విచారణ జరిగింది. నివేదికను రద్దు చేయాలంటూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎస్కే జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తరఫున నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. కమిషన్ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేసీఆర్ తరుపున లాయర్లు వాదనలు వినిపించారు. సాక్షులు ఎవరైనా పిటిషనర్‌కు వ్యతిరేకంగా స్టేట్మెంట్ ఇస్తే అప్పుడు నోటీస్ జారీ చేసి వారి వాదన వినాలని చట్టం చెబుతుందని కేసీఆర్ తరఫు న్యాయవాది వెల్లడించారు. నివేదికలో తీవ్ర ఆరోపణలు చేయడం, పిటిషనర్ పరువు, కీర్తికి నష్టం కలిగేలా చేయడం సరైంది కాదని హైకోర్టుకు తెలిపారు.

ప్రభుత్వ తరఫు న్యాయవాదులు కూడా పలు కీలక అంశాలను ధర్మాసనం ముందుంచారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరిగిందో తెలుసుకునే హక్కు ప్రభుత్వానికి ఉందని, కేసీఆర్, హరీష్‌రావుకు విచారణ కమిషన్ తగిన అవకాశం ఇచ్చిందన్నారు. తన విధులు నిర్వహించడం లో స్మితా సబర్వాల్ విఫలమయ్యారని నివేదికలో ఉందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నం 2.15కు వాయిదా వేసింది. కాగా.. ఎలాంటి ఆధారాలు లేకుండా కేసీఆర్ నేతృత్వంలోని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసి రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గతంలో కేసీఆర్, హరీశ్‌రావులు ఇచ్చిన పిటిషన్‌లో పేర్కొన్నారు. నివేదిక కాపీని అందజేయకుండా ప్రభుత్వం మీడియా ప్రచురణలకు ఇవ్వడంలో దురు ద్దేశపూరితం, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైనటువంటి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో డిజైనింగ్ లోపాలు, ప్రణాళిక సహా అన్నింటికీ సీఎంగా తానే బాధ్యుడినంటూ జస్టిస్ ఘోష్ కమిషన్ ఏవిధంగా నిర్ణయించిందో చెప్పాల్సినటువంటి అవసరం ఉందంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఇటీవల హైకోర్టుకు నివేదించారు. ప్రభుత్వం అందించిన రికార్డుల ఆధారంగా నిర్ణయించడం సరికాదని ఆయన అన్నారు. అందుకు సంబంధించిన అన్ని ఆధారాలను సమర్పించి వివరణ తీసుకున్నాక మాత్రమే ఓ నిర్ధారణకు రావాల్సి ఉంటుందన్నారు. కమిషన్ ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిందని హైకోర్టుకు నివేదించారు. సాక్షి గా పిలిచి దోషిగా అభియోగాలు మోపారని కేసీఆర్ తన పిటిషన్‌లో తెలిపారు. తన ప్రతిష్ఠ దెబ్బతీసేలా నిర్ధరణ ఉన్నప్పుడు, సెక్షన్ 8 బీ, సీ ప్రకారం నోటీసు ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. పిటిషనర్‌కు వ్యతిరేకంగా అభియోగాలు మోపిన వారి వివరాలు చెప్పలేదన్న కేసీఆర్, వాంగ్మూలం ఇచ్చిన వారిని ప్రశ్నించే అవకాశం ఇవ్వలేదన్నారు.



## తిరుపతి సిఆర్ఎస్.. రైల్వే జిఎం తనిఖీ

తిరుపతి, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సోమవారం తిరుపతిలోని క్యారేజ్ రిపేర్ షాప్ (సి.ఆర్.ఎస్)ను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు తిరుపతి సిఆర్ఎస్ చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ ఎస్.శ్రీనివాస్, గుంతకల్లు డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ యు.సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ క్యారేజ్ రిపేర్ వర్క్‌షాప్‌లో షాప్ పనితీరుతో పాటు వందే భారత్ కోచ్‌లు, సాంప్రదాయ ఎ.సి కోచ్‌లను కూడా తనిఖీ చేశారు. సి.ఎఫ్ (క్యారేజ్ ఫిట్టింగ్) షాప్, బోగీ సెక్షన్, వీల్ ప్రెస్ మెషిన్, ఎ.జె.టి.బి (ఆటోమేటిక్ జర్నల్ టర్నింగ్ బరనిషింగ్) మెషిన్ వంటి ప్రతి విభాగం పనిని సమీక్షించి, వర్క్‌షాప్ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అవుట్‌గోయింగ్ షాప్‌లోని కోచ్‌లను, బయోటాయిలెట్లను, ఓవర్‌హాలింగ్ సెక్షన్‌ను తనిఖీ చేశారు. వర్క్‌షాప్‌లో అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలను సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పరిశీలించారు. వర్క్‌షాప్ సిబ్బందితో సంభాషించారు. విధుల్లో ఉన్నప్పుడు పాటించాల్సిన భద్రతా జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్క్‌షాప్ అధికారులు మాస్టర్ ప్లాన్‌ను జనరల్ మేనేజర్‌కు వివరించారు. వర్క్‌షాప్ విస్తరణకు సంబందించిన భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు. తరువాత క్యారేజ్ రిపేర్ వర్క్‌షాప్ అధికారులు వర్క్‌షాప్ పనితీరు, పురోగతి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ తనిఖీ సమయంలో జనరల్ మేనేజర్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులతో సంభాషించి విజ్ఞప్తులను స్వీకరించారు. ఉత్పాదకత, నాణ్యత, అన్నింటికంటే మించి హౌస్ కీపింగ్, ప్రయాణీకుల భద్రతను పెంపొందించడానికి సాంకేతిక మెరుగుదల చొరవలతో మార్పులను స్వీకరించడానికి చేసిన ప్రయత్నాలకు గాను అధికారులు, సిబ్బంది బృందాన్ని సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రశంసించారు. వర్క్‌షాప్ మరింత సమర్ధవంతంగా పనిచేసి దక్షణ మధ్య రైల్వే ప్రతిష్టను మరింత పెంచాలని ఆకాంక్షించారు.

## ప్రధానోపాధ్యాయురాలికి మంత్రి లోకేష్ ప్రశంస



శ్రీకాకుళం, మార్చి 2 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలం పున్నాం పంచాయతీ బూటుపేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యినిగా విధులు నిర్వహిస్తున్న కూర్మాన అరుణ కుమారి టీచర్ సృజనాత్మక బోధనతో విద్యా శాఖ మంత్రి లోకేష్ మన్ననలు అందుకున్నారు. ఆమె పాఠాల్లో విషయాన్ని బొమ్మలు, షార్ట్ ఫిల్మ్, వర్కింగ్ మోడల్స్‌తో పాఠాలను పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్, రాష్ట్ర, జాతీయస్థాయి విద్యా శిక్షణలో కెఆర్‌పిగా మాడ్యూల్ రచయితగా, ఈ కంటెంట్ సృష్టికర్తగా అరుణకుమారి టీచర్ ఎనలేని కృషి ఎనలేనిదని ప్రశంసించారు.



## నగరవనంలో వాకర్స్‌కు ప్రవేశరుసుం

### - అటవీశాఖ తీరుపై వాకర్స్ నిరసన

తిరుపతి, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఆధ్యాత్మికనగరం తిరుపతిలో నివాసముంటున్న సీనియర్లు, వాకర్స్ ప్రతిరోజూ నడక చేసుకునేందుకు వీలుగా కపిలతీర్థం సమీపంలోని అటవీశాఖ నగరవనంలో వాకింగ్‌ట్రాక్ ఏర్పాటు చేసింది. ఈ ట్రాక్‌పై కొన్నేళ్ళుగా వాకర్స్ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నడక చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. ఉన్నఫళంగా అటవీశాఖ అధికారులు నగరవనంలో వాకింగ్‌కు ప్రవేశరుసుం అమలుచేసి వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంది. సోమవారం ఉదయం నగరవనంలో వాకింగ్‌కు వెళ్ళిన వారిని ప్రవేశరుసుం చెల్లిస్తేనే లోపలకు అనుమతినిస్తామని అటవీ సిబ్బంది నిలుపుదల చేశారు. దీంతో వాకర్స్ తిరుమల బైపాస్‌రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తిరుపతి నుండి తిరుమలకు వెళ్ళే వాహనాలు, చిత్తూరు వైపు వెళ్ళే వాహనాలు ఆగిపోయాయి. ట్రాఫిక్ స్తంభించింది. సమస్య తెలుసుకున్న అలిపిరి సిఐ రామకిషోర్ సిబ్బందితో అక్కడికి చేరుకుని డిఎఫ్ఓతో చర్చించి సమస్య పరిష్కరించుకుందామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. తిరుపతి నగరం కపిలతీర్థం పరిసరాల్లోని కాలనీవాసులు. సీనియర్లు, టిటిడి విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం కాపాడడానికి అటవీశాఖ దివ్యరామంలో నడక కోసం వెళుతుంటారు. అటవీ ప్రాంతానికి దిగువనే అహ్లాదకరమైన వాతావరణం ఉండటంతో మంచి వాతావరణం ఉంది. వాకింగ్‌కు అడ్డంకులు కలిగించడం అటవీశాఖ డిఎఫ్ఓ వ్యవహరించడం సరికాదన్నారు. జంతువులను సంరక్షించాల్సిన అధికారులు ఆ వనం నుంచి జంతువులు బయటకు వస్తుంటే పరిరక్షించలేదని ఆవేదన చెందారు. లోపల ట్రాక్ కూడా గుంతలమయంగా మారిందన్నారు. ఈ నిరసనలో వాకర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీధర్, జయకుమార్, సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎస్.జయచంద్ర, ఐద్వా జిల్లా కార్యదర్శి పి.సాయిలక్ష్మి, ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సురేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు చంద్రగ్రహణం

- పలు దేవాలయాలు మూసివేత
- శివాలయాల్లో యధాతథంగా పూజలు, భక్తులకు దర్శనం



విజయవాడ, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: చంద్రగ్రహణం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ప్రముఖ ఆలయాలను మూసివేయనున్నారు. ఈ క్రమంలోనే తిరుమల, తిరుపతితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని టిటిడి స్థానిక ఆలయాలను మూసివేయనున్నట్లు టిటిడి ప్రకటించింది. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత ఆ రోజు రాత్రి ఆలయాల తలుపులు తెరిచి శుద్ధి చేయనున్నారు. అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఉంటుంది. మరోవైపు మధ్యాహ్నం 3 గంటల 20 నిమిషాలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుంది. సాయంత్రం 6.47 గంటల వరకు గ్రహణం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలోనే గ్రహణ సమయానికి 6 గంటల ముందే ఆలయాల తలుపులు మూసివేయనున్నారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, సూర్యనారాయణస్వామి ఆలయం, శ్రీనివాస ఆలయం, తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం, కోదండరామస్వామి ఆలయం, శ్రీనివాస మంగాపురంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, అప్పలాయగుంటలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనంలోని కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం మూసివేయనున్నారు. చంద్రగ్రహణం నేపథ్యంలో విజయవాడ దుర్గ గుడి అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. చంద్రగ్రహణం సందర్భంగా దేవస్థానం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం పది గంటలకు కనక దుర్గమ్మ ప్రధాన ఆలయం సహా ఉపాలయాల కవాట బంధనం చేయనున్నారు. పౌర్ణమి రోజున నిర్వహించే ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ రద్దు చేసినట్లు దుర్గ గుడి దేవస్థానం అధికా రులు ప్రకటించారు. చండీ హోమం, శాంతి కళ్యాణం, పంచ హారతులు, పల్లకీ సేవ సహా ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు దుర్గ గుడి దేవస్థానం ప్రకటించింది. అనంతరం మార్చి 4వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు దుర్గమ్మ ప్రధాన ఆలయం, ఉపాలయాల కవాట ఉద్ఘాటన చేయనున్నారు. అనంతరం సుప్రభాతం, స్నపనాభిషేకం నిర్వహిస్తారు. ఆతర్వాత అర్చన, మహానివేదన, హారతి కార్య క్రమాలు ఉండనున్నాయి. బుధవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి భక్తులను అమ్మవారి సర్వదర్శనం కోసం అనుమతిస్తారు. నవగ్రహ శాంతి హోమం, వస్త్రం సేవ, ఖడ్గమాలార్చన, గణపతి హోమం రద్దు చేశారు. అలాగే బుధవారం ఉదయం ఏడున్నర గంటలకు నిర్వహించే ఆర్జిత సేవలనుగంట ఆలస్యంగా నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని భక్తులు గమనించుకోవాలని దుర్గ గుడి దేవస్థానం విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలోని ఇతర ప్రసిద్ద దేవాలయాలు గ్రహణం సందర్భంగా మూసి వేస్తున్నారు. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవ స్థానం ఆలయ ద్వారాలను మూసివేస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. అన్ని ఆర్జిత సేవలు, పరోక్ష సేవలు, శ్రీస్వామి అమ్మవార్ల కల్యాణోత్సవ టికెట్లను పూర్తిగా రద్దు చేశారు. చంద్ర గ్రహణం కారణంగా ఆ రోజంతా అన్నప్రసాద వితరణ ఉండదని, భక్తులు ఈ మార్పులను గమనించి సహకరించాలని ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు కోరారు.

**తెరిచి ఉండే ఆలయాలు:** సాధారణంగా గ్రహణాల సమయంలో దేవాలయాలు మూసివేయడం అనేది ఆనవాయితీ. కానీ కొన్ని ప్రత్యేక నమ్మకాలు, ఆచారాల కారణంగా గ్రహణ సమయంలో సూతక కాలంలో కూడా కొన్ని దేవాలయాలు తెరిచి ఉంటాయి. ముఖ్యంగా శ్రీకాళహస్తిశివాలయం ప్రధానమైనది. గ్రహణం రోజున తెరచి ఉండే దేవాలయాల్లో గ్రహణ కాలంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. అరుణాచలం, శ్రీకాళహస్తిలోని శివాలయాల్లోని శివలింగాలు స్వయంభువులు కావడం, ఇవి నవగ్రహాలను తమ ఆధీనంలో ఉంచుకోవడం కారణంగా పండితులు చెబుతారు. దైవిక శక్తి ఈ క్షేత్రాలను గ్రహణాల ప్రభావం నుంచి రక్షిస్తుందని ప్రగాఢ నమ్మకం. మన పురాణాల ప్రకారం శ్రీకాళహస్తిలో కొలువైఉన్నవాయులింగేశ్వరుడు సూర్యచంద్రులు, అగ్నిభట్టారడితో పాటు నవగ్రహాలు, 27 నక్షత్రాలతో కవచాన్ని ఏర్పాటు చేసుకుని దర్శనమిస్తాడు. అందువల్ల ఈశివక్షేత్రానికి రాహువు, కేతువులవల్ల ఎలాంటినష్టం ఉండదు. వాస్తవానికి గ్రహణాల సమయంలో రాహుకేతువులు బలమైనశక్తిని కలిగి ఉంటారని నమ్మకం.

## లోకేష్ రెడ్‌బుక్‌కు వైసిపి భయపడదు

### - మాజీ మంత్రి కొడాలి నాని

విజయవాడ, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వ బెదిరింపులకు వైసిపి కార్యకర్తలు, నాయకులు భయపడరని మాజీ మంత్రి, వైసిపి సీనియర్ నాయకులు కొడాలి నాని స్పష్టం చేసారు. కూటమి ప్రభుత్వం అంబటి రాంబాబు కుటుంబ సభ్యుల్ని తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని మండిపడ్డారు. టిడిపి నేతలు కావాలనే అంబటి రాంబాబును రెచ్చగొట్టారని అన్నారు. అంబటి రాంబాబు బహిరంగంగానే క్షమాపణలు చెప్పినప్పటికీ, టిడిపి నేతలు ఆయన ఇంటిపై దాడి చేసి ధ్వంసం చేశారని చెప్పారు. పోలీసుల సమక్షంలో అంబటి రాంబాబు ఇంటిపై దాడి జరిగిందని ఆరోపించారు. నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగానికి వైసిపి భయపడదని పేర్కొన్నారు. 2029లో వైసిపి అధికారంలోకి వస్తుంది, వైఎస్ జగన్ సీఎం కావడం తథ్యమని అన్నారు.

ఇదిలాఉంటే, అంబటి రాంబాబును చింతలపూడి నియోజకవర్గానికి చెందిన వైసిపి నేతలు పరామర్శించారు. అంబటి రాంబాబు పార్టీకి చేసిన సేవలు అపారమని, ప్రజా సమస్యలపై ఎప్పుడూ ముందుండే నాయకుడని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయనకు పార్టీ శ్రేణులంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏ పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. అంబటి రాంబాబు ఈ సందర్భంగా వచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతం కోసం కలిసి పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత చురుకుగా ఉండాలని పిలుపునిచ్చారు.

## యువ మనస్సుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

### ఐసర్ డైరెక్టర్ సంతాన భట్టాచార్య



శ్రీకాళహస్తి, మార్చి 2 ప్రభాతవార్త: యువకుల మనస్సుల్లో శాస్త్రీయ దృక్పథంను పెంపొందించటమే లక్ష్యంగా జాతీయ సైన్స్ సదస్సును నిర్వహించామని ఐసర్ డైరెక్టర్ సంతాన భట్టాచార్య అన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన సైన్స్ సదస్సులో కేవలం ఆవిష్కరణలు, వేడుకలకు మాత్రమే కాదు. ఉత్సకత, విమర్శనాత్మక ఆలోచన, ఆధారాల ఆధారిత తార్కికతను పెంపొందించే మన బాధ్యతను తిరిగి ధ్రువీకరించటం లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు భట్టాచార్య వివరించారు. ఐసర్‌లో పరిశోధన సంస్కృతి సైన్స్‌తో ప్రజల నిశ్చితార్థాన్ని బలోపేతం చేయటానికి కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు. సదస్సులో ఎన్నో ఆవిష్కరణలు, ఎన్నో కొత్త విషయాలను రూపకల్పన చేసారన్నారు. పరిశోధనా మార్గాలు అవిష్కరణలు శాస్త్రీయ విచారణ సామాజిక ఔచిత్యంపై ఉత్సాహభరితమైన చర్చలకు దారి తీశాయన్నారు.

మూడు రోజుల సైన్స్ సదస్సులు పరిశోధనా రంగంలో కొత్త శకానికి శ్రీకారం చుట్టిందని పలువురు వక్తలు వివరించారు. సోమవారం నాటి ముగింపు సమావేశంలో బొంబాయి ఐఐటి నుంచి కెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ రుచి ఆనంద్, బోస్ ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కౌస్తు సన్యాల్, ఎన్‌సిబి ప్రభుత్వ వైద్యకళాశాలలోని రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ధనంజయ శర్మ పాల్గొన్నారు.

## తిరుమల క్యూలైన్‌లో భక్తుల ఘర్షణ

తిరుమల, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో కృష్ణ తేజ అతిథి భవనం సమీపంలోని క్యూలైన్లలో వేచి ఉండే సమయంలో ఇరువురు భక్తులు పరస్పర ఘర్షణకు దిగారు. ఈ సంఘటన సోమవారం చోటుచేసుకుంది. అక్కడ విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది, శ్రీవారి సేవకులు వెంటనే అప్రమత్తం కావడంతో ఘర్షణను నిలువరించారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులు ఈ విధంగా పరస్పర ఘర్షణకు దిగడం సమంజసం కాదని, ఓర్పుతో, సహనంతో వ్యవహరిస్తూ తోటి భక్తులతో స్నేహ పూర్వకంగా ఉండాలని టిటిడి కోరింది. అదేవిధంగా క్యూలైన్ నియమాలను తప్పనిసరిగా పాటించి స్వామివారిని దర్శించుకోవాల్సిందిగా టిటిడి విజ్ఞప్తి చేసింది.

## గల్ఫ్‌లో చిక్కుకున్న తెలుగోళ్లకు అండగా ఉంటాం

### - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విజయవాడ, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: గల్ఫ్ దేశాల్లో ప్రస్తుతం నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ చిక్కుకున్న తెలుగు వారికి పూర్తి స్థాయిలో అండగా ఉంటామని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లిన తెలుగు బిడ్డలకు ఎటువంటి కష్టం వచ్చినా ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

గత నాలుగు రోజులుగా గల్ఫ్ దేశాల్లో మారుతున్న పరిణామాలను ఎన్ఆర్ఐ టిడిపి సెల్ నిశితంగా గమనిస్తోందని పల్లా వెల్లడించారు. టిడిపి కేంద్ర కార్యాలయం నుంచి ప్రత్యేక బృందం ఎప్పటికప్పుడు గల్ఫ్ దేశాల కోఆర్డినేటర్లతో టెలికాన్ఫరెన్సులు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షిస్తోందని, ఎక్కడైతే అత్యవసర సహాయం అవసరమో, అక్కడ తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అక్కడి ఎన్ఆర్ఐ టిడిపి విభాగం సభ్యులు, తెలుగు సోదరులు బాధితులకు అవసరమైన తాత్కాలిక వసతి, ఆహారం, భద్రతా ఏర్పాట్లు చేయడంలో చురుగ్గా పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని పల్లా తెలిపారు.



## ఒకే కుటుంబ సభ్యులు నలుగురు అదృశ్యం

రొళ్ల, మార్చి 2 (ప్రభాతవార్త): శ్రీసత్యసాయి జిల్లా రొళ్ల మండలంలో వేధింపులు తాళలేక ఇద్దరు బాలికలు, ఇద్దరు మహిళలు అదృశ్యమయ్యారు. రొళ్ల మండలం హెచ్చి వద్రహట్టిలో ఉంటున్న రామప్ప, సుబ్బమ్మ దంపతులకు నలుగురు సంతానం. రామప్ప ఇప్పటికే మృతి చెందారు. మూడో కుమార్తె లక్ష్మీ అదే గ్రామానికి (హెచ్‌టి హళ్లి వద్రహట్టి) చెందిన వీరేష్‌ను ఇష్టపడటంతో 13 ఏళ్ల క్రితం పెళ్లి చేశారు. అయితే ఏడాదిగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి. ఇదే విషయంపై రెండు మూడు సార్లు పెద్ద మనుషుల సమక్షంతో పాటు పోలీస్ స్టేషన్‌లో పంచాయతీలు చేసినా వీరేష్‌లో ఎలాంటి మార్పు రాలేదు. గత నెల 27న ఉదయం వీరేష్, భార్య లక్ష్మీతో గొడవ పడ్డారు. ఇంట్లోనే ఉంటే నీఅంతు చూస్తానని ఆమెను భర్త బెదిరించాడు. వీటినన్నింటిని గమనించిన తల్లి సుబ్బమ్మ కుమార్తె లక్ష్మీతో పాటు మనవరాళ్లు రోహిణి, రచనలతో అదే రోజు రాత్రి మనవరాళ్లతో కలిసి తల్లీకూతుళ్లు సుబ్బమ్మ, లక్ష్మీ అదృశ్యమయ్యారు. గత నాలుగు రోజులుగా అన్నిచోట్లా గాలించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో సుబ్బమ్మ పెద్ద కుమార్తె పార్వతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గౌతమి తెలిపారు. ఇదే ఘటనపై ఎస్ఐ గౌతమిను వివరణ కోరగా దర్యాప్తుల్లో ఎలాంటి అంచుకి లభ్యం కాలేదు అన్నారు. త్వరలోనే గుర్తిస్తామని వివరించారు.



## రూ.5 కోట్ల ఎర్రచందనం స్వాధీనం

### -195 ఎర్రచందనం దుంగలు, 3 వాహనాలు పట్టివేత

తిరుపతి, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: శేషాచలం అటవీప్రాంతం నుండి అక్రమంగా తరలించేసిన భారీ మొత్తంలో ఎర్రచందనం దుంగలను, వాటిని తరలించిన వాహనాలను తిరుపతి అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ విభాగం పోలీసులు పట్టుకున్నారు. ఈ అక్రమ రవాణాలో పాల్గొన్న 8 మంది అంతర్‌రాష్ట్ర స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ అరెస్ట్ చేసింది. తిరుపతి కపిలతీర్థంలోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో చీఫ్ లంకెల సుబ్బరాయుడు, ఎస్పీలు శ్రీనివాస్, కులశేఖర్ మీడియా ప్రతినిధులకు వివరించారు. అక్రమ రవాణాలో పాల్గొన్న స్మగ్లర్లను పథకం ప్రకారం అరెస్ట్ చేశామని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. తిరుపతి జిల్లాలో విస్తరించిన శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందన అక్రమ రవాణా నిరోధక దళం కఠినంగా చర్యలు తీసుకుంటోంది. చీఫ్ లంకెల సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో ఎస్పీ శ్రీనివాస్, పర్యవేక్షణ కులశేఖర్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్‌లు నిర్వహిస్తోంది. కర్ణాటక హాసన్ జిల్లా అర్సికేరిత సిద్దాపూర హారత్నాహళ్లి గ్రామంలో కర్ణాటక పోలీసుల సహకారంతో సమీపంలో ఉన్న గోడౌన్ వద్ద భారీ ఎర్రచందనం దుంగలు నిల్వను ఛేదించామన్నారు. సంఘటనాస్థలికి సమీపంలోని కోళ్ళఫారం ఓపెన్ రేకుల షేడ్‌లో దాచిన 195 ఎర్రచందనం దుంగలు, ఎర్రచందనం రీపర్లు కనుగొన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాకి ఉపయోగించిన మూడు వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, వాహనాల విలువ సుమారు రూ.5 కోట్లు ఉంటుందని తెలిపారు. అంతర్‌రాష్ట్ర స్మగ్లర్లను అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ బృందాన్ని అభినందించి, రివార్డ్‌లు ఇస్తామని సుబ్బరాయుడు తెలిపారు.

## శ్రీకాకుళంలో ఎసిబి సోదాలు

శ్రీకాకుళం, మార్చి 2 ప్రభాతవార్త: జిల్లాలోని అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న గడ్డి బాలముకుందం ఇంట్లో ఎసిబి అధికారులు సోమవారం సోదాలు నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని డిసిసిబి కాలనీలో గల బాలముకుందం ఇంట్లో ఎసిబి డిఎస్పీ సత్యన్నారాయణ ఆధ్వర్యంలో సిఐ భాస్కర్ ఇతర సిబ్బంది కలిసి సోదాలు చేశారు. బాలముకుందం ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న అభియోగంపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేశారు. కంచిలి బిసి హాస్టల్‌లో ఇటీవల ఎసిబి అధికారులు తనిఖీలు చేసి అక్రమ వసూళ్లకు పాల్పడిన రూ.1,84,070లను గుర్తించారు. ఎబిసి డబ్ల్యుఓతో వసూళ్లకు పాల్పడ్డ వార్డెన్లపై విచారణ చేసి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి ఎసిబి అధికారులు పంపించారు. ఎసిబి అధికారుల విచారణలో ఎబిసిడబ్ల్యుఓ బాలముకుందం అవినీతికి పాల్పడుతున్నట్లుగా గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న అభియోగంపై ఎబిసిడబ్ల్యుఓపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేశారు. అందులో భాగంగా శ్రీకాకుళం నగరంలోని డిసిసిబి కాలనీలో నివాసం ఉంటున్న బాలముకుందం ఇంటిలో ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో బంగారం, వెండి వస్తువులతో పాటు నగదును గుర్తించారు. కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. విచారణను కొనసాగిస్తున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎసిబి అధికారులు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## మత్తు మాత్రలతో దొంగతనం.. మహిళ అరెస్ట్

తిరుమల, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: భక్తురాలిగా నటిస్తూ తోటిభక్తులకు శీతల పానీయాల్లో, నీళ్ళలో మత్తుమాత్రలు కలిపి దొంగతనం చేస్తున్న నిందితురాలిని తిరుమల పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె నుండి 8.4 గ్రాముల బంగారు గొలుసు, నిద్ర మాత్రలు, ఒక ఇనుప కట్టర్, ఒక చీర ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. తిరుమలలో దొంగతనాల నియంత్రణపై తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తీవ్ర నిఘా ఉంచారు. తిరుమలకు వచ్చిన వృద్ధ మహిళను లక్ష్యంగా చేసుకుని మత్తు మాత్రలు ఇచ్చి బంగారు తాళిబొట్టు చైన్ దొంగతనం చేసిన వల్లి(56) గుంటూరు జిల్లా జాన్సీ నగర్ కాగా, ప్రస్తుతం తమిళనాడులో నివసిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తిరుమలలోని బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద వృద్ధురాలిని నమ్మబలికి, ఆమెకు టీలో మత్తు మాత్రలు కలిపి ఇచ్చి, ఆమె మెడలో ఉన్న 73 గ్రాముల బరువున్న బంగారు తాళిబొట్టు చైన్‌ను అపహరించింది. తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భక్తులు అపరిచితులు ఇచ్చే ఆహార పదార్థాలు, పానీయాలు, మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించవద్దని పోలీసులు సూచించారు.

## హాస్టల్ విద్యార్థి ఆత్మహత్య



ప్రొద్దటూరు క్రైం, మార్చి 2, ప్రభాతవార్త: పొద్దుటూరులోని నడింపల్లి హాస్టల్‌లో తలారి నర్సింహులు అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. మైలవరం మండలం కల్లుట్ల గ్రామానికి చెందిన తలారి ఓబులేసు కుమారుడు తలారి నర్సింలు ప్రొద్దుటూరులోని నడింపల్లి ఎస్సీ హాస్టల్లో ఉంటున్నాడు. ప్రస్తుతము పదవ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ తరుణంలో ఆదివారం పొట్లదుత్తిలోని తన పెద్దమ్మ ఇంటికి వెళ్లాడు. రాత్రి భోంచేసిన తర్వాత రాత్రి 7.30 గం.ల సమయంలో హాస్టల్ దగ్గర బైక్‌పై పెద్దనాన్న వదిలిపెట్టి వెళ్లారు. రాత్రి 11 గంటల వరకు స్నేహితులతో ఉల్లాసంగా గడిపాడు. ఉదయం ఐదున్నర గంటలకు స్నేహితులు హాస్టల్ బయట చూడడంతో నేరేడుచెట్టుకు ఉరి వేసుకొని కనిపించాడు. ఈ విషయం వెంటనే హాస్టల్ వార్డును బ్రహ్మానందరెడ్డికి ఫోన్ల ద్వారా విద్యార్థులు సమాచారం అందించారు. వెంటనే హాస్టల్‌కు చేరుకొని మృతి చెందిన నర్సింహులను ఆఫీస్ రూమ్‌కు తరలించి, విషయాన్ని మృతుడి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న తల్లిదండ్రులు రాత్రి బాగున్నావ్, ఇలా ఎలా జరిగింది? మా కొడుకు చనిపోయేంత పిరికివాడు కాదు, ఎవరో చంపేశారని ఆరోపిస్తూ రోదించారు. విద్యార్థి మృతి విషయం తెలుసుకున్న అధికారులు డిడి సరస్వతి, డిఐఓ శంషుద్దీన్ శోభారాణి తదితరులు అక్కడికి చేరుకున్నారు. విద్యార్థి సంఘాల నాయకులు అక్కడికి చేరుకొని అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థి మరణించాడని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపోతుల నాగరాజు అక్కడికి చేరుకొని ద్యార్థి చావుకు కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించి విద్యార్థులు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని టౌన్ సిఐని కోరారు. టూ టౌన్ సిఐ కేసు నమోదు చేసుకొని నర్సింహులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎపిఈఎపిసెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

విజయవాడ, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎపిఇఎపి సెట్ దరఖాస్తుల సమర్పణకు గడువు తేదీని పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ఎన్.మోహన్‌రావు వెల్లడించారు. ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో 17వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అపరాధ రుసుము రూ.వెయ్యితో మార్చి 21, రూ.2 వేలతో మార్చి 25, రూ.4 వేలతో మార్చి 30, రూ.10 వేలతో ఏప్రిల్ 3 వరకు అవకాశం కల్పించారు. దరఖాస్తుల తప్పుల సవరణకు ఏప్రిల్ 4-6 వరకు అవకాశం కల్పించారు. పరీక్షల నిర్వహణ తేదీల్లో ఎలాంటి మార్పులు ఉండబోవు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు మే 12 నుంచి 15 వకు, 18న నిర్వహిస్తారు. వ్యవసాయ, ఫార్మసీ పరీక్షలు మే 19, 20 తేదీల్లో ఉంటాయి. ప్రాథమిక 'కీ' మే 23న విడుదల చేసి, 25 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఫలితాలు జూన్ 1న ప్రకటిస్తారు.




## ఆంధ్రప్రదేశ్-తమిళనాడు సరిహద్దులో మత్స్యకారుల సమస్యల పరిష్కారం

### - సమన్వయంతో సేవలంటున్న తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్-తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో మత్స్యకారులకు ఎదురవుతున్న అంతర్‌రాష్ట్ర సమస్యల శాశ్వత పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ తెలిపారు. ఇరు రాష్ట్రాల జిల్లాలలో సరిహద్దు ప్రాంతాలపై స్పష్టత లేకపోవడం వల్ల మత్స్యకారుల మధ్య అపోహలు, ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. గతంలో చోటుచేసుకున్న సంఘటనలను సమీక్షించి, భవిష్యత్తులో అలాంటి పరిణామాలు పునరావృతం కాకుండా సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పులికాట్ సరస్సు పరిధిలో జీవనోపాధి కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు ఇటీవలి కాలంలో ఎదుర్కొంటున్న వివాదాలు, సరిహద్దు సమస్యలు, భద్రతా అంశాలు వంటి విషయాలపై చర్చించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, డిఆర్ఓ జి.నరసింహులుతో కలసి తిరువళ్లూరు జిల్లా కలెక్టర్ ప్రతాప్, ఎస్పీ వివేకానంద శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. సరిహద్దు ప్రాంతాల్లో ఇరు రాష్ట్రాలకు సంబంధిత అధికారులందరూ సమన్వయం చేసుకుని అవసరమైతే సంయుక్త పహారా, హాట్‌లైన్ సమన్వయం, తక్షణ సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం వంటి విషయాలపై చర్చించారు. త్వరలో అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేపడతామని తెలిపారు. తమిళనాడు వైపు మత్స్యకారులు, సబ్‌డివిజనల్ అధికారుల నుండి కొద్దిమంది ప్రతినిధుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. గుమ్మిడిపూడి తాసీల్దార్ కార్యాలయం వద్ద సరిహద్దు సమస్యల పై రానున్న శుక్రవారం సమావేశం నిర్వహించనున్నామని తెలిపారు.

ఇరు రాష్ట్రాల నుంచి మత్స్యకార సంఘాల ప్రతినిధులు, రెవెన్యూ, పోలీస్, ఫిషరీస్ అధికారులు పాల్గొనాలని తెలిపారు. సమస్య ఉన్న గ్రామాలైన చిన్న మంగడ, పెద్ద మంగడ, పుదుకుప్పం, కీర పాక్కం ఈ గ్రామాల నుంచి ఇద్దరు ముగ్గురు ముఖ్య ప్రతినిధులను తీసుకురావాలని చర్చించారు. చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, సంబంధిత శాఖల అధికారులను కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఏవైనా సమస్యలు లేదా అవరోధాలు ఏర్పడితే, సంబంధిత శాఖలతో సంప్రదించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు సూళ్లూరుపేట ఆర్‌డిఓ దేవేందర్ రెడ్డి, సూళ్లూరుపేట, గుమ్మిడిపూడి డిఎస్పీలు, సూళ్లూరుపేట డిఎఫ్ఓ, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.




# పేదల ఆరోగ్య సంరక్షణకు సీఎం సహాయనిధి నుంచి విరివిగా ఆర్ధికసాయం

విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో 21 మందికి చెక్కులు అందజేసిన ఎం.పి. ఎం.శ్రీభరత్ -ఒకేరోజు గణనీయంగా రూ. 22 లక్షల 81వేల 516 చెక్కుల పంపిణీతో లబ్ధిదారుల్లో ఆనందం - ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకోవాలని ఎం.పి శ్రీభరత్ విజ్ఞప్తి






వీఎంఆర్డీఎ కార్యాలయంలో సోమవారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ అనుసంధాన రహదారులపై విశాఖ పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ అధికారులతో సమీక్షా సమావేశం దృశ్యం. (విశాఖపట్నం- ప్రభాతవార్త)

# వీఎంఆర్డీఏ పనుల పురోగతిపై చైర్మన్, మెట్రోపాలిటన్ కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం - ప్రభాతవార్త

వీఎంఆర్డీఎ చేపడుతున్న పనుల ప్రగతిపై సోమవారం సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ ఇరువురు డివిజన్ల వారిగా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఇప్పటికే పూర్తయిన లేఅవుట్లు స్థలాలను ఆక్షన్ ద్వారా విక్రయించి సంస్థకు ఆర్ధిక పరిపుష్టి చేకూరేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఇంజనీర్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని, అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని, నిర్దేశించిన కాలపరిమితిలోగా పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను కలసికట్టుగా చేరుకొని పురోగతిని సాధిద్దామన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ బృహత్ 8వ పేజీలో



# డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 43 ఫిర్యాదులు

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి



విశాఖపట్నం - ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి 43 ఫిర్యాదులు వచ్చినట్లు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమంలో 45 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా విద్యుత్ సరఫరా కూ సంబందించి లో-వోల్టేజ్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, రూఫ్ టాప్ సోలార్, విద్యుత్ లైన్ల మార్పు, విద్యుత్ బిల్లులు, విద్యుత్ స్తంభాల మధ్య వైర్లు వేలాడుతుండడం, సిబ్బంది కొరత, తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు 9493681912 కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, ఎస్.హరిబాబు, సీజీఎంలు వి.విజయలలిత, ఎల్.దైవప్రసాద్, జీఎం ఎం.ఝాన్సీ, వి.వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన యార్లగడ్డ



అమరావతి, మార్చి 2, ప్రభాతవార్త

మాజీ పార్లమెంట్ సభ్యుడు, విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షుడు ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అమరావతిలోని రాజ్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మీ ప్రసాద్ లోక్ నాయక్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న విస్తృత కార్యక్రమాల గురించి గవర్నర్ గారికి వివరించారు. ముఖ్యంగా సాహిత్య ప్రోత్సాహం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, మరియు దేశవ్యాప్తంగా అర్థవంతమైన సామాజిక ఉద్యమాలకు మద్దతు వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. జాతీయ సమైక్యతకు మరియు భాషా సౌహార్దతకు తోడ్పడుతున్న రచయితలు, పండితులు, సాంస్కృతిక రాయబారులను ప్రోత్సహించడంలో ఫౌండేషన్ నిరంతర కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. తెలుగు భాషాభివృద్ధికి గవర్నర్ గారు అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రొఫెసర్ లక్ష్మీ ప్రసాద్ అభినందించారు. ముఖ్యంగా అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా తెలుగు సాహిత్యం మరియు సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పెరిగిందని ఆయన ప్రశంసించారు.

# పీజీఆర్ఎస్ వేదికగా అందే వినతులను సత్వరం పరిష్కారించాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




# జనసేన పార్టీ సభ్యత్వం స్వీకరించిన విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ




# పీవీ సింధూ క్షేమ సమాచారం.. అడిగి తెలుసుకున్న గణబాబు

## ఏపీ తరఫున పూర్తి సహాయం ఉంటుందని హామీ

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త




పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత స్టార్ బ్యాడ్మింటన్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు క్షేమ సమాచారాన్ని ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సోమవారం అడిగి తెలుసుకున్నారు. సింధూతో పాటు ఆమె బృందం దుబాయ్ లో చిక్కుకుపోయిన విషయాన్ని తెలుసుకున్న గణబాబు వెంటనే ఆమె తండ్రి పీవీ రమణకు ఫోన్ చేసి మాట్లాడారు. జాతికే గర్వకారణమైన సింధు భద్రత విషయంలో ఏపీ ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయం కావాలన్నా తాము సిద్ధంగా ఉన్నామని, ఆమె క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా గణబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ కుమార్తె భద్రత పట్ల చొరవ తీసుకుని, ఫోన్ చేసినందుకు ఎమ్మెల్యే గణబాబుకు సింధూ తండ్రి పీవీ రమణ కృతజ్ఞతలు తెలియజేశారు.



# అంగరంగ వైభవంగా స్వామివారి తోట ఉత్సవం

## తరలివచ్చిన భక్తులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక క్షేత్రంలో శ్రీవారి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం కల్యాణ వేంకటేశ్వరుడి తోటోత్సవం నేత్రపర్వంగా సాగింది. రాజాధిరాజ వాహనంపై ఉభయదేవేరులతో కూడిన కల్యాణ వేంకటేశ్వరుడి ఉత్సవమూర్తులను అలంకరించి సీహెచ్ఎల్ పురం గ్రామానికి సమీపంలో వున్న తోట వద్దకు స్వామివారిని తీసుకెళ్లారు. అక్కడ రాతిమండపంలో స్వామివారికి ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు చేసి హారతులిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు ।అందజేశారు. అనంతరం మాఢవీధుల్లో శ్రీవారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ఆర్సెలర్‌మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్రాజెక్ట్ భూమి పూజకు వేగవంతమైన ఏర్పాట్లు




# చెత్త ఏరుకునే కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచాలి

విశాఖపట్నం- ప్రభాతవార్త

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో చెత్త ఏరుకునే కార్మికుల జీవనోపాధి, గౌరవాన్ని మెరుగుపరచాలనే ఉన్నత లక్ష్యంతో ఒక ప్రతిష్ఠాత్మక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 48 మంది వ్యర్థాల సేకరణ కార్మికులకు వారి దైనందిన అవసరాలకు ఉపయోగపడే అల్యూమినియం వంటపాత్రలు, అవసరమైన ప్లాస్టిక్ సామగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఇది కేవలం సహాయ కార్యక్రమం మాత్రమే కాకుండా, వారి శ్రమకు గుర్తింపుగా గౌరవప్రదమైన జీవనం వైపు ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ స్వయంగా కార్మికుల చేతుల మీదుగా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో అత్యంత కష్టపడి పనిచేసే వ్యర్థాల సేకరణ కార్మికుల సేవలు అమూల్యమైనవని, నగర పరిశుభ్రతలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ చేస్తున్న సేవలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో 8వ పేజీలో



## డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన పద్మనాభం ఎమ్మార్వోకి ఘన సత్కారం



పద్మనాభం, మార్చి 2,ప్రభాతవార్త

డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన పద్మనాభం తహశీల్దారు కె.ఆనందరావును సోమవారం రాత్రి మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రజాప్రతి నిధులు, నాయకులు, రెవిన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఆనందరావు పద్మనాభం మండలంలో పదిహేడు నెలలు తాహశీల్దారుగా పనిచేసి, ఎంఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటుకి స్థల సేకరణలో కీలక పాత్ర వహించారని ఎంపీపీ రాంబాబు అన్నారు. అలాగే ప్రజల మన్ననలను పొందారు. అలాగే గ్రామాలలో భూసమస్యలపై రెవిన్యూ గ్రామ సభలను నిర్వహించి సమస్యలను పరిష్కరించారని ఎర్రిబాబు అన్నారు. అనంతరం ఆనందరావును ఎంపీపీ రాంబాబు, నాయకులు రమణ, దాము,లీలావతి, నందీష్,నందిని ప్రసాదు,ఎర్రిబాబు, కోన శ్రీను,సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆరిలోవ, మార్చి 2, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు సెక్టర్ 4, దుర్గాబజార్ వద్ద కేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు జన్మదినం సందర్భంగా సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా పార్టీ యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర పాల్గొన్నారు. అనంతరం వార్డు నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి సన్యాసిరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్,జనరల్ మెడిసిన్, కళ్ళకు, ఊపిరితిత్తులకు, వినికిడికి, దంత సంబంధిత వ్యాధులకు అనుభవజ్ఞులైన డాక్టర్ల ద్వారా పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ తర్వాత ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది రోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, విశాఖ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పొత్రకండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, వార్డు ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుదుమూరు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ పీజీఆర్ఎస్‌కు 120 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతి సోమ వారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి సోమవారం విశేష స్పందన లభించింది. మొత్తం 120 మంది ఫిర్యాదు దారులు హాజరై తమ సమస్యలను నగర పోలీసు కమిషనర్‌కు నేరుగా తెలియజేశారు. నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చి తన కార్యాలయం నుంచి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నగరంలోని సబ్-డివిజన్ ఏసీపీలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులు సమర్పించిన నివేదికలను కమిషనర్ పరిశీలించి, పలువురితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి, ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. పిజిఆర్ఎస్ కు వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య గొడవలు, భూ వివాదాలు, మోసపూరిత వ్యవహారాలు, సివిల్ కేసులకు సంబంధించిన అంశాలు ప్రధానంగా ఉన్నాయి.ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ పీజీఆర్ఎస్‌కు 120 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి సోమవారం విశేష స్పందన లభించింది. మొత్తం 120 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను నగర పోలీసు కమిషనర్ కు నేరుగా తెలియజేశారు. నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చి తన కార్యాలయం నుంచి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నగరంలోని సబ్-డివిజన్ ఏసీపీలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుదారులు సమర్పించిన నివేదికలను కమిషనర్ పరిశీలించి, పలువురితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి, ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. పిజిఆర్ఎస్ కు వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య గొడవలు, భూ వివాదాలు, మోసపూరిత వ్యవహారాలు, సివిల్ కేసులకు సంబంధించిన అంశాలు ప్రధానంగా ఉన్నాయి.ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో సోమవారం మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా "మహిళల భద్రత", "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. చిన్నారుల్లో మహిళల రక్షణపై చైతన్యం కల్పించడం, మంచి స్పర్శ– చెడు స్పర్శపై స్పష్టమైన అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పోలీసులు తెలిపారు.పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, ఉమెన్ సబ్ఇన్స్పెక్టర్ పి. లక్ష్మి పోలీస్ శాఖ తరఫున కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, వ్యక్తిగత భద్రత జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి వివరించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రతిబింబించడం విశేషంగా నిలిచింది.మహిళల రక్షణకు పెందుర్తి పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని అధికారులు పేర్కొన్నారు.

## పీజీఆర్ఎస్ వేదికగా అందే వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

### ..సాధారణ పీజీఆర్ఎస్‌కు 224, రెవెన్యూ క్లినిక్‌కు 61 వినతులు

విశాఖపట్నం, మార్చి 02 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ఒక సమర్థ వేదికగా నిలవాలని, ఆ వేదిక ద్వారా అందే ప్రతి వినతిని సత్వరంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజా వినతులను అత్యంత బాధ్యతతో స్వీకరించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ హెచ్ఓడీ తన శాఖకు సంబంధించిన వినతులపై వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని, పెండింగ్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ వివాదాలు, పెన్షన్, రేషన్ కార్డు, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యంగా తీసుకుని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమస్యలను సమగ్రంగా విని సరైన పరిష్కారం చూపడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.

### సాధారణ పీజీఆర్ఎస్‌కు 224, రెవెన్యూ క్లినిక్ కు 61 వినతులు

సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన సాధారణ పీజీఆర్ఎస్ కు ప్రజల నుంచి 224 వినతులు రాగా వాటిలో జీవీఎంసీకి చెందినవి 88, పోలీస్ శాఖకు సంబంధించి 19, ఇతర శాఖలకు సంబంధించి 117 ఉన్నాయి. ఇదిలా ఉండగా వీసీ హాలులో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కు 61 వినతులు అందాయి. రెండు కార్యక్రమాలకు కలిపి మొత్తం 285 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, ఏడీసీ సత్యవేణి, విశాఖపట్నం, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాథూర్, ఆయా మండల తహశీల్దార్లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులకు హాజరై అందిన వినతులపై తక్షణ చర్యలు ప్రారంభించారు.

## 8న జిల్లా స్థాయి మాస్టర్స్ టెన్నిస్, బ్యాడ్మింటన్ పోటీలు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ , చైర్మన్ ఉత్తర్వుల ప్రకారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యం లో మాస్టర్స్ క్రీడాకారుల కోసం జిల్లా స్థాయి టెన్నిస్, బ్యాడ్మింటన్ పోటీలు ఈ నెల 8వ తేదీ ఉదయం 8 గంటలకు నిర్వహించ నున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి జూన్ గ్యాలియట్ తెలిపారు.టెన్నిస్ (40 ఏళ్ల పైబడిన వారు) విభాగంలో పురుషుల ఏకలవ్య (సింగిల్స్), ద్వంద్వ (డబుల్స్), మహిళల ఏకలవ్య మరియు మిక్స్‌డ్ ద్వంద్వ జట్ల పోటీలు పాండురంగపురంలోని ఆఫీసర్స్ క్లబ్ వేదికగా జరుగనున్నాయి.బ్యాడ్మింటన్ (35 ఏళ్ల పైబడిన పురుషులు, మహిళలు) విభాగంలో పురుషుల ఏకలవ్య, ద్వంద్వ, మహిళల ఏకలవ్య, మిక్స్‌డ్ ద్వంద్వ జట్ల పోటీలు గోపాలపట్నం జెడ్‌పి హైస్కూల్ పక్కనున్న జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో నిర్వహించబడనున్నాయి. అలాగే 40 ఏళ్ల పైబడిన పురుషుల ఏకలవ్య, ద్వంద్వ విభాగాలు కూడా నిర్వహించబడతాయి.జిల్లా స్థాయి టెన్నిస్ పోటీలలో ఎంపికైన పురుషులు, మహిళలు ఈ నెల 22, 23 తేదీలలో విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడతారు. అదేవిధంగా జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో ఎంపికైన వారు ఈ నెల 14, 15 తేదీలలో డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారు.పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వెబ్‌సైట్‌లో తమ ఆధార్ కార్డు ద్వారా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు. నమోదు చేసుకున్నవారికే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత ఉంటుంది. నమోదు కోసం అవసరమైన పత్రాలు ఆధార్ ప్రతులు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు ఉండాలని తెలిపారు..క్రీడలకు సంబంధించి మరిన్ని వివరాల కోసం టెన్నిస్ కోచ్ ఎం. అచ్యుత్ కుమార్ (మొబైల్: 9441571657), బ్యాడ్మింటన్ కోచ్ ఎం.సంతోష్ కుమార్ (మొబైల్: 8309167670)లను సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా, దూర ప్రాంతాలతో సహా ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ విజ్ఞప్తి చేసింది.

## యువతకు స్ఫూర్తిగా 'వన్ ఇండియా రన్' - విశాఖ చేరుకున్న అథ్లెట్ ఓం సతీజా

విశాఖపట్నం, మార్చి 2 ప్రభాతవార్త



భారతీయ-ఆస్ట్రేలియన్ ఎండ్యూరెన్స్ అథ్లెట్ ఓం సతీజా చేపట్టిన "వన్ ఇండియా రన్" సోమవారం విశాఖపట్నం చేరుకుంది. ఈ సందర్భంగా ఫోర్ పాయింట్స్ బై షెరటాన్ హోటల్ బాంక్వెట్ హాల్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. యువతలో స్ఫూర్తి నింపడం, సమాజ సేవకు ప్రోత్సాహం కల్పించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా 5,000 కిలోమీటర్ల పరుగు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సాగుతున్న ఈ పరుగు ద్వారా భారతదేశ తూర్పు తీరం వెంబడి పరుగెత్తిన తొలి వ్యక్తిగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 32 రోజుల్లో 1,520 కిలోమీటర్లు పూర్తి చేసి రోజుకు సుమారు 50 కిలోమీటర్ల వేగంతో పరుగు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉదయాన్ ఫౌండేషన్ కోసం రూ.60 లక్షల నిధులు సేకరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాలు కుష్టు వ్యాధి ప్రభావిత కుటుంబాల పిల్లల విద్య కోసం ఈ నిధులు వినియోగించబడనున్నాయని తెలిపారు. ఇప్పటికే దాదాపు రూ.20 లక్షలు సేకరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యం, సామాజిక బాధ్యతపై అవగాహన పెరుగుతుందని ఓం సతీజా ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెట్టుబడుల ముసుగులో చంద్రబాబు భూదోపిడీ

### బోగస్ కంపెనీలకు వేల కోట్ల విలువైన భూములు ..విశాఖ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కెకె రాజు ఫైర్



విశాఖపట్నం, మార్చి 2 ప్రభాతవార్త

పెట్టుబడుల ముసుగులో చంద్రబాబు భారీ భూదోపిడీకి పాల్పడుతూ బినామీలకు వేల కోట్ల విలువైన ప్రభుత్వ సంపదను ధారాదత్తం చేస్తున్నాడని విశాఖ జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు కెకె రాజు ధ్వజమెత్తారు. సోమవారం జిల్లా వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఇన్నాళ్లూ ఎకరం 99 పైసలకే కేటాయిస్తూ వచ్చిన చంద్రబాబు, ఇప్పుడు ఏకంగా రూ.150 కోట్లు విలువ చేసే 30 ఎకరాల భూమిని 99 పైసలకే ఏఎస్ఐపీ అనే కంపెనీకి కట్టబెట్టారని ఆరోపించారు. రూ.30 కోట్ల క్యాపిటల్ లేని ఆ కంపెనీ రూ.2,387 కోట్ల పెట్టుబడి ఎలా పెడు తుందని.. 1000 మందికి ఎలా ఉద్యోగాలు ఇస్తుందని నిలదీశారు. మరోవైపు 99 పైసలకే భూములిచ్చిన సత్వా, ఉర్సా, కపిల్, రహేజా వంటి కంపెనీలు ఇప్పటివరకు పనులు కూడా ప్రారంభించలేదని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉంటే భూములు వేలం వేయాలి అని చెప్పారు. విశాఖ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇలా 99 పైసలకే వేల కోట్ల విలువైన భూములు అప్పగించకుండా, ఆ భూములకు బహిరంగ వేలం నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. అప్పుడు నిజమైన కంపెనీలే ముందుకు వస్తాయి అని అలాగే భారీ పెట్టుబడులతో వీలైనంత త్వరగా కార్యకలాపాలు మొదలుపెడతాయి ఆయన అభిప్రాయపడ్డారు. తద్వారా విశాఖ నగరం మరింత అభివృద్ధి చెందడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగావ కాశాలు కూడా పెరుగుతాయి అని చెప్పారు. అలా కాకుండా ఇలా పప్పు బెల్లాలకు వేల కోట్ల విలువైన భూములు ఊరూ, పేరూ లేని కంపెనీలకు కట్టబెడితే ఇటు విశాఖ నగరానికి కానీ, అటు ప్రజలకు కానీ, ఒక్కటంటే ఒక్క మేలు జరగదు. చంద్రబాబు అడ్డగోలు భూదోపిడీకి వ్యతిరేకంగా మా పార్టీ ప్రజలతో కలిసి పోరాతుందని అన్నారు.

## నరవ ఎస్టిపిని అకస్మిక తనిఖీ చేసిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త



జీవీఎంసీ పరిధి పెందుర్తి జోన్‌లో గల నరవ మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం అకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా కమిషనర్ ముందుగా స్కాడర్ రూమ్ నుంచి మురుగునీరు శుద్ధి చేయు విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. తదుపరి సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ అంతా కలియతిరిగి పరిశీలించి అక్కడ జరుగుతున్న మురుగు నీటి శుద్ధి చేసే విధానాన్ని స్వయంగా కంప్యూటర్ ద్వారా తిలకించి కొన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఎన్ని యంత్రాల ద్వారా నీటిని శుద్ధి చేస్తున్నారని అధికారులను ఆరా తీయగా కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్ కమిషనర్‌కు వివరాలను తెలిపారు. మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని మొక్కలతో అందంగా తీర్చిదిద్దాలని, త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించే అవకాశం ఉన్నందున పలు పనుల పై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ఆయా పనులను నిర్ణీత కాలంలో చేపట్టి పూర్తి చేసేందుకు గాను పలు స్థలం కేటాయింపు సమస్యల నిమిత్తమై రైల్వే అధికారులకు లేఖ వ్రాయాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్వాహకులు పలువురు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మనవరాలు ఇంటి చిరునామా తెలియక అయోమయం

### - పోలీసుల చొరవతో కుటుంబానికి చేరిన వృద్ధురాలు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విజయనగరం జిల్లా అమటం రావివలస ప్రాంతానికి చెందిన బల్లంకి దుర్గమ్మ (85) సోమవారం ఉదయం తన మనవరాలు ఇంటికి వెళ్తానని విశాఖపట్నానికి చేరుకుని కొంతసేపు అయోమయంలో పడిన ఘటన చోటుచేసుకుంది. విజయనగరం నుంచి బయలుదేరిన ఆమె విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్‌కు చేరుకుంది. అయితే మనవరాలు ఇంటి పూర్తి చిరునామా తెలియక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో డాబాగార్డెన్స్ ప్రాంతానికి వెళ్లిన వృద్ధురాలు అక్కడే నిలిచిపోయారు. ఆమె పరిస్థితిని గమనించిన స్థానికులు వివరాలు ఆరా తీయగా, విజయనగరం జిల్లా అమటం రావివలసకు చెందినవారిగా తెలిసింది. వెంటనే 112కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు నేతృత్వంలో కానిస్టేబుల్ వై.శివకుమార్ అక్కడికి చేరుకుని వృద్ధురాలిని భరోసా కల్పించారు.తదుపరి ఆమె కుటుంబ సభ్యులను సంప్రదించి సురక్షితంగా వారికి అప్పగించారు. పోలీసుల సమయస్ఫూర్తి, చొరవతో వృద్ధురాలు సురక్షితంగా కుటుంబానికి చేరడంతో ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎంసిఏ జంక్షన్‌లో టూరిస్ట్ పోలీస్ 'సబ్ కంట్రోల్ రూమ్' ప్రారంభం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



బీచ్ రోడ్డులోని వైఎంసిఏ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలీస్ స్టేషన్ 'సబ్ కంట్రోల్ రూమ్'ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. నగర డీసీపీ-1 వి.ఎన్. మణికంఠ లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఆయన మాట్లాడుతూ, బీచ్ రోడ్డుకు వచ్చే దేశీయ, విదేశీ పర్యాటకులకు తక్షణ సహాయం అందించడం, తీరప్రాంతంలో నిరంతర నిఘా ఉంచడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు.పర్యాటక ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఈ సబ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సందర్శకులకు అవసరమైన మార్గదర్శక సమాచారం, భద్రతా సూచనలు అందించడంతో పాటు అనుమానాస్పద కదలికలపై పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈస్ట్ ఏసీపీ లక్ష్మణ్ మూర్తి, త్రీ టౌన్ సీఐ పైడయ్య, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అశ్రద్ధ వహించొద్దు

### క్లాప్ వాహనాలపై విజిల్స్ సౌండ్ తప్పనిసరిగా అమర్చాలి-జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అశ్రద్ధ వహించకుండా రోడ్లు, కాలువలు, ఫుట్పాత్‌లు నిత్యం పరిశుభ్రంగా తీర్చి దిద్దేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రతి ఇంటి నుండి వ్యర్థాల సేకరణకు వచ్చే క్లాప్ వాహనాల రాకపోకలను గమనించేందుకు ప్రజల అవగాహన కొరకు క్లాప్ వాహనాలకు విజిల్స్ సౌండ్ సిస్టమ్ తప్పనిసరిగా అమర్చి అమలు చేయాలని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నార్త్ జోన్ 42వ వార్డు పరిధిలోని రైల్వే న్యూ కాలనీ, తాటిచెట్లపాలెం తదితర ప్రాంతాలలో పర్యటించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకుండా ఎప్పటి చెత్తను అప్పుడే తొలగించే చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య అధికార్లను ఆదేశించారు. తాటిచెట్లపాలెం, న్యూ కాలనీ తదితర ప్రాంతాల్లో ఫుట్పాత్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండడం గమనించి, ఫుట్ పాత్‌పై ఆక్రమణలు తొలగిస్తున్నప్పటికీ మరల యధా స్థితిలో ఆక్రమణలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని సౌత్, నార్త్ జోనల్ కమిషనర్లను కమీషనర్ వాకిటాకీ ద్వారా ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరిస్తున్న క్లాప్ వాహనాలపై విజిల్ సౌండ్ లేనందున ప్రజలకు చెత్త తీసుకెళ్లే వాహనం వచ్చిందని ఎలా తెలుస్తుందని, ప్రజలు క్లాప్ వాహనాలను గమనించేందుకు తప్పనిసరిగా ప్రతి క్లాప్ వాహనానికి విజిల్స్ సౌండ్స్ సిస్టమ్ అమర్చి వినియోగించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.ఇఎన్ వి నరేష్ కుమార్‌ను వాకిటాకీ ద్వారా ఆదేశిస్తూ పారిశుద్ధ్య నిర్వహణపై పలు సూచనలు చేశారు. వార్డు శానిటేషన్ కార్యదర్శులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## ఆంధ్రా యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ మత వైషమ్యాలపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం, మార్చి 2 ప్రభాతవార్త



ఎయులో ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలి విద్యార్థి యువజన, మహిళ, కార్మిక, దళిత సంఘాల డిమాండ్ డిమాండ్ చేశాయి. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు బి.పద్మ అధ్యక్షత వహించారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను ఆరికట్టే చర్చలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే తీసుకోవాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. విద్యార్థుల మధ్య మత వైషమ్యాలు ప్రేరేపించి, విద్వేషాలను రెచ్చగొట్టే ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలకు చోటివ్వకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎయులో మత విద్వేషాలతో ప్రశాంతతను దెబ్బతీసి, విద్యార్థులు, ఆచార్యులు, సిబ్బందిపై దాడికి పాల్పడిన ఆర్ఎస్ఎస్. బిజెపి అనుబంధ సంఘాల కార్యకర్తలను అరెస్టు చేయాలని కోరారు. ఏయు పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని ఎయులో ప్రశాంతత, లౌకిక విలువలు, మత సామరస్యాన్ని కాపాడాలన్నారు. ఎయులో మత వైషమ్యాలు సృష్టించి, రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్ర పన్నుతున్నాయని అన్నారు. రాష్ట్ర బయట నుంచి ఎయులోకి ప్రవేశించిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు, ఎయు విద్యార్థులకు జరిగిన వివాదానికి రాజకీయ రంగు పులుముతున్నారని అన్నారు. సోషల్ మీడియాలో ఏ యు అమ్మాయిలపై అసభ్యకరమైన ఫొటోలు, వీడియోలు ట్రోల్ చేసిన ఆర్ఎస్ఎస్ మూకలపై కేసులు నమోదు చేయాలని తెలియజేశారు. విద్యార్థుల్లో కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారికి ప్రవేశం లేకుండా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు. యూనివర్సిటీలో సెక్షన్ 30ను ఉల్లంఘించి విద్యార్థి, కార్మిక, దళిత సంఘాల జెండాలను ధ్వంసం చేసిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్న పోలీసులు, విసి చర్యలను నిరశించారు. దాడిచేసిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్‌ను పరోక్షంగా ప్రోత్సహించేలా పోలీసు, విసి చర్యలు ఉన్నాయని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్, ఏఐటీయూసీ పి.రమణ, మన్మధ రావు, ఐ ఎఫ్ టి యు - తిరుపతిరావు, ఏపీ ఎఫ్ టి యు దేవా, సి ఎఫ్ టి యు ఐ- లక్ష్మి, ఐద్వా సత్యవతి, వి.ప్రభావతి, ఆర్. విమల, బి. భారతి, కె. కుమారి - బేగం, వనజాక్షి ఎస్ఎఫ్ఐ -వెంకటరమణ, ఏఐఎస్ఎఫ్ - నాగరాజు, దిశా- అవినాష్, డివైఎఫ్ఐ- యు ఎస్ ఎన్ రాజు, పిఎన్ఎమ్- చంటి, డిహెచ్ పి ఎస్ రాంబాబు, కెవిపిఎస్ - వై. రాజు సిఐటియు నాయకులు కె ఎం శ్రీనివాస్,జగన్, పి వెంకట్రావు, వి. కృష్ణారావు, డివైఎఫ్ఐ నాయకులు మహేష్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్లార్ ఫ్లోర్లలో మూడు ఆక్రమణల తొలగింపులు

### సెల్లార్ ఫ్లోర్లను ఆక్రమించిన వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలి:జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త:



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో పలు జోన్ల పరిధిలో ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా వాణిజ్య, వ్యాపార సముదాయాలలో, పలు అపార్ట్మెంట్లలో సెల్లార్/ స్టిల్ట్ ఫ్లోర్ లలో వ్యాపారాలకు వినియోగిస్తున్న మూడు ఆక్రమ ణలను సోమవారం తొలగించడం జరిగిందని, సెల్లార్ ఫ్లోర్లను ఆక్రమించిన వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆపరేషన్ లంగ్స్ 3.0లో భాగంగా వెస్ట్ జోనులో 91వ వార్డులో గోపాలపట్నం వద్ద రామకృష్ణ నగర్‌లో గ్రిల్స్‌తో మూసివేయబడిన సెల్లార్ ఫ్లోర్‌లో గ్రిల్స్‌ను తొలగించడం, సెల్లార్ ఫ్లోర్‌లో వున్న టివిఎస్ షో రూమ్ సర్వీస్ సెంటర్ తొలగించడం, నేతాజీ స్ట్రీట్ లో సెల్లార్ ఫ్లోర్‌లో వున్న స్టాఫ్ లాకర్స్ ను, టైలరింగ్ ఎక్విప్మెంట్ తొలగించడం జరిగిందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా జోనుల సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామంతో కదిలిన అనంతపద్మనాభస్వామి రథచక్రాలు

పద్మనాభం, మార్చి 2, ప్రభాతవార్త



పద్మనాభం దివ్యక్షేత్రంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న అనంతుని కళ్యాణ మహోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి అనంతపద్మనాభస్వామి రథోత్సవంను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గోవిందుని నామంతో అనంతుని రథచక్రాలు కదిలాయి. అయితే ముందుగా శ్రీదేవి, భూదేవి సమేతుడైన అనంత పద్మనాభస్వామిని పూలమాలు, మామిడి తౌరణాలతో అలంకరించిన రథంపై



వేంచేయించారు.అలాగే అర్చకులు విశేష పూజలు చేసారు.అనంతరం పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయ ప్రకారం రథానికి కృష్ణాపురం పలు కుటుంబాల వారు పూజలు చేసిన అనంతరం రథచక్రాలు కదిలాయి. ఈ రథంను గ్రామ పురవీధుల గుండా ఊరేగించి అర్ధరాత్రికి కుంతీమాధవస్వామి ఆలయ వద్దకు చేరుకుంది. రథంపై ఉన్న స్వామివారు భక్తులకు దివ్య ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు రమణ, ఎంపీటీసీ లక్ష్మి,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న రెండు బైకులు ..ఒకరి మృతి

ఆరిలోవ, మార్చి 2, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్న సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం .. హెల్త్ సిటీ బి ఆర్ టి ఎస్ రోడ్డు నారాయణ మెడిసి హాస్పిటల్ వద్ద ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి స్వల్ప గాయాలతో ఆసుపత్రిలో చేరాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కన్యకా పరమేశ్వరి దేవస్థానం భూమిపై కలెక్టర్ వివరణ ఇవ్వాలి

### వైసీపీ నేతలు డిమాండ్



అనకాపల్లి మార్చి 2 (ప్రభాత వార్త)

అనకాపల్లి కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంబంధించి భూమిని ప్రైవేట్ వ్యక్తులకు చెందే విధంగా అనుమతులు ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ పై వస్తున్న ఆరోపణలు నివృత్తి చేసి కలెక్టర్ వివరణ ఇవ్వాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రింగ్ రోడ్డు వైసిపి కార్యాలయంలో పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ 111 సంవత్సరాల క్రితం ధూళి కామమ్మ అనే దాత కన్యకా పరమేశ్వరి సత్రం పేరిట 15-39/5 సర్వే నెంబర్ గల ఎకరా 11 సెంట్లు భూమిని దానం చేశారు. సదరు భూమిని అప్పట్లో కాండ్రేగుల సూరి అప్పారావు అనే వ్యక్తికి కౌలుకి ఇచ్చినట్లుగా సంబంధిత రికార్డుల పేర్కొన్నారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఆధీనంలో ఉన్న భూములు 22 సి లో ఉండగా ఆ భూమిని 22 ఏ కి ఎలా మార్పు చేశారని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. దేవదాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు కూటమి నాయకుల తో కలిసి 100 కోట్లు విలువైన అనకాపల్లి పట్టణ నడిబడ్డలో ఉన్న భూమిని ఆగమేఘాల మీద ఒక ప్రైవేటు కౌలు రైతు పేరు మీద మార్పు చేసుకునేందుకు ప్రొసీడింగ్ ఉత్తర్వులు రెవెన్యూ అధికారులు ఇవ్వడం పట్ల అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ వీఆర్వో దగ్గర నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఈ భూమి వ్యవహారంలో కీలకపాత్ర పోషించారని దీనిపై జిల్లా కలెక్టర్ పూర్తి వివరణ ఇవ్వాలని లేనిపక్షంలో సిబిఐ విచారణ చేపట్టాలని, లేకపోతే వైసీపీ తరుపున దేవస్థానం భూమిని కాపాడడానికి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు. మూడో తేదీన ఇది సంబంధించి భూమిని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు బూడి ముత్యాల నాయుడు, కరణం ధర్మశ్రీ సందర్శించి అక్కడ తమ వానిని తెలియజేయునన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న వైసిపి నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.వైసిపి నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, కే యం నాయుడు, కొణతాల మురళీకృష్ణ, బొడ్డేటి శివ, జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 8న అనకాపల్లిలో మహిళా దినోత్సవ వేడుకలు

అనకాపల్లి మార్చి 2 (ప్రభాతవార్త)



అనకాపల్లి జిల్లా గవర మహిళ సంక్షేమ సంఘం(రి) వారి ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనకాపల్లి, గవర పాలెం, పార్కు సెంటర్ వద్ద గల మళ్ల జగన్నాధం కళ్యాణమండపంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా గవర మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు కాండ్రేగుల అరుణారాణి తెలిపారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముందుగా మహిళా దినోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణా రాణి మాట్లాడుతూ ఈ వేడుకలు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముందుగా అరుదైన గుర్తింపు కలిగిన మహిళలచే గౌరీ అమ్మవారి ప్రతిమకు జ్యోతి ప్రజ్వలన, అనంతరం చిన్నారులచే కూచిపూడి, భరతనాట్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాల తోపాటు వినోదత్మకమైన ఆటలు, పాటల పోటీలు నిర్వహించి వాటిలో గెలిచిన వారికి బహుమతులు అందజేయబడునన్నారు. అలాగే అన్నిరంగాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించే మహిళలకు ప్రత్యేకించి చిరు సత్కారములు ఉంటాయన్నారు. అలాగే. ఈ వేడుకల్లో అన్నికులాల మహిళలు పాల్గొనవచ్చని ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరంలేదన్నారు. అలాగే వేడుకల్లో పాల్గొనే మహిళలు ముందుగా కాండ్రేగుల అరుణారాణి, కాండ్రేగుల కనకమహాలక్ష్మి, బొడ్డేద జయంతి 8464066216) ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తమపేర్లు ముందుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల కనకమహలక్ష్మి, కోశాధికారి బొడ్డేడ జయంతి, బుద్ధ చంద్రవాణి, వేగి మహలక్ష్మి, మద్దాల లావణ్య, బుద్ధ సుజాత, బి. పరదేశదేవి, సి.జ్యోతి, ఎస్.శ్యామల శ్రీవారి సేన అధ్యక్షురాలు దాడి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి చక్రస్నానానికి సర్వం సిద్ధం

నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త



పౌర్ణమి సందర్భంగా శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగే స్వామివారి చక్ర స్నానానికి మండలంలోని రాజయ్యపేట సముద్రతీరం సర్వం సిద్ధం చేశారు. రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పౌర్ణమి స్నానాలకు వేలాది మంది భక్తులు వస్తారనే ఉద్దేశంతో సముద్ర తీరంలో భక్తులకు అన్ని వసతులు కల్పించే విధంగా ఏర్పాట్లు చేశారు.ముందస్తు ముందస్తు ప్రణాళిక ప్రకారం రాజయ్యపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ పిక్కి అప్పలనర్స ఎంపిటిసి పిక్కి సత్తియ్య ఆధ్వర్యంలో కార్యదర్శి కాకర సత్యం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వచ్చే వాహనాలు పార్కింగ్, మహిళలకు దుస్తులు మార్చుకోవడానికి ఐదు చోట్ల సైడ్ వాల్స్ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో చైతన్య ఆదేశాల మేరకు కార్యదర్శి కాకరసత్యం గ్రామంలో అన్ని వీధుల్లో క్లోరినేషన్ చేసి శుభ్రపరిచారు. వారితోపాటు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఇది రైతుల ప్రభుత్వం :"కొప్పిశెట్టి" ..పాస్ పుస్తకాలు పంపిణీ

నక్కపల్లి ,ప్రభాతవార్త



ఇది రైతుల ప్రభుత్వం అని రైతుల కోసం ఈ ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఊహించిన విధంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. మండలంలోని డొంకాడ గ్రామంలో నూతనంగా రైతులకు సిద్ధం చేసిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ఆయన చేతుల మీదుగా రైతులకు అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండలంలోని ఎనిమిది కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న రహదారులను మండల స్థాయి నాయకత్వంతో కలిసి పరిశీలించారు. ఆ పరిశీలన భాగంగా డొంకాడ గ్రామంలో రోడ్లకు శంకుస్థాపన చేశారు. పాయకరావుపేట నియోజకవర్గంలో 20 కోట్లు రహదారులు కేటాయిస్తే ఒక్క నక్కపల్లి మండలానికి 8 కోట్లు అధికంగా నిధులు కేటాయించాలని అన్నారు. రహదారులు మా గ్రామంలో లేవు అనే మాట రాకుండా అనితమ్మ అన్ని గ్రామాల్లో రహదారులు నిర్మిస్తున్నారని వెంకటేష్ అన్నారు. అనంతరం డొంకాడలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముద్రతో పాస్ పుస్తకాలను అందజేయడం జరుగుతుందని, ఏ వ్యక్తులు ఫోటోలో పెట్టుకొని రైతు భూమికి భరోసా లేకుండా చేయడం కూటమి ప్రభుత్వం లక్ష్యం కాదని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పిఏసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, జిల్లా పార్టీ నాయకులు నానేపల్లి రాఘవులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పలరాజు, మాజీ ఎంపిటిసి మాణిక్యం ,పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## కమ్మేళ్ల శివరామకృష్ణరాజును సత్కరించిన యువకులు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండల తెలుగుదేశం పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా ఎన్నికైన మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన కమ్మేళ శివరామకృష్ణంరాజును గ్రామానికి చెందిన యువకులు ఘనంగా సత్కరించారు. సోమవారం రాత్రి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అయినంపూడి రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణంరాజు మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఇటువంటి గొప్ప అవకాశం కల్పించడం పట్ల మండలంలోని యువకులను చైతన్య వంతులను చేసి టిడిపిని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తో పాటు కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పలరాజు, టిడిపి నాయకులు విజయబాబు రాజు, సుధా బ్రదర్స్, వేంపాడు పాడు గ్రామ టిడిపి నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు.

## పోటీలకు విశేష స్పందన




(నక్కపల్లి, ప్రభాతవార్త)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళల భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ సారధ్యంలో సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం మహిళా ఎస్సై సాహిబా అంజుమ్ నక్కపల్లి బాలికల, కేజీబీవీ పాఠశాలలో మహిళల భద్రతపై విద్యార్థినిలతో ముఖాముఖి గా మాట్లాడారు. అనంతరం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వ్యాచరచన, చిత్రలేఖనం, డిబేట్ వంటి పోటీలను నిర్వహించారు.



అనంతరం మహిళ భద్రత హక్కులు సాధికారతపై మహిళా ఎస్సై సాహిబా అంజుమ్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మి, కేజీబీవీ వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

## 18 సంవత్సరాల నిండిన పిల్లలకు అన్యాయం చేయకండి: సిపిఎం

ఎస్.రాయవరం, ప్రభాతవార్త




ఆర్సిల్ మెటల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం భూములు ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు సంబంధించిన 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు ప్యాకేజీ ఇచ్చే విషయంలో అన్యాయం చేయవద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. అడ్డరోడ్డు ఆర్డీవో కార్యాలయానికి 18 సంవత్సరాల నిండిన నిర్వాసితులకు సంబంధించిన ఆడపిల్లలతో కలిసి ఏఓకి ప్యాకేజీ కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నక్కపల్లి సిపిఐ మండల కార్యదర్శి మనబాల రాజేష్ ఉన్నారు.

## కోతులు సంచారానికి భయపడుతున్న రైతులు

### రైతులపై కోతులు దాడి.. పలువురికి గాయాలు..

(అడ్డురోడ్డు ,ప్రభాతవార్త)



పంట పొలాలను నాశనం చేస్తున్న కోతులు రైతులపై కూడా దాడి చేస్తున్నాయి మండలంలోని వేంపాడు గ్రామంలో ఈ కోతులు కారణం గా రైతులు పొలాల్లోకి వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. గత 20 రోజుల నుంచి రైతులపై కోతులు దాడులు చేస్తూ గాయ పరుస్తున్నాయి. గ్రామంలో 20 రోజుల్లో సుమారు 60 మంది వరకు ఈ కోతి దాడులకు గురై చికిత్స పొందుతున్నారు. ఈ కోతి గాట్లకు వృద్ధులు నానఅవస్థలు పడుతున్నారు. గ్రామానికి చెందిన దేనికొండ సూర్యనారాయణ రాజు, అయినంపూడి గణపతి రాజు, కృష్ణం రాజు, అల్లు పెద్దబ్బాయిలు మాట్లాడుతూ పంట పొలాలు నాశనం చేయడం కాకుండా మమ్మల్ని కూడా గాయపరుస్తున్నాయని, పొలాల్లోకి వెళ్లాలంటే భయపడే పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులు, మండల స్థాయి అధికారులు దృష్టి పెట్టి తక్షణమే ఈ కోతులను ఈ ప్రాంతం నుంచి తరలించాలని కోరారు.

## నేడు భారీ అన్న సమారాధన

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా మంగళవారం పౌర్ణమి దృష్టిలో ఉంచుకొని వేలాదిమంది భక్తులు తరలివస్తారని అంచనాలతో ఉపమాక మేరకు వీధిలో ఉన్న రామాలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం దాతలు సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు, పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## చీకటి నుండి వెలుగులోకి..

### మర్రిబంద గ్రామంలో వీధి దీపాలు..

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మర్రిబంద గ్రామ ప్రజలు...

ఎలమంచిలి ,మార్చి 02, ప్రభాతవార్త:



మండలంలోని లైన్ కొత్తూరు పంచాయతీ పరిధిలోని మర్రిబంద గ్రామంలో గత 23 సంవత్సరంల వీధిలైట్లు లేక చీకటిలోనే గడుపుతున్నారు. ఈ గ్రామం జాతీయ రహదారి అనుకొని ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. ఇది గమనించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ , జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం సోమనాయుడు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి నేషనల్ హైవే అథారిటీ వారితో చర్చించి మర్రిబంధ ప్రాంతంలో వీధి దీపాలు ఏర్పాటు చేయుటకు నేషనల్ హైవే అధికారులు సోమవారం ఆ ప్రాంతానికి వచ్చి వీధి దీపాలను ఏర్పాటు చేశారు. జనసేన జిల్లా అధికార ప్రతినిధి లాలం సోమనాయుడు వీధి దీపాల గురించి 2024 లోనే నేషనల్ హైవే అథారిటీ వారి దృష్టికి తీసుకువెళ్లి ఆపై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తో నేషనల్ హైవే సిబ్బంది దృష్టికి తీసుకు వెళ్లడంతో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. మర్రి బంధ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం సోమనాయుడు కు, నేషనల్ హైవే రాజమండ్రి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి కృష్ణమూర్తి, టీం లీడర్ శ్రీనివాసు, ఇంజనీర్ కె సత్యరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 23 సంవత్సరాలుగా చీకటిలోనే ఉన్నామని ఇప్పటికి వెలుగు వచ్చిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ సమావేశాల్లో జీడి పంటకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి: జీడి రైతులు ఆందోళన

(ఎస్ రాయవరం మార్చి 2 ప్రభాత వార్త)



జీడి పిక్కలకు అసెంబ్లీలో చర్చించి మద్దతు ధర ప్రకటించి కేజీ జీడీ పిక్కలకు 200 రూ.,ఇవ్వాలని ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తుసోమవారం వేమగిరి గ్రామంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమ్ సత్యనారాయణ మాట్లాడుతూ జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి, చెరకు, పత్తి పామ్ ఆయిల్, మిర్చి మొదలగు పంటలకు మద్దతు ధర ప్రకటి స్తుందని కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడం అన్యాయ మన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో జీడీ మద్దతు ధర కోసం చర్చించాలని కోరారు.జీడి పంటకు నిలకడగా ధర ఉండక పోవడంతో జీడి పిక్కల పంట సమయంలో వ్యాపారులు రైతులకు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేసారు. వ్యాపారుల చేతికి జీడి పిక్కలు చేరిన తరువాత ఆమాంతంగా జీడి పప్పు ధర పెరుగు పోతుందని అన్నారు.రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జీడి పిక్కల ధర ప్రభుత్వం నిర్ణయించి అమలు చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని అయన తెలిపారు.ప్రస్తుతం 80 కేజీల జీడి పిక్కల బస్తాకు వ్యాపారులు రూ. 8,000/-మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో జీడి రైతులు వ్యాపారుల చేతిలో దోపిడీకి గురి అవుతున్నారన్నారు. జీడి పంటను మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకొని జీడి రైతులకు న్యాయ మైన ధర చెల్లించి, రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. మన దేశంలో జీడి సాగులో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని. అనకాపల్లి జిల్లాలో 90 వేల ఎకరాల్లో జీడి సాగు చేస్తున్నారనీ వేలాది మంది రైతులు మత్స్య కారులు ధళితులు ఈ పంటపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. 25 వేల మెట్రిక్ టన్నులు జీడి పిక్కలు ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. మెట్ట కొండ, తీర ప్రాంతంలో నీటి వనరులు లేని మెట్ట ప్రాంతంలో జీడి పంట ప్రధాన మైన వాణిజ్య సాగుగా రైతులు పండిస్తున్నారని తెలిపారు. జీడి పంట విస్తరణ, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో.జీడి రైతుల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి మద్దతు ధర ఇచ్చి కోనుగోలు చేయాలని డిమాండ్ చేసారు జీడికి మద్దతు ధర కోసం జిల్లా వ్యాప్తంగా సచివాలయం లో అందోళను చేస్తామని వారు స్పష్టం చేశారు. ,రైతు సేవ కేంద్రాల వద్ద కార్యక్రమం జయప్రదం చేయాలని జీడి పంట రైతులకు పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో రమణ అప్పారావు. రంగా వరలక్ష్మి దేవి. అదికసంఖ్యలో జీడి రైతులు పాల్గొన్నారు.

## మాతృభాషలో ప్రావీణ్యంతోనే ఉన్నత శిఖరాలు

మాకవరపాలెం మార్చి 2 ప్రభాతవార్త:



మాతృభాష తెలుగులో ప్రావీణ్య సంపాదించి, పట్టుదలతో ముందుకు సాగితే ఐఏఎస్,ఐపిఎస్ సాధించడం సాధ్యమని కిల్లాడి సత్యనారాయణ (ఐపీఎస్,మాజీ డి.ఐ.జి ఉత్తరప్రదేశ్) అన్నారు. మేరకు సోమవారం మండలంలోని బూరుగు పాలెం మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో అకుంటిత దీక్షతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించడం అసాధ్యం కాదన్నారు. నర్సీపట్నం ప్రాంత వాసిగా విద్యార్థులలో చైతన్యం తీసుకురావాలన్నదే తన సంకల్పం అన్నారు. ప్రతి విద్యార్థి దృఢమైన లక్ష్యంతో చదువుకోవాలన్నారు. లక్ష్యసాధన కోసం పట్టుదల వదలకుండా ముందుకు సాగాలని విద్యార్థులకు హితవు పలికారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా జ్యోతిరావు పూలే ఓబిసి అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ పదవ తరగతి నుంచి ఉన్నత స్థాయి చదువుల చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు మండల,జిల్లా,రాష్ట్ర,స్థాయిలో విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం జరుగు తుందన్నారు. జ్యోతిరావు పూలే ఓబిసి అసోసియేషన్ తరపున ఢిల్లీలో ఉన్నత చదువులకు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ఎంపిక చేసి ఉచితంగా కోచింగ్ ఇప్పించడం జరుగు తుందన్నారు. నర్సీపట్నం ప్రాంతానికి చెందిన ఐపీఎస్ అధికారి సత్యనారాయణ ప్రోత్సాహంతో మన ప్రాంతంలో ఎంతోమంది నిరుద్యోగ యువకులు వివిధ రంగాలలో ఉద్యోగాలు సాధించినట్లు ఈసందర్భంగా ప్రసాదనాయుడు తెలియజేశారు. మాకవరపాలెం మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులను ప్రోత్సహించాలని గుర్తించిన కిల్లాడి సత్యనారాయణకు ప్రసాద్ నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బూరుగుపాలెం హైస్కూల్లో స్థానిక సర్పంచ్ వబ్బలరెడ్డి వెంకటరమణ కిల్లాడి సత్యనారాయణను సాలువతో సత్కరించారు. ఐపీఎస్ అధికారి సత్యనారాయణ మన ప్రాంతానికి చెందిన వారు కావడం గర్వకారణం అన్నారు. చదువుకున్న యువతీ యువకులను ఈయన ప్రోత్సహిస్తున్న తీరు అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో బూరుగుపాలెం గ్రామ పెద్దలు కేతిరెడ్డి చిరంజీవి, ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షులు నిద్దర శ్రీరామ్మూర్తి, గౌతమి కళాసమితి వ్యవస్థాపకులు పి.రంగరాజు, బూరుగుపాలెం,మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మహాలక్ష్మి, వి.శ్రీనివాస్,ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు కె. సత్యారావు, ఎం.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.




## చెత్త సేకరణకు ట్రాక్టర్లు ప్రారంభం

గొలుగొండ మార్చి 2 ప్రభాతవార్త



మండలంలో ఐదుగురు గ్రామపంచాయతీలకు నూతనంగా మంజూరైన చెత్త సేకరణ ట్రాక్టర్లను ఎంపీపీ గజ్జలకు మణికుమారి ప్రారంభించారు. టిడిపి అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు అప్పల నాయుడు, ఎంపీడీవో ఉలపాల శ్రీనివాసరావు ఐదు పంచాయతీల ట్రాక్టర్లను ఆయా పంచాయతీల కార్యదర్శులకు అప్పగించారు. స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పారిశుధ్యం మెరుగు పరేందుకు ఈట్రాక్టర్లు పనిచేస్తాయని ఎంపీడీవో తెలిపారు. అయితే ట్రాక్టర్లు ఇంజున్ మంజూరై రెండు ఏళ్లకు ఆవస్తున్న అనంతికాలంలో ట్రాక్టర్ తోట్లు మంజూరు కాలేదు. పూర్తిస్థాయిలో తొట్లు మంజూరు రావడంతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈ ట్రాక్టర్లను ప్రారంభించారు. గొలుగొండ,గుండుపాల, కొత్త ఎల్లవరం, పాకలపాడు,ఏటిగైరంపేట పంచాయతీలకు ఈ ట్రాక్టర్లు సేవలు అందించనున్నాయి. ఈ కార్యక్రమంలో గొలుగొండ సర్పంచ్ కసిపెల్లి అప్పారావు, మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, మండల టిడిపి యూత్ ఉపాధ్యక్షుడు గండేపల్లి రాము, టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూపతి లోవరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతిన లోవరాజు, ఏటి గైర్యంపేట సర్పంచ్ బిడిజాన రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమావేశం: ఎంపీడీవో మీనా కుమారి



(ఎస్ రాయవరం మార్చి 2 ప్రభాతవార్త )

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో మీనా కుమారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో శత శాతం ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని కార్యదర్శిలు అందరూ ప్రతీ రోజూ ఉదయం సాయంత్రం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రతీ పంచాయతీలో ప్రణాళిక ప్రకారం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ.. ఎ ఓ రమేష్ బాబు.. గ్రామ సచివాలయం వార్డు సచివాలయం డిప్యూటీ ఎంపిడిఓ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి :జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి , మార్చి 2 (ప్రభాత వార్త)



జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయా లని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఎంపిడిఓలతో విడియో కాన్ఫరెన్స నిర్వహించారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా జిలా కలెక్టర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా వివిధ మండలాల్లో 10 నుండి 20 ఇండికేటర్ల (సూచికల) ఆధారంగా పనులను సమీక్షించడం జరిగిందని, ఎంపీడీవోలు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. వచ్చే సమీక్షా సమయానికి జిల్లా ర్యాంకింగ్లో గణనీయమైన మార్పు ఉండాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ పిడి శ్రీనివాస్, డిఆర్డిఎ, డ్వామా పీడీలు శచి దేవి, పూర్ణిమ దేవి, డిపిఓ సందీప్, జిల్లా జిఎస్డబ్ల్యూఎస్ సమన్వయ అధికారి మంజుల వాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇంటి పనులు చెల్లించి..పంచాయతీల అభివృద్ధికి సహకరించాలి



గొలుగొండ మార్చి 2, ప్రభాతవార్త

ప్రజలు ఇంటిపన్ను బకాయిలను సకాలంలో చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యు లు కావాలని ఎంపీడీవో ఉలపాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఏ ఎల్ పురంలో పంచాయతీ కార్య దర్శి కొరుప్రోలు శ్రీనివాసరావుతో కలిసి పర్యటిం చారు. పలు ఇల్లు యజమానులు, దుకాణదారులను కలిసి ఇంటి పన్ను చెల్లింపు పై వివరించారు. సకాలంలో చెల్లిస్తే ప్రజలకు అందే సేవలు కూడా సమయానికి అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. గ్రామపంచాయతీలో ప్రజల సహకారం పూర్తిగా ఉంటేనే ఆయా పంచాయతీలు మనుగడ ముందుకు సాగుతుందన్నారు. మార్చి పదో తారీకు లోపు ఇంటిపన్ను బకాయిలన్నీ చెల్లించాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 40 ఫిర్యాదుల స్వీకరణ

అనకాపల్లి, మార్చి 2 (ప్రభాత వార్త)



అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మొత్తం 40 ఫిర్యాదులను స్వీకరించారు. భూ తగాదాలు 30, కుటుంబ కలహాలు 2, ఇతర విభాగాలకు చెందినవి 8 ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిష్పక్ష పాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలి. 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలి అని స్పష్టం చేశారు. ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యల ను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు. అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఉచిత బస్సు వైద్య సేవలు

### పేద ప్రజల వైద్యం కోసం ఉచిత బస్సు ఏర్పాటు : చైర్మన్ డాక్టర్ వడ్డీ సత్యారావు

బుచ్చయ్యపేట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త




బుచ్చయ్యపేట మండలం పొట్టిదోరపాలెం వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వడ్డి సత్యారావు ఆధ్వర్యంలో సోమవారం వడ్డాది నుండి తగరపువలస ఎన్ ఆర్ ఐ అనిల్ నిరుకొండ హాస్పిటల్ కు పేదప్రజల వైద్యంకోసం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన 10 ప్రజలు పేసెంట్ ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ ఉచిత వైద్య సేవలు పొందడానికి వచ్చిన వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సౌకర్యం కల్పించారు. ఇక్కడ కు వచ్చిన వారికి 3 కంటి, గైనిక్ 3, ఆర్థో 3, ఈఎన్టీ 2, జనరల్ ట్రీట్మెంట్ 1 గురుకి ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నారు. వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎప్పుడు చేసే అన్నదానమే కాకుండా ఉచిత వైద్య సేవలు కూడా ప్రారంభించారు. ప్రతి సోమవారం ఈ ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ డాక్టర్ వడ్డీ సత్యారావు తెలిపారు. ఈ వైద్య సేవలు పొందడానికి వచ్చే వారు తప్పకుండా ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకురావలని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా వినియోగించు కోవాలని సత్యారావు కోరారు.

# అంబులెన్స్ డ్రైవర్లు సమస్యలు పరిష్కరించాలి !

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్ కి అంబులెన్స్ డ్రైవర్లు వినతి



పాడేరు,మార్చి2,ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ 11 మండలాల అంబులెన్స్ డ్రైవర్ లుగా విధులు నిర్వహిస్తున్న అంబులెన్స్ డ్రైవర్స్ కు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అంబులెన్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు వంతల కృష్ణ బాబు అన్నారు. సోమవారం అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహాయక అధికారికి అంబులెన్స్ డ్రైవర్స్ సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిలతో మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , అంబులెన్స్ డ్రైవర్లకు ఇస్తున్నటువంటి జీతం పెంచాలని, అలాగే 108. డ్రైవర్లకు పెంచిన జీతం అంబులెన్స్ డ్రైవర్లకు కూడా జీతాలు పెంచాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు రద్దు పరచాలని డిమాండ్ చేశారు. అలాగే వారానికి ఒకరోజు సెలవు దినం ప్రకటించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ పరిధిలో సుమారు 36 మంది ఎన్ హెచ్ ఎమ్ సెంట్రల్ ఫండ్ ద్వారా ఏహెచ్ సి, సిహెచ్ సీ పీ హెచ్ సీ లలో సుమారు 15 నుండి 20 సంవత్సరాలుగా అంబులెన్స్ డ్రైవర్లుగా పని చేస్తున్నామని, అప్పటినుండి ఇప్పటివరకు మాకు ఎటువంటి ప్రమాద బీమా కాని ఇన్సూరెన్స్ కానీ ఈపీఎఫ్ సౌకర్యం అన్నది లేదన్నారు.నెలకు 15 వేల రూపాయలు మాత్రమే జీతాలు ఇస్తున్నారు అన్నారు. ఎన్ హెచ్ ఎం సెంట్రల్ ఫండ్ ద్వారా 10,000 అలాగే ఐటిడిఏ ఫండ్స్ నుండి 5000 రూపాయలు ఇస్తున్నారని, ఇప్పుడున్న రేట్లకు ఈ జీతాలు సరిపోక ఇబ్బందులు పడుతున్నామని వారు అవేదన వ్యక్తం చేశారు. అంబులెన్స్ డ్రైవర్లకు ఎటువంటి ప్రమాద బీమా,ఈపీఎఫ్ సౌకర్యం, పెన్షన్ వంటి సౌకర్యాలు లేవన్నారు. 24/7 విధులలో రాత్రింపగలు, కష్టపడుతూనే ఉన్నామన్నారు.108, 104, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లకు ఇస్తున్న వేతనాల మాదిరిగానే అంబులెన్స్ డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్న మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీన్ని సానుకూలంగా స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కృష్ణమూర్తి నాయక్ పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యను పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవన్ కుమార్, వెంకటేశ్వర్లు, మూర్తి, వెంకటరావు, శ్రీరాములు, మల్లేశ్వరరావు మోహన్రావు, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామివారిని తాకిన సూర్య కిరణాలు



పాడేరు, మార్చ్ 2,ప్రభాతవార్త: పాడేరు గిరి కైలాస క్షేత్రములో కొలువై ఉన్న శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామివారిని సూర్యకిరణాలు. పవిత్ర సోమవారం నాడు ఆరు గంటల 30 నిమిషాలకు స్వామివారి సూర్యకిరణాలు తాకాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని అభిషేకించుకుంటున్నారు.ప్రతి ఏడాది ఉమా నీలకంఠేశ్వర స్వామివారిని శివలింగాన్ని సూర్యకిరణాలు తాకడంతో స్వామి వారి దర్శన భాగంగా భక్తులు విశ్వసిస్తున్నారు.

# పది పరీక్షల్లో ఇష్టంతో రాయండి కష్టపడి కాదు..

## వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్. టి.సురేష్ కుమార్



దుంబ్రిగుడ, మార్చి: 02 (ప్రభాతవార్త) పది పరీక్షలకు విద్యార్థి, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో పరీక్ష రాయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్. టి. సురేష్ కుమార్ చెప్పారు. మండలంలోని కేజీబీవీ పాఠశాలలోని పదోతరగతి పబ్లిక్ పరీక్షలు రాసే 38మంది విద్యార్థునిలకు అట్టలు, పెన్నులు, స్కేల్లను సోమవారం ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ఆర్ ట్రస్టు ఏర్పాటు చేసి 9 సంవత్సరాలు కావస్తుందని, తమ సంస్థ ద్వారా 11 మండలలో గిరిజన నిరుపేద విద్యార్థులకు పరీక్షల సమయంలో ప్రతి ఏటా తనవంతు సహాయం కల్పిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక దీపం ఇంటికి వెలుగునిస్తుందని, అదే బాధ్యత గల విద్య ఈ సమాజానికి వెలుగునిస్తుందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థిని ఉపాధ్యాయులు అందించే విద్య బోధనలను శ్రద్ధగా అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే గిరిజన ప్రాంతంలోని యూట్యూబ్ ఛానల్ ద్వారా మారుముల గిరిజన ప్రజాలకు సేవలందిస్తున్న సీతతో కలిసి ఇక్కడి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం సంతోషంగా ఉందన్నారు. కేజీబీవీ పాఠశాలలో ఈనెల 16 నుండి 10 పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థినిలు మంచి మార్కులతో మండల ఫస్ట్ సాధిస్తే వారికి 5000 రూపాయలు నగదు బహుకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఇన్చార్జి ఎంపీడీవోని సన్మానించిన ఎంపీటీసీ విజయ



దుంబ్రిగూడ: మార్చి 02 ప్రభాతవార్త మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు చేపట్టిన ఇన్చార్జి ఎంపీడీవో విశ్వనాథ్ కు కిచమండ కొర్ర సెగ్మెంట్ ఎంపీటీసీ విజయ సోమవారం అయినను దుస్సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చిరంజీవి, ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గణపతి, వీఆర్ఏ కోటేశ్వరరావు సునీల్ కుమార్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ తాసిల్దార్ త్రివేణి



దుంబ్రిగూడ: మార్చి 02 ప్రభాతవార్త ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికనని స్థానిక తాసిల్దార్ త్రివేణి చెప్పారు. ఇక్కడి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ వేదిక ఎంతో దోహదపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇంచార్జ్ ఎంపీడీవో విశ్వనాథ్, మండల విద్యాశాఖ అధికారి ఎస్ సుందర్ రావు, మండల ఏ టి డబ్ల్యూ ఓ వెంకటరమణ పలు శాఖ అధికారులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ దారాలమ్మ తల్లి జాతర పోస్టర్ ఆవిష్కరణ...



గూడెం కొత్తవీధి మార్చ్ 2 (ప్రభాతవార్త) మండలంలోని గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీ దారాలమ్మ తల్లి జాతర మహోత్సవ పోస్టర్ ని ఆవిష్కరించి పంపిణీ కార్యక్రమం దారకొండ గ్రామంలో నిర్వహించారు. ఈనెల 6వ తేదీన ధారాలమ్మ తల్లి జాతర మహోత్సవ ముహూర్తపు పందిరి రాట నిలిపేందుకు ఆలయ కమిటీ గ్రామ పెద్దలు గ్రామస్తులు నిర్ణయించారు. 6వ తేదీ నుండి నాలుగు రోజులు అంగరంగ వైభవంగా జాతర మహోత్సవము ఏర్పాటు చేస్తున్నామని, అనేక రకాల కోలాటాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ తెలిపింది. ఈ జాతర మహోత్సవానికి భారీ ఎత్తున భక్తులు హాజరవుతారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్న ప్రసాదాలు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాంబశివరావు,కమిటీ సభ్యులు పోతురాజు గోవింద్, గడుతూరి చిన్నారావ్,గ్రామ పెద్దలు మరియు సమరత సేవ ఫౌండేషన్ అల్లూరి జిల్లా కన్వీనర్ గొర్ల గణేశ్వరరావు, హోటల్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూకాంబిక కొత్త అమావాస్య జాతర చాటింపు మహోత్సవం



అనకాపల్లి మార్చి 2 (ప్రభాతవార్త) ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి కొత్త అమావాస్య జాతర చాటింపు సోమవారం రాత్రి నూకాంబిక అమ్మ వారి దేవస్థానం నుండ అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ భీమరిశెట్టి రామకృష్ణ (రామ్‌కి) ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ జాతర చాటింపు కార్యక్రమం ప్రారంభించారు. ఈనెల 17,18 తేదీల్లో జరగబోవు జాతర, కొత్త అమావాస్య సందర్భంగా పండగ చాటింపు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాకమిషనర్ యాళ్ళశ్రీధర్రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 6న రక్తదాన శిబిరం : తాసిల్దార్ హెచ్.అన్నాజీ రావు



గూడెం కొత్తవీధి,మార్చి 2(ప్రభాతవార్త): మండల కేంద్రంలో ఈ నెల 6వ తేదీన రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ హెచ్. అన్నాజీరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మండలంలోని యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అవసరమైన రక్త నిల్వలు అందుబాటులో ఉండేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది

## టీడీపీ అరకు ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర



అరకులోయ, మార్చి 2, ప్రభాతవార్త ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని, అంగన్వాడీలకు ఎప్పుడూ అండగా నిలబడింది, జీతాలు పెంచేది కూడా చంద్ర బాబు నాయుడేనని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. సోమవారం మీడియా సమావేశం లో చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వారు చేసిన డిమాండ్లలో ఇప్పటికే తొమ్మిదింటిని ప్రభుత్వం నెరవేర్చిందని మిగిలిన వాటిని కూడా త్వరలోనే అమలు చేస్తుందని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని చెప్పారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని ఆయన చెప్పారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిందని ఆయన అన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్‌ఫోన్లు అందించిందని లిదొన్ను దొర పేర్కొన్నారు. స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితమని తెలిపారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురు చూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచిందన్నారు. అంగన్వాడీ సెంటర్ కు టీవీ , ఆర్ ఓ లు , టాయిలెట్ సౌకర్యం, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజులు సెలవులు, ఆట వస్తువులు, పాఠాలు చెప్పడానికి వీలుగా చార్టులు, ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇచ్చామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుందని తెలిపారు. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనుందని తెలిపారు. అంగన్వాడీల వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్ళిందని, వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకువేలి మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, దుంబ్రిగూడ మండల అధ్యక్షుడు కిల్లో ఆనందరావు, ముంచంగిపుట్టు మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, మాజీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, నియోజకవర్గం రైతు అధ్యక్షుడు గొల్లారి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి పాంగి రాజు, మాజీ సూపర్ ఎంపీటీసీ వంతల వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జి కొర్ర శేఖర్, క్లస్టర్ ఇంచార్జి కిల్లో మోహన్ దాస్, సిరిగం పంచాయతీ అధ్యక్షుడు పూజారి మాణిక్యం, చిన్న లబ్బుడు పంచాయతీ అధ్యక్షుడు పాంగి భగత్. పీసా కార్యదర్శి కొర్ర జగబంధు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.లో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మండలంలోని యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అవసరమైన రక్త నిల్వలు అందుబాటులో ఉండేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

# నూతన విద్యాశాఖ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన ఏపీటీఎఫ్, ఉపాధ్యాయ సంఘాలు



గూడెం కొత్తవీధి,మార్చి 2 (ప్రభాతవార్త) మండల విద్యాశాఖ అధికారి నూతనంగా బాధ్యతలు చేపట్టిన యు.ఏ.నరసింహారావును వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీటీఎఫ్ అధ్యక్షులు కిట్లంగి పెద్దబ్బాయ్, ప్రధాన కార్యదర్శి పొడుగు సత్యనారాయణ, రెడ్డి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు నరసింహారావుని అభినందిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు.మండల విద్యాభివృద్ధికి తమ సంఘం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.జన జాగృతి అధ్యక్షులు మూర్ల వెంకటరమణ,అఖిలభారత గిరిజన ఉద్యోగ సంఘ నాయకుడు లోసేల రామకృష్ణ,మండల విద్యాశాఖ అధికారులు పనసాల ప్రసాద్, రామకృష్ణ, పలువురు ఉపాధ్యాయులు కూడా నూతన ఎంఈఓను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నరసింహారావు మాట్లాడుతూ,మండలంలో విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేస్తానని,ఉపాధ్యాయ సంఘాల సహకారంతో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మండలస్థాయి గ్రీవెన్స్‌కు విశేష స్పందన

## ప్రజల నుండి వినతులు స్వీకరించిన మండలాధికారులు



కొయ్యూరు మార్చి 2 ప్రభాతవార్త ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు ప్రజల నుండి విశేష స్పందన కనబడింది. మండలంలోని 33 పంచాయతీల నుండి ప్రజలు వివిధ సమస్యలతో వచ్చి అధికారులకు లిఖిత పూర్వకంగా మొరపెట్టుకున్నారు. అధికారులు కూడా సంయమనంతో ప్రజల నుండి వినతులను స్వీకరించి, పరిష్కార దిశగా చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళి బాబు, ఎంపీడీవో జీడివి ప్రసాదరావు, ఆర్ఐ రాజన్నదొర, సచివాలయం ఎంపీడీవో శ్రీనివాసరావు , అలాగే అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఐవిఆర్ఎస్ కాల్స్ పై ప్రజలకు అవగాహన



కొయ్యూరు, మార్చి 2, ప్రభాతవార్త మండలంలోని రావణా పల్లి పంచాయతీ పరిధిలో ఐవిఆర్ ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం ఎంపీడీవో జీడివి ప్రసాదరావు టిడిపి మండల అధ్యక్షులు కాకూరు చంద్రరావు ఆధ్వర్యంలో ప్రజలకు ఐవీఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన కల్పించారు.ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాల గురించి ఐవిఆర్ఎస్ కాల్స్ వస్తే సంక్షేమ పథకాలు అందుతున్నాయో? లేదో? సరైన సమాధానం చెప్పాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రజిని, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసక్తి కల యువతకు 45 రోజులు పాటు ఉచిత డ్రైవింగ్ శిక్షణ

## ఐటిడి ప్రాజెక్ట్ అధికారి తిరుమాని శ్రీపూజ



పాడేరు,మార్చి2,ప్రభాతవార్త: అల్లూరి జిల్లా జిల్లాలోని 11 మండలాలకు సంబంధించిన గిరిజన యువతీ యువకులకు 45 రోజులపాటు 120 మందికి డ్రైవింగ్ పై ఉచితంగా ఈనెల అనగా మార్చి 6 వ తేదీ నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారితిరుమాని శ్రీపూజ పేర్కొన్నారు. సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమాని శ్రీపూజ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే భాగంగా అరకువేలి డిగ్రీ కాలేజ్ హాస్టల్ లో 45 రోజులపాటు 120 మందికి ఉచిత భోజన వసతి తో పాటు డ్రైవింగ్ పై అనుభవజ్ఞులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు పదవ తరగతి పాసై వారు ఈ క్రింది 8019867264, 7287075464 నెంబర్ లకు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఐటిడిఏ కార్యాలయానికి సమర్పించవచ్చని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.




# జిసిసి గోదాము ఇన్చార్జిగా బివిఎస్ ప్రసాద్ పదవి బాధ్యతలు



ముంచంగిపుట్టు మార్చి 2 (ప్రభాతవార్త) స్థానిక గిరిజన సహకార సంస్థ గోదాము ఇన్చార్జిగా బి వి ఎస్ ప్రసాద్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు సేల్స్మెన్ గా విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించడంతో జిసిసి గోదాము ఇన్చార్జిగా ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. గోదాము ఇన్చార్జిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ కు జిసిసి మేనేజర్, పాంగి కుమారస్వామి, డిఆర్ డిపో సేల్స్ మెన్లు సిబ్బంది తదితరులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించడం సంతోషంగా ఉందని విధులపై మరింత బాధ్యత పెరిగిందని , గిరిజన సహకార సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రసాద్ తెలిపారు.

# విద్యార్థులకు వ్యాచరచన చిత్రలేఖన పోటీలు



కొయ్యూరు, మార్చి 2, ప్రభాతవార్త అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా కొయ్యూరు పోలీసుల ఆధ్వర్యంలో రాజేంద్ర పాలెం కస్తూరిబా పాఠశాల, కొయ్యూరు ప్రభుత్వ హై స్కూల్, కొయ్యూరు జిటిడబ్ల్యు పాఠశాలల్లో సోమవారం వ్యాచరచన, చిత్రలేఖన, డిబేట్ పోటీలు నిర్వహించారు. మహిళల సాధికారత, మహిళల భద్రత, సమాన హక్కులు వంటి అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల్లో మహిళలు పట్ల గౌరవ భావన పెంపొందించడం మహిళల హక్కుల పై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని పోలీసులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లాలోని ప్రాథమిక రంగాలు ఆర్థిక పురోగతి సాధించే విధముగా

# లక్ష్య సాధనకై జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,మార్చి2,ప్రభాతవార్త: జిల్లాలోని ప్రాథమిక రంగాల ఆర్థిక పురోగతి, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనపై జిల్లా అధికార యంత్రాంగం సమగ్రమైన ప్రణాళికలు రూపొందించా లని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం పోలవరం జిల్లా కేంద్రంగా రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరం నుండి రెండు జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రాథమిక రంగాల ఆర్థిక పురోగతి లక్ష్య సాధనకై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక పనితీరు సాధనలో వెనుకబడిన శాఖలు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రాథమిక రంగాలపై దృష్టి వ్యవసాయం, ఉద్యానవన, మత్స్య, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, పర్యాటకం, పీ4, మరియు అటవీ శాఖలకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా గణాంక అధికారి, మండల స్థాయిలో మండల అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారులు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. ప్రతివారం నిర్దేశించుకున్నటువంటి లక్ష్యాలపై సమీక్షల నిర్వహించుకొని ఆయా రంగాలు పురోగతి సాధించడానికి కృషి చేయాలన్నారు. ఉత్పాదకత పెంపు, సాగు విస్తీర్ణం పెంచడంతో పాటు, దిగుబడి పెంచేలా రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని అధికారులకు సూచించారు. సి వి ఏ పి మరియు డి వి ఏ పి టీమ్స్ ద్వారా జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి అగ్రికల్చర్ ప్రొడక్షన్ బృందాలు యంగ్ ప్రొఫెషనల్స్ క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, గణాంకాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. అప్డేట్ చేయని శాఖలు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మత్స్య ఉ పశుసంవర్ధక శాఖ మత్స్యకారులకు సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఆర్థిక వ్యవస్థలో ప్రాథమిక రంగాల పాత్ర అత్యంత కీలకం. ప్రతి శాఖకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమాని శ్రీ పూజ, చింతూరు ఇంచార్జ్ పిఓ శుభం నోక్వాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలకర్ణ, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి ప్రసాద్, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు, డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారిని కలిసిన టీడీపీ ప్రధాన కార్యదర్శి నాగమణి



గూడెం కొత్తవీధి మార్చి 2 ప్రభాతవార్త గూడెం కొత్తవీధి మండలం ఎంఈఓ-1గా నియమితులైన యు ఏ నర్సింగరావును స్థానిక ఎంపిటిసి, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కేంద్రంలో విద్యాలయాలను మెరుగుపరిచి విద్యార్థులలో స్ఫూర్తిని నింపాలని నాగమణి కోరారు.మండలంలో విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె ఎంఈఓను కోరారు.

# స్వయం ఉపాధి రుణాలతో గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు జీవితాలో వెలుగులు నింపాలి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమాని శ్రీపూజ



పాడేరు,మార్చి2,ప్రభాతవార్త: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమాని శ్రీపూజ పేర్కొన్నారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయం లోని తన ఛాంబర్ లో పశువర్ధక శాఖ, డిఆర్డిఏ (వెలుగు) శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు పలు అంశాలను సూచించారు. స్వయం ఉపాధి రుణాలతో గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు జివితాలో వెలుగులు నింపాలి జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలోని 11 మండలాలకు సంబంధించి డిఆర్డిఏ వెలుగు మరియు గిరిజన ఆర్థిక సహకార సంస్థ(ట్రైకర్) ద్వారా 984 యూనిట్లు ఉన్నవని, లబ్ధిదారులు ఇందుకు సంబంధించి త్వరగాతిన దరఖాస్తులను చేసుకో వచ్చు అన్నారు.యూనిట్ ఖరీదు 1 లక్ష, కాగా, 50 వేలు సబ్సిడీ గాను, 40 వేలు ఉన్నతి పథకం క్రిందా వడ్డీ లేని అప్పు, 10 వేలు లబ్ధిదారుని పెట్టుబడిగా ఉంటుందని వివరించారు.ఇందుకు సంబంధించిన యువతీ యువకులు తమ దరఖాస్తులను నేరుగా మండల వెలుగు అధికారులకు అందించాలని అన్నారు.లబ్దిదారులు వారికి ఏ వ్యాపార రంగంలో అయితే వారు అవగాహన కలిగిన ఉంటారో అలాంటి వారికీ అ వ్యాపారం పెటుకోనుటకు రుణం అందించాలి అన్నారు. యూనిట్ ఎంపిక కొరకు లబ్దిదారుడుకి పూర్తి స్వేచ ఇవ్వాలి అని తెలిపారు .ఈ పథకం పూర్తిగా శతశాతం అమలు కొరకు క్షేత్రస్థాయిలో అందరు పని చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. లబ్దిదారుల ఎంపిక మండల అభివృద్ధి అధికారి సమక్షంలో పారదర్శికంగా జరుగుతుందని అన్నారు.ఈ పథకం పూర్తిగా అమలుకోరకు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెలుగు కన్వీనర్గా వ్యవహరించాలని అని అన్నారు.అలాగే పశువర్ధక శాఖ ద్వారా త్వరలో ప్రారంభం కానున గోకులం లో రైతు లకు మేలు రకపు పాడి పశువులు, గేదెలు, ఇవ్వాలి అన్ని త్వరితగతిన పశువులను కొనుగోలు చేయాలి ఆశాఖ అధికారులకు సూచించారు.ఈ పథకం ద్వారా కొయ్యూరు,పాడేరు మండల్లో పాడి రైతుల కుటుంబాలు అభివృద్ధి చెందేల మనం అంతగానో కృషి చేయాలని అన్నారు.అలాగే దేశివాలి కోళ్లను పెంపకం కొరకు జిల్లాకు 1466 యూనిట్లు పూర్తి సబ్సిడీతో మనకు కేటాయించడం జరిగిందని,యూనిట్ విలువ రూ.15 వేలు రూపాయలుగా ఈ పథకంలో ద్వారా లబ్ధి పొందవచ్చని, లబ్ధి దారులకు అవగాహనతో పాటు, పూర్తి శిక్షణ ఇవ్వాలని అన్నారు.శాస్త్రీయ మరియు వ్యాపార సరళి లో మెలుకువలు నేర్పి పూర్తీ అవగాహన కలిపించాలి ఆమే జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.జయరాజు కి మరియు హిపర్ ఇంటర్నేషనల్ సిబ్బంది తో కలిసి సంయుక్తంగా ఈ పథకం అమలు చేయాలి ఆమే సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి(పివిటిజి) వి.వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వేణుమాధవ్, డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వి మురళి, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.కనకారావు ఐటీడీఏ ట్రైకర్ అసిస్టెంట్ ఎన్.సీతారామయ్య, 11 మండలాల మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు (వెలుగు) మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శత శాతం ఇంటిపన్నులు వసూళ్ళు చేయాలి... డిడిఓ కే హేమ సుందర్..



చీపురుపల్లి మార్చి 2 ప్రభాతవార్త

చీపురుపల్లి డివిజన్ లో గల అన్ని మండలాలు ఇంటిపన్నులు మరియు పన్నేత్తర వసూళ్లను పూర్తిచేయాలి అని సంబంధిత అధికారులకు సోమవారం నాడు డిడిఓ కే హేమ సుందర్ సూచించారు. చీపురుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత కార్యదర్శులకు అధికారులతోనూ ఆయన సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేక సూచనలు చేశారు. పన్నుల వసూళ్లకు సంబంధించి ఇంకా పంచాయతీలు వెనుకబాటులో ఉన్నాయో, ఆయా మండలాలు ఎక్కువ టీం లను నియమించుకుని లక్ష్యాలూ పూర్తిచేయాలని కోరారు. ప్రజలు సహకరించి, వెంటనే ఇంటిపన్నులు కట్టాలని, తద్వారా గ్రామ ఆదాయాలు పెంచి , మంచి సౌకర్యాలు కల్పనకు నిధులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. పనుల వసూళ్లకు సంబంధించి ప్రజలకు మరింత చైతన్యవంతులు చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐ సురేష్ మండల పరిషత్ సిబ్బంది పరు పంచాయతీల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రెండు పెన్షన్లు పంపిణీకి మూడు కోట్ల ఖర్చు...
### ప్రజాధనాన్ని వృధా చేస్తున్న కూటమి పాలకులు..

చీపురుపల్లి మార్చి 2 ప్రభాతవార్త




గత నెల 28న చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీ పరిధిలోని పైలపేట గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన రెండు పెన్షన్ పంపిణీ ప్రజాధనాన్ని సుమారు మూడు కోట్ల రూపాయలు వృధాగా ఖర్చు పెట్టారని చిపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం మీసాల వరహాల నాయుడు తదితరులు ఆరోపించారు. సోమవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ వారం రోజులుగా అధికారులను ముప్పు తిప్పలు పెడుతూ హంగామా ఏర్పాట్లతో హడావుడి చేసి పైల పేటలో రెండు పెన్షన్ పంపిణీ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం దురదృష్టకరమని వారు వ్యాకరించారు. జిల్లాకి ముఖ్యమంత్రి వస్తున్నారంటే జిల్లాతో పాటు నియోజకవర్గానికి మండలానికి అభివృద్ధి పైన హామీలను ఇస్తారని ఎదురుచూసిన ప్రజలకు ముఖ్యమంత్రి పర్యటన నిరాశ కలిగించిందని వారన్నారు. ప్రతిపక్షాన్ని విమర్శిస్తూ ప్రజలతో చప్పట్లు కొట్టించుకుని కనీసం సామాన్యుల వినతలు కూడా పట్టించుకోకుండా ముఖ్యమంత్రి పర్యటన జరగడం హాస్యస్పదమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమయం నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు స్థానిక శాసనసభ్యులు మంత్రి బొత్స సత్యనారాయణ జరిపిన అభివృద్ధి చీపురుపల్లి ప్రజలు ఇప్పుడు కూడా మరిచిపోవడం లేదన్నారు. కూటమి పాలకులు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన హామీలను కూడా కనీసం నెరవేర్చని ముఖ్యమంత్రి ఎందుకు పర్యటించారని ప్రశ్నించారు. ఆర్ ఈసెస్ పునరుద్ధరిస్తానన్నారు, అదేవిధంగా చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో మూతపడిన పరిశ్రమలు తెరిపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి జనాన్ని మోసం చేసిన సదరు స్థానిక శాసనసభ్యులతో పాటు స్థానిక ఎంపీ కూడా నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి నియోజకవర్గంలో పర్యటిస్తే నియోజకవర్గం సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత గల స్థానిక ఎంపీ ఎమ్మెల్యే కూడా కనీసం పట్టించుకోకపోవడం విచార కరమన్నారు. కూటమి పాలకుల పనితీరును గమనిస్తున్న ప్రజలు కొద్ది కాలంలోనే ఆ పార్టీకి గుణపాఠం చెప్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గెరిడి రామదాసు గరివిడి మండలం మాజీ నాయకులు దాలినాయుడు అగ్రహారం ప్రతినిధి కొసిరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

## కౌంటర్ ఫిర్యాదులతో దళితుల అనుచవేత..
### జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా..

చీపురుపల్లి మార్చి 2 ప్రభాతవార్త..



చీపురుపల్లి పోలీస్ సర్కిల్ పరిధిలో దళితులు అణచవేతకు గురవుతున్నారు అంటూ విజయనగరం జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆయన చీపురుపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ చీపురుపల్లి పోలీస్ సర్కిల్ పరిధిలో దళితుల సమస్యల పైన పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపైన కౌంటర్ ఫిర్యాదులను చేయిస్తూ పోలీసులు దళితులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 28న జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో జిల్లాలోని ముంజేరు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లను కూడా తనను అక్రమంగా గృహనిర్బంధం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేయడం నేరమని ప్రశ్నించారు. ప్రత్యేకించి చీపురుపల్లి గరివిడి పోలీస్ స్టేషన్ పరిధిలో దళితుల సమస్యల పట్ల సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని, ఫిర్యాదు చేసిన దళితులపైనే కౌంటర్ ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు. రక్షణగా కాపాడవలసిన పోలీసులే ఇటువంటి అక్రమాలకు పాల్పడితే సామాన్యులు వారి సమస్యలను ఎవరితో మొరపెట్టుకుంటారని అన్నారు. జిల్లాలోని పాలకులు పోలీస్ అధికారులు దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల దృష్టిసారించి ఎన్నికల సమయంలో ఓట్లు దండుకునే నాయకులు కూడా సమస్యలు పట్ల స్పందించాలని కోరారు.

## మంత్రి మండలంలో ఉపాధిహామీ పనుల కొరత
### పనుల కోసం వేతన దారులు ఎదురుచూపు -కొన్ని గ్రామాల్లో ఉపాధి పనులు మొదలు పెట్టకుండా దిగివస్తాయి సిబ్బంది కాలక్షేపం -కార్యాలయానికి పరిమితమైన అధికారులు

దత్తిరాజేరు మార్చి 2 ప్రభాతవార్త



మంత్రి మండలంలో ఉపాధిహామీ పథకం పనులు గ్రామాల్లో దిగివస్తాయి సిబ్బంది నత్త నడకన పనులు చేపడుతున్నారు వేతన దారులు చెప్పలేక మిందలేక లోలోపల మదనపడుతూ రచ్చబండ దగ్గర గుసగుసలాడుకుంటున్నాను సుమారు ఉపాధి పనులు ప్రారంభమై మూడు నెలలు పూర్తయిన కొన్ని గ్రామాల్లో అసలు ఉపాధి పనులు మొదలు పెట్టలేదని వేతన దారులు పనుల కోసం ఎదురుచూస్తున్నారు కొన్ని పంచాయితీలో క్షేత్ర సహాయకులు లేక పనులు పెట్టలేదని కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్న ఉపాధి పనులు మొదలుపెట్టకుండా కాలయాపన చేస్తున్నారని దానివల్ల ఉపాధి కూలీ వేతన దారులు ఆర్థిక ఇబ్బందులు పడక తప్పడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి వేతనదారులకు ఎక్కడ ఉపాధి లేక బయట ప్రదేశాలకు వెళ్లక తప్పడం లేదన్నారు ఉపాధి లేక కుటుంబాన్ని పోషించడం భారంగా ఉందన్నారు ఎక్కడ దగ్గర ఉపాధి పని కల్పించాలని వేతనదారులు మొరపెట్టుకుంటున్నారు ఇంకా మరో మూడు నెలలు పనులు మాత్రమే ఉన్నాయి వచ్చేది వర్షాకాలం కాబట్టి ఈ మూడు నెలలైనా వేతనదారులకు ఉపాధి కల్పించాలని ఎదురుచూస్తున్నామన్నారు జిల్లాలో దత్తిరాజేరు మండలం వెనకబడిన మండలమని ప్రజా ప్రతినిధులు అధికారులు సభల్లో ప్రసంగాలు చెప్తారు కానీ ఆచరించడంలో ఆఖరి స్థానంలో నిలబడతారన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు చేయని గ్రామాలను అధికారుల పర్యవేక్షణ చేసి వేతనదారులకు ఉపాధి కల్పించాలని ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు.

## మహిళలు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి

బొబ్బిలి మార్చ్ 2 ప్రభాతవార్త

మహిళలు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని వన్ స్టాప్ సెంటర్ నుండి టి అనిత సూపర్వైజర్ బ్రహ్మకుమారి రాజు సుబ్బలక్ష్మి ప్రభావతి మహిళలు అప్పుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అందులో భాగంగా హెల్ప్ లైన్ 181 చైన్ లైన్ 10 98 సైబర్ క్రైమ్ 19 30 గురించి గృహ వ్యవస్థ చట్టం పనిచేసే చోట లైంగిక వేధింపులు మిషన్ శక్తి గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమం ఇందిరమ్మ కాలనీలో సాయి నగర్లో నిర్వహించమని తెలియజేశారు.

## మహిళా సాధికారత తోనే సమాజాభివృద్ధి
### చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు



గరివిడి మార్చి,2 ప్రభాత వార్త

మహిళా సాధికారిత తోనే సమాజాభివృద్ధి సాధ్యమని చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు అన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబాభివృద్ధి తోపాటు సమాజ,దేశాభివృద్ధి సాధ్యమని ఆయనఅన్నారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా సాధికారిత వారోత్సవాలు ప్రారంభించిన డిఎస్పీ విద్యార్థినులను ఉద్దేశించి ఉపన్యసించారు. మహిళలు దేశానికి మూల స్తంభాలన్నారు. విద్య,ఉద్యోగం, విజ్ఞానం, రాజకీయ, క్రీడా, కళా ,సాంకేతిక రంగాల్లో మహిళలు దూసుకుపోతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ ఆయా రంగాల్లో మహిళా లోకానికి స్ఫూర్తి దాతలు గా నిలవాలని ఆయన కోరారు. ఈ నెల 8 మహిళా దినోత్సవం వరకు మహిళా సాధికారిత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం వెల్లడించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చీపురుపల్లి సి ఐ జి.శంకర రావు,గరివిడి ఎస్ ఐ బి.లోకేశ్వర రావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనా ధికారి గరికపాటి అనీల్ కుమార్ ప్రభృతులు పాల్గొని మహిళా సాధికారిత పై అనేక అంశాలు వివరించారు. మహిళా సాధికారిత కు సంబంధించి విద్యారినులకు డ్రాయింగ్, పెయింటింగ్ , వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

## ఆపరేషన్ వజ్రప్రహార్
### సుమారు 92 కేజీల గంజాయి పట్టివేత -విలువ 46 లక్షల రూపాయలు



పార్వతీపురం, మార్చ్2, ప్రభాతవార్త:

ఆపరేషన్ వజ్రప్రహార్లో భాగంగా ఎస్పి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పోలీసు బృందాలు గాలింపు చేపట్టగా స్థానికంగా సుమారు 46 లక్షల రూపాయలు విలువ చేసి 92 కేజీల గంజాయి పట్టుకోవడం జరిగిందని ఏఎస్పి మనీషా రెడ్డి అన్నారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పట్టణ సిఐ వెంకట్రావు బృందం పట్టణ శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు, డంపింగ్ యార్డ్ వద్ద ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించిగా =స్త్రస., చీశీ. ాణ 10 ఔ 3772 గల ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులను ఆపి తనిఖీ చేయగా స్కూటీ డిక్కీలో ఉంచిన 2.123 ఖ+ల గంజాయి ప్యాకెట్లను గుర్తించి నిందుతులను అదుపులోకి తీసుకోని సుమారు 01 లక్ష విలువ గల 02.123 కేజీలా గంజాయి, 03 మొబైల్ ఫోన్స్, సుజికి ఆక్సెస్ ద్విచక్రవాహనం స్వాదీనం చేసుకోవడం జరిగింది వీరిలో మహేంద్ర ప్రసాద్, చందన్ కుమార్ బీహార్ కు, ఉమేష్ యాదవ్ విశాఖపట్నం సంబంధించిన వారిని అన్నారు. అదేవిధంగా పట్టణ ఎస్సై ప్రయోగమూర్తికి వచ్చిన సమాచారం మేరకు టౌన్ రైల్వే స్టేషన్ దగ్గర గల ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ వద్ద నిలుచుని ఉన్న 02 వ్యక్తులు వారి ముందు తెల్లని ప్లాస్టిక్ గోనె సంచులు మూటలు గురించి పోలీసులు ప్రశ్నించే క్రమంలో ఆ వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిని పట్టుకొని సదరు గోనె సంచులను వారి దగ్గర వున్న బ్యాక్ ప్యాక్ బ్యాగ్ సోదా చెయ్యగా 9 గంజాయి ప్యాకెట్స్ సుమారు 45 లక్షల విలువ గల 90.016 కేజీలా గంజాయి లభించింది. వారి వద్ద నుండి 02 మొబైల్ ఫోన్స్, 3,500/- నగదు స్వాదీనం చేసుకొని ప్రశ్నించగా నిందుతులుకొద్ది కొద్దిగా గంజాయి తెచ్చి లాడ్జిలో వుంచి, ఎకమొత్తంలో ఈ రోజు ఇతర రాష్ట్రాలుకు తరలిస్తుండగా పట్టుబడ్డారని అని వీరిలో రూబెల్ షేక్, సహారుల్ షేక్ పశ్చిమ బెంగాల్ కు చెందిన వారిని, ఇంకో వ్యక్తి రాఖి పరారీలో ఉన్నాడని ఏఎస్పీ అన్నారు. జిల్లాలో మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియ జేయాలని, ఎవరైనా మత్తుపదర్దాలకు బానిస అయినట్టు తెలిసిన లేదా రవాణా, అమ్మకం, వినియోగం గురించి ఎటువంటి సమాచారం వున్నా దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్ లలో గాని లేదా 1972 కు గాని,100/112కు కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ భరోసా ఇచ్చారు. అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించినా, చట్టపరమైన నిబంధనలు పాటించకున్నా లాడ్జి యజమానులు, హటరీటల్ యజమానులపై కూడా చట్టపరమైన కటిన చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కేసులలో క్రియాశీలకంగా పని చేసిన పార్వతీపురం పట్టణ సిఐ వెంకట్రావు, ఎస్సై ప్రయోగమూర్తి మరియు సిబ్బందిని ఎస్పీ , ఏఎస్పీ అభినందించారు.

## ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే 8న

రామభద్రపురం, మార్చ్ 2 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సుమారు ఒక వారం రోజులు పాటు బొబ్బిలి సర్కిల్ లోని రామభద్రపురం, తెర్లాం, బాడంగి పోలీస్ స్టేషన్ల లలో అవగాహన కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహించి, పాఠశాలలో, కాలేజీలలో విద్యార్థుల్లో డ్రాయింగ్ , ఎస్సయ్ రైటింగ్ , డిబేట్ వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు రామభద్రపురం జడ్పీ హై స్కూల్ నందు విద్యార్థులతో ర్యాలీ, రామభద్రపురం కాంప్లెక్స్ వద్ద మానవహారం ద్వారా అవగాహన పరచడమైనది. మరియు బూసాయవలసలో గల కస్తూర్బా పాఠశాల నందు డ్రాయింగ్, ఎస్సే రైటింగ్, డిబేట్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, టీచర్స్ మహిళా పోలీసులు, రామభద్రపురం ఎస్సై ప్రసాద్, బొబ్బిలి రూరల్ సీఐ ఎస్ శ్రీనివాస్ , సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

నెల్లిమర్ల మార్చి 2 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ (1938) ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహిం చనున్న ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆ సంఘం నెల్లిమర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉంద్రు శ్రీనివాసరావు, బాలకృష్ణ పిలుపునిచ్చారు. నెల్లిమర్లలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్య చేపట్టాలని అన్నారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని. 30% మధ్యంతర భృతితో మధ్యంతర భృతిని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. 2024 జూలై నుండి పెండింగ్ ఉన్న 4 డి.ఏలను కిస్తీలను విడుదల చేయాలన్నారు. 2018 జూలై నుండి చెల్లించ వలసిన డిఏ బకాయిలను, 11వ పి ఆర్ సి బకాయిలను, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని. 2004 సెప్టెంబరు 01 తేదీకి ముందు విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారందరికీ కేంద్ర ప్రభుత్వ మెమో నెం:57 అమలు చేసి పాత పెన్షన్ విధానంలోనికి తీసుకుని రావాలని శ్రీనివాసరావు, బాలకృష్ణ అన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించి విద్యాశాఖలో ఉన్న అసంబద్ధతను తొలగించాలి. 72, 73, 74 జీవోలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఉపాధ్యాయులకు బోధన తప్ప ఏ ఇతర బోధనేతర కార్యక్రమాలు లేకుండా చేయాలని కోరారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
### ఎమ్మెల్యే లోకం నాగ మాధవి
### దన్నానపేటలో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ

నెల్లిమర్ల, మార్చి 2, ప్రభాతవార్త.



రైతన్నల భూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని ధన్నానపేట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మీ భూమి - మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగ మాధవి మాట్లాడుతూ గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ఈ పంపిణీ చేపట్టిందన్నారు పాస్ పుస్తకాల్లో రైతుల పేర్లు, భూమి విస్తీర్ణం వివరాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎక్కడైనా తప్పులు దొర్లితే వెంటనే సరిచేసి అర్హులైన ప్రతి రైతుకు భరోసా కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో క్లస్టర్ లీడర్లు, అబ్జర్వర్లు రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ జాప్యం లేకుండా పంపిణీ పూర్తి చేయాలని సూచించారు."మీ భూమి మీ హక్కు" కార్యక్రమం ద్వారా రైతుల భూములకు పూర్తి స్థాయి రక్షణ కలుగుతుందని, ఇకపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పక్కాగా రికార్డులు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, ఏఎంసి చైర్పర్సన్ గేదెల గాయత్రి, సర్పంచ్ గేదెల రామ చిరంజీవి, ఎంపీటీసీ తర్లాడ జయమ్మ, జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, ఏఎంసి డైరెక్టర్లు ఎంఎం నాయుడు, పతివాడ గోవిందరావు, జనసేన నాయకులు కరుమజ్జి గోవిందరావు, అప్పలనాయుడు,ఎడ్ల గోవిందరావు, తాసిల్దారు కే. శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గడి వలస రామాలయం ప్రతిష్ట నిమిత్తం 25000 వేలు విరాళం చేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పాచిపెంట మార్చి 2 ప్రభాత వార్త.



మండలంలో పాచిపెంట పంచాయతీ లో గల గడివలస గ్రామంలో ఈ నెల ఆరవ తేదీన రామ మందిరం ప్రతిష్ట సందర్భంగా గడి వలస గ్రామస్తులు గిరిజన సంక్షేమ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి ఆహ్వానించారు. ఆ మేరకు గ్రామస్తులకు ఆలయ ప్రతిష్ట రోజున అన్నదాన కార్యక్రమం చేపట్టడానికి తమ వంతు 25 వేల రూపాయలు విరాళం మంత్రి అందజేశారని గడి వలస గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు మంత్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా భద్రత పై అవగాహన

మెరకముడిదాం, మార్చి 3 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండలంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో బుధ రాయ వలస ఎస్ఐ జె.లోకేష్ కుమార్ ఆధ్వర్యం లో మహిళా భద్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అవగాహన అనం తరం విద్యార్థినులకు రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు

విజయనగరం 25
పార్వతీపురం మన్యం
వార్త

## దలై పేట సమీపంలో ఏనుగుల గుంపు

కొమరాడ, మార్చి 2, ప్రభాతవార్త:



మండలంలో దలైపేట గ్రామ సమీపంలో ఏనుగులు గుంపు సంచరిస్తున్నట్లు అడవి శాఖ సిబ్బంది తెలిపారు. గత కొద్ది రోజులుగా నాగావళి నదికి తూర్పు వైపున ఉన్న గ్రామాలలోనే ఏనుగులు గుంపు సంచరిస్తుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మొక్కజొన్న, అరటి ,వరి పంటలపై ఏనుగులు తమ ప్రభావాన్ని చూపుతున్నాయి. దీంతో వేలాది రూపాయలు మదుపులుగా పెట్టి పంటను పండిస్తున్న రైతులకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు రైతులు వాపోతున్నారు. తక్షణమే ఏనుగులను ఈ ప్రాంతం నుంచి తరలించాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు పరీక్షల అట్టలు, పెన్నులు పంపిణీ చేసిన సర్పంచ్

గరివిడి మార్చి,2 ప్రభాత వార్త



మండలం లోని కొండ లక్ష్మీ పురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామ సర్పంచ్ పాండ్రంకి కామేశ్వర రావు పరీక్షలకు అవసర మయ్యే విద్యాపరికారాలను పంపిణీ చేశారు. ప్లాంక్ లు, పెన్నులు, పెన్సిల్స్, షార్ప్ నర్స్, ఎరేజర్స్, తదితర సామగ్రి ఆయన విద్యార్థుల కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించిన పోలీసులు

కురుపాం ఫిబ్రవరి2ప్రభాతవార్త.



మండలంలోని లోగల కురుపాం నీలకంఠా పురం పోలీస్ స్టేషన్ పరిధిలో 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా విద్యార్థినిలకు పలు పోటీలను నిర్వహించారు. సోమవారం కురుపాం పోలీసులు ఎస్సై నారాయణ రావు ఆధ్వర్యంలో ఏ పీ ఆర్ జి జూనియర్ కళాశాలలో బాలికలకు ఎస్సై రైటింగ్ లను నిర్వహించారు. అలాగే నీలకంఠాపురం ఎస్ఐ నీలకంఠశీ ఆధ్వర్యంలో నీలకంఠాపురం బాలికల ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వీటిని ఉన్నతాధికారుల ఆదేశంతో నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. 8వ తేదీన వీరికి బహుమతులను అందజేయనున్నట్లు వారు వివరించారు.

## చినమేరంగిలో కార్డాన్ సెర్చ్

కురుపాం ఫిబ్రవరి2 ప్రభాతవార్త



నవోదయం 2.0 కార్యక్రమంలో అమలులో భాగంగా పార్వతీ పురం మన్యం, విజయనగరం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ పైడి రామ చంద్రరావు ఆదేశములు మేరకు ఎ. సంతోష్ ఎ ఇ ఎస్ పార్వతీపురం మన్యం ఆధ్వర్యం లో జియ్యమ్మవలస మండలం చినమేరంగి గ్రామంలో నాటు సారా అమ్మకం దారులుపై కార్డాన్ సెర్చ్ నిర్వహించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు.సోమవారం జరిపిన ఈ దాడిలో 40 లీటర్ల నాటు సారాయి తో వెలగాడ ప్రకాశరావు, తండ్రి లేటు రాజారావు, చినమేరంగి, మీసాల స్వప్న, అరెస్ట్ చేసి సారా సప్లయ్ చేసిన వారిపై కూడా నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పార్వతీపురం టాస్క్ ఫోర్స్ సబ్ ఇనస్పెక్టర్ చంద్రకాంత్, కురుపాం ఎస్ ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు.నాటు సారా పై సరిహద్దులో నిరంతర నిఘా పెడుతున్నామని, ఈ క్రమంలో ప్రజలు నాటు సారా తయారీ - రవాణా - అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు 6302936599 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## యుద్ధం వద్దు శాంతి కావాలి.. కోటమ్మ అమ్మవారికి పూజలు.

శృంగవరపుకోట,మార్చి2,ప్రభాతవార్త..



ప్రపంచ శాంతి కోసం యుద్ధ వద్దని శాంతి మేలని కోరుతూ మండలంలోని ఉత్తరాంధ్ర ఇలవేల్పు కొట్టం కోటమ్మ తల్లికి కోటమ్మ మాలదారులు సోమవారం అమ్మవారి అంబలం పూజను ఘనంగా నిర్వహించారు. గురుస్వామి ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ మంతా శాంతి నెలకొనాలని అమ్మవారిని పూజించా మని పేర్కొన్నారు. ఈపూజ కార్యక్రమంలో అధిక సంఖ్య లో భక్తులు పాల్గొనగా అమ్మవారి పూజారి జగన్నాథం శివాలయం ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి పూజలు నిర్వహించారు.ప్రపంచ శాంతి కోసం పూజ నిర్వహించిన మాలదారులను గ్రామీణులు అభినందించారు.

## జ్యోతి భా పూలే విద్యార్థిని తయారు చేసిన యాంటీ స్లీప్ పైలట్ ప్రాజెక్ట్ కి గుర్తింపు

లక్క వరపు కోట మార్చి 2 ప్రభాత వార్త



మండలం లోని జమ్మదేవీపేట గ్రామ కేంద్రం గా నడప బడుతున్న మహాత్మా జ్యోతి భా పూలే బి సి బాలికల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న సి ఎచ్ ప్రశాంతి తయారు చేసిన యాంటీ స్లీఫ్ పైలట్ ప్రాజెక్ట్ కి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గుర్తింపు లభించింది అని ఇంస్పైర్ మానక్ 2025-25 లో సెలెక్ట్ అవడం వలన ఈ ప్రాజెక్ట్ నమూ నా తయారీ కి 10 వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది అని పాఠశాల ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో సోమవారం తెలిపారు ఈ యాంటీ స్లీప్ పైలట్ వాహనం నడిపే వారు పొరపాటున నిద్ర లోకి జారుకుంటున్న సందర్భంలో అలారం ఇస్తూ వాహనం నడిపే వారిని అలెర్ట్ చేసి ప్రమాదాలు జరుగకుండా నిరోదిస్తుంది అని అలాగే వాహనం నడిపే వారి మానసిక స్థితి ని బట్టి ఈ మెషిన్ అలెర్ట్ సౌండ్ ఇస్తుంది అని ప్రిన్సిపాల్ తెలిపారు ఈ సందర్భంగా ప్రాజెక్ట్ తయారీ లో విద్యార్థిని కి గైడ్ చేసిన ఉపాధ్యాయిని మెథ్స్ పి జి టీ జి సత్యవతి ని విద్యార్థి ని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా అభినందించారు.

3- 3 pg 9:3- 3 pg 9.qxd 3/2/2026 4:00 PM Page 1





## అంతా మన మంచికే!

వంట ఆలస్యమైంది. దాన్ని సరిచేసుకుని బయటికి వచ్చేసరికి ఎక్కాల్సిన బస్సు వెళ్లిపోయింది. ఎక్కడికో అర్జెంటుగా వెళ్తున్నాం... బండిని ఎడమవైపు తిప్పాల్సింది పోయి, కుడివైపు పోనిచ్చాం. ఇంకేం ట్రాఫిక్‌లో ఇరుక్కు పోయాం. వంట మాడి పోవడం, వస్తుందనుకున్న ఉద్యోగం ఆఖరి నిమిషంలో చేజారడం, ఎక్కడికో వెళ్తే క్యాబ్ ఆగిపోవడం... ఇలాంటివి మనకు అప్పుడప్పుడూ ఎదురవుతూనే ఉంటాయి. ఉంటాయి కదూ! అలాంటప్పుడు ఏమనిపిస్తుంది? ఛీ టైం. బాగోలేదు. ఈరోజు అస్సలు బాలేదు అంటే! ఇప్పుడు ఇంకో కోణంలో చూద్దాం. బస్సు వెళ్లిపోయిందని మరోదానికోసం ఎదురు చూస్తున్నారు. అప్పుడు ఫ్రెండ్ నుంచి మెసేజ్ మా ఆఫీసులో ఖాళీలున్నాయి. ఈరోజు వస్తే ఉద్యోగం ఖాయం. జీతం కూడా ఎక్కువే అని ట్రాఫిక్ లో ఓ వ్యక్తి పరిచయం అయ్యారు. మీరు పెట్టాలనుకుంటున్న వ్యాపారమే చేస్తున్నారు. మాటల్లో స్నేహంగా మారి సాయం కూడా చేస్తానన్నారు. ఇప్పుడేమనిపిస్తోంది? దురదృష్టం అనుకున్న సందర్భాలే అనుకోని అవకాశాలు తెచ్చిపెట్టాయి కదా? జీవితంలో చిన్న చిన్న అసంతృప్తులు మామూలే ఆ మాత్రం దానికే మనల్ని మనం, పరిస్థితులను, తిట్టుకుంటూ కూర్చుంటే మనసు, రోజు పాడవడం తప్ప ఏమీ ఉండదు. ఇదే చెబుతుంది. ఖబర్న్ టోస్ట్ థియరీఖ. ఎలాగూ మీరేం చేయాలనుకున్నారో అది కుదరలేదు. కాబట్టి, ఒక దీర్ఘశ్వాస తీసుకుని దాన్ని మర్చిపోండి. తరవాత ఏం చేయాలో ఆలోచించండి. అన్నిసార్లూ మ్యాజిక్ జరగకపోవచ్చు. కానీ ఇలా ఆలోచించినప్పుడు ఒత్తిడి మాయం అవుతుంది. పైగా ధ్యాస మళ్లిస్తాం కదా... దీంతో కొత్త ఆలోచనలు వస్తాయి. కాబట్టి ప్రతి చిన్నదాన్నీ కష్టంగా భావించి జీవితాన్ని భారం చేసుకోవడమెందుకు? అన్నీ మన చేతిలో ఉండవు అనుకుంటూ ముందుకు వెళితే సరి. కొత్త అవకాశాలు దొరుకుతాయి. ఏం జరిగినా అంతా మన మంచికే అని పెద్దలూ ఊరికే అనలేదు. □

## కనురెప్పలు అందంగా ఉండాలంటే..



ముఖం అందంగా కనిపించడంలో కనురెప్పలు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. కనురెప్పలు అందంగా కనిపించడానికి మస్కారా, ఐ లాషెస్ వంటి వాటిని వాడుతూ ఉంటారు. అయితే వీటిలో రసాయనాలు ఎక్కువగా ఉండడం వల్ల కంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

**కలబంద జెల్..** కలబంద జెల్ కనురెప్పలకు తేమను అందిస్తుంది. దీనిని కొద్దిగా కనురెప్పలపై రాసి రాత్రంతా అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల కనురెప్పలు ఒత్తుగా, అందంగా తయారవుతాయి. కలబంద జెల్ రాయడం వల్ల కనురెప్పలపై మంట కూడా తగ్గుతుంది. చల్లారిన గ్రీన్ టీని కనురెప్పలపై కాటన్ ప్యాడ్ తో రాయాలి. ఇలా చేయడం వల్ల గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కనురెప్పల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. అంతేకాకుండా గ్రీన్ టీ రాయడం వల్ల అలసిపోయిన కళ్లకు ఉపశమనం లభిస్తుంది. కళ్ల వాపు తగ్గు తుంది. కనురెప్పలు అందంగా కనిపించడానికి మేకప్ వేస్తూ ఉంటారు. ఐ లాషెస్ ను కూడా ఉపయోగిస్తూ ఉంటారు. అయితే వీటిని తొలగించడం ఒక పెద్ద సమస్య అని చెప్పవచ్చు. కనురెప్పలు రుద్దకుండా, లాగకుండా సున్నితంగా మేకప్‌ను తొలగించాలి. అప్పుడే కనురెప్పలు బలంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

**ఆముదం..** కనురెప్పలు ఒత్తుగా తయారవ్వడంలో ఆముదం ఎంతో సహాయపడుతుంది. ఆముదం నూనెలో పోషకాలు, మాయిశ్చరైజింగ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కనురెప్పల పెరుగుదలను ప్రోత్సహించడంలో, వాటినిబలోపేతం చేయడంలో సహాయపడతాయి. నిద్రించే ముందు ఒక చుక్క ఆముదం నూనెను కనురెప్పలపై సున్నితంగా రాయాలి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. ఆముదం నూనె లాగా కొబ్బరి నూనె కూడా కనురెప్పలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. కొబ్బరి నూనె రాయడం వల్ల కళ్ల చుట్టూ ఉండే సున్నితమైన చర్మంపై చికాకు తగ్గుతుంది. రోజూ రాత్రి పడు కునే ముందు కనురెప్పలపై కొద్దిగా కొబ్బరి నూనె రాసి సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కనురెప్పలు, ఆరోగ్యంగా, అందంగా తయారవుతాయి.

**విటమిన్ ఇ నూనె..** విటమిన్ ఇ నూనె కూడా కనురెప్పల ను బలంగా, ఒత్తుగా చేయడం లో దోహదపడు తుంది. విటమిన్ ఇ క్యాప్సుల్స్ ను కనురెప్పలపై రోజుకు ఒకసారి రాయాలి. ఇలా చేయడం వల్ల కనురెప్పలు ఒత్తుగా తయారవు తాయి. అలాగే రసాయనాలు ఎక్కువగా, కఠినంగా ఉండే మస్కారా వంటి వాటిని వాడడం వల్ల వెంట్రుకలు బలహీనంగా తయారయ్యే అవకాశం ఉంది. కనుక సున్నితంగా, రసాయనాలు తక్కువగా ఉండే మేకప్‌ను ఉపయోగించడం మంచిది. వీటితో పాటు ప్రోటీన్, విటమిన్స్, బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి వెంట్రుకలను బలంగా తయారు చేయడంలో సహాయపడ తాయి. ఇవి ఉపయోగించడం వల్ల కూడా కను రెప్పలు అందంగా, బలంగా, ఒత్తుగా తయారవుతాయి. □



## ఆనందాల హోలీ

పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా ఆనందోత్సాహాలతో ఆనందంగా జరుపుకునే పండుగ హోలీ. ప్రకృతి రమణీయ శోభతో పూల సోయగా లను మోసుకొస్తుంది వసంతం ఋతువు. ఈ ఋతువు మానవుల మనసుకి నవచైతన్యాన్నిస్తుంది. పూల మొక్కలు పరిమాళలతో పలకరించే ఈ ఋతువు కొత్త ఉత్సాహానికి ఊపిరి పోస్తుంది. ప్రకృతిలోని అపురూప దృశ్యాలు కనువిందు చేస్తూ మనసంతా ఆహ్లాదాన్ని నింపుతాయి. రకరకాల పుష్పాలన్నీ కనిపించగానే మురిసి పోయి ఆనందంతో మైమరచి పోతారు. ఈ ఋతువులో




ప్రకృతి స్వచ్ఛంగ, నిర్మలంగా ఎటువంటి కల్మషం లేకుండా హాయిగా ఉంటుంది. ప్రకృతి ఇంత ప్రశాంతంగా ఉన్న సమయంలో వస్తుంది హోలీ. నాడు సంప్రదాయ బద్ధమైన హోలీ పండగను ప్రేమాను రాగాలకు తార్కాణం గా జరుపుకునే వారు. ప్రకృతిలో దొరికే రకరకాల పూలతో, వేపాకులు, తుల సాకులు, పసుపు, కుంకుమ కలిపిన నీటిని వసంతో త్సవంగా జరుపుకునేవారు. ఇలా చేయడం వల్ల చర్మవ్యాధులు ప్రబలకుండా ఉండేవి. నేడు వాటి స్థానంలో కృత్రిమ రసాయనిక రంగులు మార్కెట్లోకి రావడంతో ప్రజలు వాటి పైన మోజు పెంచుకుని లేని అనర్థాలను కొని తెచ్చుకుంటున్నారు. మరుగొల్పే చల్లని మల్లెలు, కాంతులీనే కనకాంబ రాలు, సన్నజాజుల సోయగాలు, పరిమళాలు వెదజల్లే లిల్లీలు కనుల విందు చేస్తాయి. గులాబీల గుబాళిస్తాయి. ఈ కాలంలో మోడుబోయిన మోదుగ చెట్ల నిండా ఎర్రని పూలు ప్రత్యేక ఆకర్షణీయంగా కనిపిస్తాయి. హోలీ నాడు కృత్రిమ రంగులకు దూరంగా ఉంటూ, ప్రకృతి లో లభించే సహజ రంగులను వినియ్యోగిస్తే, మన ఆరో గ్యాన్ని మనం కాపాడుకునే వాళ్ళమవుతాం. సంప్రదాయ బద్ధ మైన రంగుల పండుగ కాబట్టి, రంగు వచ్చే రకరకాల పూలతో, ముఖ్యంగా మోదుగ పూలతో తయారు చేసుకున్న రంగులతోనే హోలి జరుపుకోవడం చాలా మంచిది. కృత్రిమ రసాయనిక రంగులు వాడి చర్మ వ్యాధులు తెచ్చుకోవడం అవివేకం అవుతుంది. అంతేకాదు రసాయనిక రంగులు వాడటం వలన కంటి చూపు పోయే ప్రమాదం కూడా లేకపోలేదు. రంగులు చల్లుకోవడంలో జాగ్రత్తలు తీసు కుంటూ, సున్నితమైన రంగులతో సరదాగా కాసేపు ఆడుకుని, ఆవెంటనే వంటికి అంటిన రంగుల్ని తొలగించుకుంటే చర్మ వ్యాధులు రాకుండా ఉంటాయి. ఇలా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకోవచ్చు.

-కాయల నాగేంద్ర

## ప్రశాంతం

నేడు ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉండటం, రణ గోణ ధ్వనులకు దూరంగా ఉండాలని కొ రుకుంటున్నారు. నిజమే కాని మానవునికి ప్రశాంతత దొరికేది చాలా మంది కోవెల అనుకుంటారు. కోవెలలో చక్కటి సంగీతం మంద్ర స్థాయి లో వినపడుతూ ఉంటుంది. ఆ సంగీతం వింటూ ఉంటే ప్రశాంతత దొరుకుతుంది. అయితే అక్కడ కూడ ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకుంటూ, మూడవ వ్యక్తి గురించి చర్చ చేస్తారు. మనం దేవుని సన్నిధికి ఎందుకొస్తాం ప్రశాంతత కొరకు అది మరచి పోయి లోకం పట్ల పరిస్థితులు పట్ల ఆకర్షణ అవుతాడు. చాలా మంది ఏదో మొక్కుబడిగా వచ్చి సెల్ లో వచ్చేటివి చూస్తు వుంటారు. ఇంకా కొద్ది మంది సమయం చిక్కితే సెల్ లో కాలక్షేపం చేస్తుంటారు. ఆ సెల్లే మన ప్రశాంతతను దెబ్బ తీస్తుంది. మనం దైవం పట్ల విధేయత చూపాలి. కోవెల లోనైనా కనీసం సెల్ వాడకుంటే మంచిదిభగవంతుని వైపు కొద్ది సేపైనా అన్నీ మరచి ప్రశాంతంగా చూడాలి. ఏ ఆలోచనలు పెట్టుకోరాదు. అప్పుడే వ్యక్తి నిజమైన ప్రశాంతత పొందు తాడు.ప్రశాంతత ఒక్క కోవెలలో నే దొరుకుతుంది అనేది అపోహ. జన సంచారానికి దూరంగా, రణ గొణ ధ్వనులకు దూరంగా ప్రకృతిని ఆస్వాదిస్తూ గడపడం ఉత్తమం. సమస్యలు ఉన్నవారు రోజు కొంత సేపు ప్రకృతిని చూస్తూ ప్రశాంతతను అలవర్చు కోవాలి. ప్రకృతిని చూస్తూ ఉంటే కోపతాపాలు ఏవి వుండవు. అవి తొలగిపోతాయి.అదే ఉత్తమ జీవన విధానం.



-కనుమ ఎల్లారెడ్డి

## రవ్వ ఢోక్లా



**కావలసినపదార్థాలు**

బొంబాయి రవ్వ: రెండు కప్పులు, పుల్లటి పెరుగు: ఒక కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, ఉప్పు: తగినంత, చక్కెర: ఒక టీస్పూన్, ఆవాలు, నువ్వులు: అర టీస్పూన్ చొప్పున, నూనె: పావు కప్పు, కరివేపాకు: ఒక రెబ్బ, అల్లం: అంగుళం ముక్క, బేకింగ్ సోడా: పావు టీస్పూన్, బేకింగ్ పౌడర్: ఒక టీస్పూన్.

**తయారీ విధానం**

రవ్వను మిక్సీ జార్‌లో వేసి ఒక నిమిషంపాటు గ్రైండ్ చేసుకోవాలి. రెండు పచ్చిమిర్చి, అల్లం కచ్చాపచ్చాగా దంచుకోవాలి. ఒక గిన్నెలో రవ్వ, పెరుగు, ఉప్పు, చక్కెర, పచ్చిమిర్చి మిశ్రమం వేసి కొద్దికొద్దిగా నీళ్లుపోసి ఇడ్లీ పిండిలా కలిపి మూతపెట్టి పదినిమిషాలు పక్కన పెట్టాలి. నానిన పిండిలో బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా వేసి మరోసారి బాగా కలపాలి. ఒక గిన్నెకు నూనెరాసి రవ్వ మిశ్రమం వేసుకోవాలి.వెడల్పాటి కుక్కర్‌లో నీళ్లు పోసి, రవ్వమిశ్రమం వేసిన గిన్నెపెట్టిఆవి రిపై 20 నిమిషాలు ఉడికించాలి. బాగా ఉడికిన ఢోక్లాను చల్లారాక ముక్కలుగా కోయాలి. స్టవ్ మీద కడాయి పెట్టి రెండు టేబుల్ స్పూన్ల నూనె వేసి వేడయ్యాక ఆవాలు,నువ్వు లు, చీల్చిన పచ్చిమిర్చి, కరివే పాకు వేసి వేగిన పోపును ముక్కలుగా కోసుకున్న ఢోక్లాపై వేసుకుని కలుపుకొంటే ఘుమఘుమలాడే ఫలహారం సిద్ధం. □



## సహజ రంగులతో ..

వయసుతో సంబం ధం లేకుండా ప్రతి ఒక్కరూ చిన్నపిల్లలుగా మారిపోయే వేడుకంటే హోలీనే గుర్తొస్తుంది కదూ! ఎంత సేపు ఆడినా తనివి తీరదు... సమయమూ తెలియదు. ఒళ్లంతా రంగులతో నిండిపోతే మనసుకీ తెలియని ఉత్సాహం. మరి ఆ తరువాత? రంగుల్ని వదలగొట్టడానికి నానా తిప్పలు పడాలి. అంతేనా?




రంగుల్లోని రసాయనాల కారణంగా చర్మం. కురులు దెబ్బతింటాయి. కళ్లు, శ్వాస సంబంధిత సమస్యలూ ఎదురవుతాయి. కాబట్టి, సహజ రంగుల్నే వాడండి. ఇంట్లో తయారీ ఇబ్బంది అనుకుంటే ఆన్‌లైన్ సాయం తీసుకోండి. బోలెడు సంస్థలు వీటిని అందిస్తున్నాయి. పసుపు, గులాబీ రేకలు, వేప, బీట్రూట్, నేరేడు.... వీటిని ఉపయోగించి రంగుల్ని సిద్ధం చేస్తున్నారు. కావాల్సిన రంగులన్నీ దొరుకుతాయి. పైగా సహజ సిద్ధం. నచ్చినట్టుగా రంగుల కేళీ ఆడేసుకోవచ్చు. ఇది కదా ఆనందం. మరి ప్రయత్నిం చారా సహజ రంగులు! అడేద్దామా ఆరోగ్యంగా హోలీ?

## 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'
### 6న విడుదల : సుధీర్ శ్రీరామ్



మిస్సమ్మ, 'అదిరిందయ్యా చంద్రం' టాటా బిర్లా మధ్యలో లైలా లాంటి క్లాసిక్ ఎంటర్‌టైనర్స్ తర్వాత శివాజీ, లయ జంటగా నటించిన సినిమా'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసన్ని. 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' లాంటి విజయాల తర్వాత ఈటీవీ విన్‌తో కలిసి ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సమర్పిస్తున్న సినిమా

**మీ నేపథ్యం ఏమిటి?**

మా నేపథ్యం కడప. నాన్న పోస్ట్‌మాస్టర్. నాకు చిన్న పుటి నుండి సినిమాలంటే ఇష్టం. సినిమా సెలబ్రిటిలా నాకు ఓ గుర్తింపు రావాలని కోరిక ఉండేది. హ్యాపీడేస్ సినిమా చూసి ఇంజనీరింగ్ పూర్తి చేశాను. 2015 నుంచి సినీ పరిశ్రమలోకి ఉన్నాను. కొన్ని సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేశాను. అడవిశేష్ నటించిన ఎవరు సినిమాకు దర్శకత్వ శాఖలో పనిచేశాను.

**సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని చిత్రానికి శివాజీ గారిని హీరో ఎంచుకోవడానికి రీజన్?**

90స్ సినిమాలో శివాజీ గారిని చూడగానే మా నాన్న గుర్తొచ్చారు. సినిమా కథలు చెప్పే సమయంలో ఆయనకు ఎందుకు కథ చెప్పకూడదు? అనిపించి ఖిసాంప్రదాయిని సుప్పిని సుద్దపూసనిఖి కథతో శివాజీ గారిని అప్రోచ్ అయ్యాను. కథ వినగానే ఆయన ఈ కథను నేనే ప్రొడ్యూస్ చేస్తాను అన్నారు. ఆ మాట వినగానే ఎంతో హ్యాపీగా అనిపించింది.

**ఈ సినిమా ఎలాంటి కథాంశంతో ఉంటుంది?**

ఈ కథ క్రైమ్ కామెడీ. దర్శకుడు నెల్సన్ తెరకెక్కించే సినిమా తరహాలో ఉంటుంది. కో..కో.కోకిల, డాక్టర్ సినిమాలా డార్క్ కామెడీ ఉంటూ థ్రిల్లింగ్ నేపథ్యం ఉంటుంది.

**మొదట్లో ఈసినిమాను ఓటీటీలో డైరెక్ట్ స్ట్రీమింగ్ అన్నారు? ఇప్పుడు థియేటర్స్‌లో విడుదల చేస్తున్నారు ? ఎందుకని?**

ముందుగా థియేటర్ కోసమే అనుకున్నాం. అనుకున్నారు.లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయ్ థియేటర్‌లో విడుదలైన తరువాత ఈటీవీ విన్ వాళ్లకు ఎక్కడో ఈటీవీ విన్ వర్జినల్ మిస్ అవుతున్న ఫీలింగ్ కలిగింది. సో.. వాళ్లు ఇది మంచి సినిమా, ఈటీవీ విన్‌లో డైరెక్ట్‌గా స్ట్రీమ్ చేస్తే బాగుంటుందని అనుకున్నారు.

**ఈ సినిమా మేకింగ్ శివాజీ గారి ఇన్‌వాల్వ్‌మెంట్ ఎంత వరకు ఉంది?**

శివాజీ గారు ఇన్‌వాల్వ్‌మెంట్ కథలో ఎలాంటి మార్పులు చేయలేదు. ఆయన స్టయిల్‌లో డైలాగులు చెప్పేవాడు. ఆయన ప్రాపర్‌గా పాటల్లో ఇన్‌వాల్వ్ అయ్యాడు. పాయ సాంగ్ శివాజీ గారి సజేషన్‌తో చేశాం.

## 'పెద్ది' డబ్బింగ్ ప్రారంభించిన మెగా పవర్ స్టార్‌రామ్ చరణ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ పెద్ది సినిమా వేసవిలో గ్రాండ్ గా విడుదల కానున్న నేపథ్యంలో బజ్ నెక్స్ట్ లెవల్ కి చేసుకుంది. బుచ్చి బాబు సానా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మిస్తున్నారు.ఈ సినిమా ప్రమోషన్స్ లో ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఆస్కార్ అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ స్వరపరిచిన ఫస్ట్ షాట్ గ్లింప్స్, బ్లాక్ బస్టర్ ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి కి ట్రెమెండస్ రెస్పాన్స్ తో రికార్డులను బద్దలు కొట్టాయి.తాజాగా రామ్ చరణ్ 'పెద్ది' డబ్బింగ్ ప్రారంభించారు. పెద్ది పాత్రలో చరణ్ చెప్పిన 'ఏమది' డైలాగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. వీడియోలోబుచ్చి.. చికిరి పాటలో మోహిత్ చౌహాన్ వాయిస్ కి నువ్వు ఎంత యాక్టింగ్ చేశావంటే.. నువ్వు పాడావా ఆయన పాడాడా? అనే డౌట్ వచ్చిందయ్యా.. పెద్ది సెకండ్ సింగిల్ ఖిరై రై రారాఖి మార్చి 2న రిలీజ్ కాబోతోంది.ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్‌విజేత స్వరకర్త రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. పెద్ది ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమవు తోంది.

## 'విశ్వనాథ్ సన్స్' చిత్రీకరణ పూర్తి



సమష్టి కృషితో ప్రేక్షకులను కథలో లీనం చేసే గొప్ప ప్రపంచాన్ని తెరపై ఆవిష్కరి స్తున్నారు. సార్/వాతి, 'లక్కీ భాస్కర్' వంటి వరుస విజయాల తర్వాత ప్రముఖ నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య కలిసి మరో ప్రతిష్టాత్మక తమిళతెలుగు ద్విభాషా చిత్రాన్ని అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నిర్మితమవుతున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఎక్కడా రాజీ పడకుండా భారీ స్థాయిలో రూపుదిద్దు కుంటున్న 'విశ్వనాథ్ సన్స్' సినిమాపై అన్ని వర్గాల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. తారాగణం: సూర్య, మమిత బైజు, రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ జూలైలో ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు, ఉత్సాహం నెలకొనగా.. వాటిని రెట్టింపు చేసేలా త్వరలోనే టీజర్ విడుదల కానుంది. ప్రేక్షకులను గొప్ప సినీ అనుభూతిని అందించడం కోసం అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ఛాయాగ్రాహకుడిగా నిమిష్ రవి వ్యవహరిస్తున్నారు. ఎడిటింగ్ బాధ్యతలను నవీన్ నూలి నిర్వహిస్తున్నారు. కళా దర్శకుడిగా బంగ్లాన్ వ్యవహరి స్తున్నారు.

## 'పోలీస్ కంప్లైంట్'లో వరలక్ష్మి శరత్ కుమార్ లవ్ సాంగ్

సౌత్ ఇండియన్ టాలెంటెడ్ నటి వరలక్ష్మి శరత్ కుమార్, వెర్సటైల్ యాక్టర్ నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'పోలీస్ కంప్లైంట్. ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై, బాలకృష్ణ మహారాణా నిర్మిస్తున్న ఈ సినిమాలో వరలక్ష్మి శరత్ కుమార్ నవీన్ చంద్ర జంటపై చిత్రీకరించిన బ్యూటిఫుల్ మెలోడియస్ సాంగ్ "ప్రేమ ఓ ప్రేమ" అనే పల్లవితో మొదలైన ప్రేమ గీతాన్ని సీనియర్ జర్నలిస్టు ప్రభు లాంచ్ చేశారు. ఈ పాట అన్విక ఆడియోస్ ద్వారా రిలీజ్ అయింది. "ప్రేమ ఓ ప్రేమ" పాటకు సంగీతం సుధాకర్ మారియో సమకూర్చారు. ఈ పాట యూత్‌కు బాగా నచ్చుతుందని, ట్రెండింగ్‌గా నిలిచిపోతుందని, సూపర్ హిట్ లవ్ సాంగ్స్‌ల్లో ఈ పాట కూడా చోటు దక్కించుకుంటుందని దర్శకుడు సంజీవ్ మేగోటి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. హారర్ థ్రిల్లర్, అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కించినట్టు తెలిపారు. యాక్షన్, కామెడీ, రొమాన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్, నవీన్ చంద్ర, రాగిణి ద్వివేది, కృష్ణ సాయి, ఆదిత్య ఓం, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, రవిశంకర్, పృథ్వి, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్, దిల్ రమేష్ తదితరులు నటిస్తున్నారు.



## 'రాకాస' టీజర్ ఈవెంట్‌లో నిహారిక కొణిదెల



ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల 2024లో విడుదలైన కమిటీ కుర్రోళ్లు చిత్రంతో ఎన్నో అవార్డుల్ని, రివార్డుల్ని అందుకున్నారు. అలాంటి ఓ అద్భుతమైన సినిమా తరువాత జీ స్టూడియోస్ సమర్పణలో నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతగా ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి'రాకాస్థ మూవీని నిర్మించారు. మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ సినిమాను ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతోన్నారు. నిహారిక కొణిదెల మాట్లాడుతూ .. పింక్ ఎలిఫెంట్ నుంచి వచ్చే ప్రతీ కంటెంట్‌ను ఆడియెన్స్ ప్రేమిస్తూ, సపోర్ట్ చేస్తూనే ఉన్నారు.'రాకాస్థ చెప్పిన కథ నాకు వెంటనే నచ్చేసింది. మనందరినీ గతంలోకి తీసుకెళ్లేలా'కమిటీ కుర్రోళ్లు మూవీని నిర్మించాను. సినిమా ఏదైనా సరే ఎంటర్టైన్మెంట్ ఇవ్వాలన్నదే నా పింక్ ఎలిఫెంట్ ప్రొడక్షన్ లక్ష్యం. సంగీత్ శోభన్ మాట్లాడుతూ .. 'నిహారిక, మానస గారి వల్లే 'రాకాస' ఈ స్థాయికి వచ్చింది. ఆ ఇద్దరి వల్లే నేను ఈ స్థాయిలో నిలబడ్డాను. ఈ మూవీ కోసం ఆ ఇద్దరూ ఎంతో కష్టపడ్డారు. దర్శకురాలు మానస శర్మ మాట్లాడుతూ .. 'రాకాస' కోసం మేమంతా చాలా కష్టపడి పని చేశాం. నిహారిక వల్లే నేను దర్శకురాలిగా మారాను. నేను ఆమెకి ఎప్పుడూ రుణపడి ఉంటాను. జీ తెలుగు హెడ్ దివ్య మాట్లాడుతూ ..'పింక్ ఎలిఫెంట్‌తో కలిసి'రాకాస్థని చేయడం ఆనందంగా ఉంది. నిహారికతో కలిసి పని చేయడం మాకు ఎప్పుడూ సంతోషంగానే ఉంటుంది. సంగీత దర్శకుడు అనుదీప్ మాట్లాడుతూ ..రాకాస సినిమాలో మూడు పాటలుంటాయి. మూవీ రిలీజ్ తరువాత మరో పాటను విడుదల చేస్తాం.

## 'బ్యాండ్ మేళం' పల్లెలోని సందళ్లన్ని మీవే' రిలీజ్



'కోర్ట్థ చిత్రంలో హర్ష్ రోషన్, శ్రీదేవీ తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. మళ్లీ ఇప్పుడు వీరిద్దరూ కలిసి'బ్యాండ్ మేళంథ అంటూ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. బ్లాక్ బస్టర్ రచయిత కోన వెంకట్ నిర్మాణ సారథ్యంలో ఈ చిత్రం రూపు దిద్దుకుంది. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కావ్య, శ్రావ్య ఈ మూవీని నిర్మించారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని మార్చి 13న రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటి వరకు వదిలిన కంటెంట్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే.'బ్యాండ్ మేళంథ టీజర్,'తిప్పూ కుంటానవ్థ అనే పాట ఎంతగా వైరల్ అయ్యాయో అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు ఈ మూవీ నుంచి రెండో పాటను విడుదల చేశారు.'పల్లెలోని సందళ్లన్ని మీవ్థే అంటూ సాగే మెలోడీ పాటను మాస్ మహారాజా రవితేజ సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు. పల్లెలోని సందళ్లన్ని మీవే అంటూ సాగే ఈ బ్యూటీఫుల్ మెలోడీ పాటకు విజయ్ బుల్గానిన్ ఎంతో క్యాచీ ట్యూన్‌ను అందించారు.

## ఎస్.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

### మహిళ శక్తి..మహిళలే స్ఫూర్తి : డా.సూర శ్రీనివాసరావు



శ్రీకాకుళం, మార్చి 2 ప్రభాతవార్త : శ్రీకాకుళం నగరంలో జాబిలి రెస్టారెంట్ వద్ద సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గోడపత్రికను మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ ఆమె ఉన్న చోటే ఆశయం ఉంటుందని ఆమె ధైర్యమే కుటుంబానికి బలమని మహిళ ఎదిగితే సమాజానికి ఎదుగుదలని అదే మహిళ జీవితానికి పరమార్థమని అంతేకాకుండా మహిళ సహనం సాహసం సాధనమని ఈ సందర్భంగా ఆమె మహిళల పట్ల భావోద్వేగంతో మాట్లాడారు. తమ్ముడు డాక్టర్ సూర శ్రీనివాసరావు సమాజహితంకే కాకుండా మహిళా సంక్షేమం కొరకు ప్రాధాన్యత ఇస్తూ మహిళ ఆదర్శమూర్తి అని అటువంటి మహిళలకు చక్కటి గౌరవాన్ని ఇస్తూ 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తూ మహిళలకు చక్కటి గౌరవాన్ని ఇస్తున్నందుకు తమ్ముడు సూర శ్రీనివాసరావుకి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. అంతేకాకుండా ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సంఘ సేవకులు సేవా తత్పరులు డాక్టర్ సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలను ఓ యంత్రంలా కాకుండా మనకు జన్మనిచ్చిన భూదేవితో సమానంగా పూజించుకోవాలని అటువంటి చక్కటి అవకాశం ఈ 8వ తేదీన నాకు దక్కిందని నేను ఎప్పటినుంచో మహిళ శక్తి గురించి సామాజిక సేవలు అందించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వారికి ఈ కార్యక్రమం ద్వారా చక్కటి గౌరవాన్ని అందించేందుకే ఈ చిన్న ప్రయత్నమని డాక్టర్ సూర శ్రీనివాసరావు వేదికపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, కొవ్వాడి సుశీల, పద్మ, హైమ, రాధా, రోజా, ఈశ్వరమ్మ, జేసీఐ ఉషారాణి, కుసుమ, జ్యోతిర్మయి, హారీషా, రమాసత్యవతి, ప్రియాంక, వెంకట్ లక్ష్మి, జయమ్మ, రమా, శ్రీదేవి, న్యూబ్లడ్ బ్యాంక్ మణికంఠ, సాయిబాబా, సాయి సంతోష్‌తో పాటు పలు మహిళా సంఘ నాయకులు మరియు ఎన్జీవో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి



సీతంపేట, మార్చి 2 ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందిని టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి స్పష్టం చేశారు. సోమవారం టీడీపీ మండల కార్యాలయంలో ఐసిడిఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూదేవి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందిని అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందిని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 కోట్ల రూపాయలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని అన్నారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టింది. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5బి స్మార్ట్‌ఫోన్లు అందించిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు, సవర తోట మోఖలింగం. రాజా బాబు. సీడీపీఓ సిమ్మాలమ్మ, అరకు పార్లమెంట్ అంగన్వాడీ వర్కర్స్ అధ్యక్షురాలు వర్రీ వసుంధర దేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొరమోహన్‌రావు, మంగయ్య, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్లైన్లో వినతులు పరిష్కారం కాని సమస్యలు



సీతంపేట, మార్చి 2 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం శుక్రవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ వినతులు ఆన్లైన్లో స్వీకరించవలసింది పోయి ఆఫ్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. దీని మూలంగా సమస్యలు పరిష్కారం కావడం లేదని అర్జీదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమస్య ప్రాధాన్యతను బట్టి స్వీకరించిన వినతులు ఆన్లైన్లో నమోదు చేసి వాటిని పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అభిప్రాయం వ్యక్తమవుతుంది. గతంలో ప్రతి వినతి ఆన్లైన్లో నమోదు చేసి వాటి సమస్యలు పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు పంపించేవారు. దీంతో సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా జవాబుదారితనం ఉండడంతో వినతులు ఇవ్వడానికి అర్జిదారులు మొగ్గు చూపేవారు. ప్రస్తుతం వారంలో రెండు రోజులు గ్రీవెన్స్ నిర్వహించినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదని అర్జీదారులు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. దీంతో ఐటిడిఎలో నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ నామమాత్రంగానే జరుగుతున్నాయని సంబంధిత అధికారులు కూడా ప్రజా గ్రీవెన్స్‌కు పూర్తిస్థాయిలో హాజరు కాని పరిస్థితి ఉండడం దిగువ శ్రేణి సిబ్బంది గ్రీవెన్స్‌కు పంపించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ఆరోపణల వ్యక్తం అవుతున్నా వాస్తవానికి డివిజన్ స్థాయి అధికారులు గ్రీవెన్స్‌లో హాజరు కావలసిన నిబంధనలు ఉన్నప్పటికీ ఎవరు హాజరు కాని పరిస్థితి నెలకొంది.

## పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, మార్చి 2 (ప్రభాతవార్త)

పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ లకు స్వచ్ఛభారత్ పథకం కింద ప్రభుత్వం అందించే పుష్కాట్ ప్రారంభించడంతో పాటు చెత్త సేకరణకు ఉపయోగించే తోపుడుబళ్లను పంచాయతీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు నడుస్తున్నాయని అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుధ్య పనులు నిర్వహణ కోసం చెత్త సేకరణ కోసం పుష్కట్‌తో పాటు తోపుడు బళ్లను అందిస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా సకాలంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీపాన రామ్మోహన్రావు, ఈవోపీఆర్డి గోపాల్ రావు, నూకరాజు, గోండు రమణమూర్తి, అన్నెపు భాస్కరరావు, కార్యదర్శులు సీపాన హరీష్, బగాది నాగరాజు, హిమబిందు, గ్రామ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఒత్తిడి పెడుతూ ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ వాతావరణం దెబ్బ తీయొద్దు

### తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం

వీరఘట్టం, మార్చి 2 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల హాజరు విషయంలో ఒక నిమిషం ఆలస్యమైన అబ్సెంట్‌గా పరిగణిస్తామని విద్యాశాఖ చేస్తున్న ప్రకటన సమంజసం కాదని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మన్యం జిల్లా అధ్యక్షులు తాండ్రోతు జగన్నాధరావు, ప్రధాన కార్యదర్శి పొందూరు గోపన్న దొరలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో అమలులో ఉన్న 10 నిమిషాల గ్రేస్ పీరియడ్‌ను యథాతథంగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాల అసెంబ్లీ ముగిసి తరగతులు ప్రారంభమయ్యే సమయానికి గ్రేస్ పీరియడ్ ఇవ్వడం అవసరమని వారు సూచించారు. హాజరు నమోదు యాప్ సక్రమంగా పనిచేయని సందర్భాల్లో ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం తగదని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాలకు సమయానికి హాజరైనప్పటికీ సర్వర్ సమస్యలు లేదా ఇతర సాంకేతిక లోపాల వల్ల ఒక నిమిషం ఆలస్యంగా నమోదు అయితే అబ్సెంట్‌గా పరిగణిస్తామని చెప్పడం అత్యంత కఠిన నిర్ణయమని వారన్నారు. ఇటువంటి నిర్ణయాలు ఉపాధ్యాయుల్లో ఆందోళన కలిగించి, మానసిక ప్రశాంతతతో పనిచేసే వాతావరణాన్ని దెబ్బతీస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు చెబుతున్న ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అనే భావనకు ఈ నిర్ణయం విరుద్ధమని, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేసే విధానాలను ఉన్నత అధికారులు పునఃపరిశీలించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మహిళల భద్రతకే ప్రథమ ప్రాధాన్యం : ఎస్.ఐ. కె.వెంకటేశ్



కొత్తూరు, మార్చి 2 (ప్రభాతవార్త) :

మహిళలపై జరుగుతున్న నేరాలు, అగత్యాలను అరికట్టడమే లక్ష్యంగా స్థానిక శ్రీ వెంకట సాయి డిగ్రీ కళాశాలలో ఖినారీ శక్తిఖి అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. కొత్తూరు సబ్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు రక్షణ చట్టాలు, ప్రస్తుత సమాజంలో పొంచి ఉన్న ముప్పులపై విస్తృత అవగాహన కల్పించారు. ఎస్.ఐ. వెంకటేశ్ మాట్లాడుతూ, మహిళలు తమ రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆపద సమయంలో ఖిశక్తి యాప్ఖి ఏ విధంగా రక్షణ కవచంలా పనిచేస్తుందో విద్యార్థినులకు ప్రత్యక్షంగా వివరించారు. స్మార్ట్‌ఫోన్‌లలో ఈ యాప్‌ను పొందుపరుచుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయాన్ని తక్షణమే పొందవచ్చని సూచించారు. పెరుగుతున్న సాంకేతికతతో పాటు సైబర్ నేరాలు కూడా విస్తరిస్తున్నాయని, సోషల్ మీడియా వాడకంలో విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, సైబర్ వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని ధైర్యం చెప్పారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం వల్ల నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. పోలీసు శాఖ చేపట్టిన ఈ చొరవ పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సదస్సులు తమలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని అభిప్రాయపడ్డారు.

## ప్రజారోగ్యానికి పెద్ద పీట

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.. 22 మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



కోటబొమ్మాళి, మార్చి 2 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. నియోజ వర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఇప్పటివరకు 3 వందల మంది లబ్ధిదారులకు రూ.3 కోట్లను ఆర్థిక సహాయం కింద అందించిన విషయం విధితమే. ఈ సందర్భంగా 22 మంది లబ్ధిదారులకు సుమారు రూ.19 లక్షల నగదు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆరోగ్యంపై పూర్తి భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స అందించేందుకు అవసరమైనంత నిధులు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పేద ప్రజల వైద్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అనేక నిరుపేద కుటుంబాల్లో ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని తెలిపారు.

## మత్స్యకార కుటుంబానికి 5లక్షల ఆర్థిక సాయం అందజేత

మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి అన్నారు. జీవనాధారమైన సముద్ర వేటకు వెళ్లి ప్రమాదవసత్తు మరణించిన సంతబొమ్మాళి మండలం పిట్టవాని పేట గ్రామానికి చెందిన మత్స్యకారుడు గొర్లె రామారావు కుటుంబానికి మత్స్యకారుల సేవలో భాగంగా రూ.5 లక్షల చంద్రన్న మత్స్యకార బీమా నగదు చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలు కోల్పోయిన మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తుందని అన్నారు.

### స్వచ్ఛ గ్రామాలే లక్ష్యం:

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఆశయమని మంత్రి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్ఫూర్తిని పల్లెలకు సైతం విస్తరింపజేసేందుకు ప్రభుత్వం కొత్త ఆలోచన చేసింది. అందులో భాగంగా స్వచ్ఛ రథం ప్రవేశపెట్టి ప్రజలకు ఆరోగ్యవంతమైన, సౌకర్యవంతమైన జీవనం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందనని అన్నారు. నందిగాం మండలం కాపు తేంబూరు గ్రామానికి కేటాయించిన స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, ఆర్డిఓ ఎం.కృష్ణమూర్తి, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, పిఎసిఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మి, కామేశ్వరరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు చింతాడ చంద్రశేఖర్, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ధర్మరాజ్ పాత్రో, తదితరులు పాల్గొన్నారు.

## నూనె గింజల సాగులో రైతుల అవగాహన పెంచుకోవాలి



కోటబొమ్మాళి, మార్చి 2, (ప్రభాతవార్త):

నూనె గింజల సాగులో రైతులు అవగాహన పెంచుకోవాలని టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహన రావు అన్నారు. ఆయన సోమవారం మండలం హరిచంద్ర పురం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేరుశనగ పంటలో తీసుకోవలసిన సస్యరక్షణ ఎరువులు యాజమాన్యంపై రైతులకు పలు సూచనలు చేశారు. వేరు శెనగ సాగు ఒక చదరపు మీటర్‌కు 33 మొక్కలు ఉండేటట్లు చూసుకోవలన్నారు. మండల వ్యవసాయ అధికారి ఎస్.గోవిందరావు, యంపి ఈ ఓ టి.లావణ్య, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం :ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, మార్చి 2 ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం అత్యంత సానుకూల దృక్పథంతో ఉందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం విజయవాడలో అంగన్వాడీలు చేపట్టబోయే ధర్నా నేపథ్యంలో ఆయన స్పందిస్తూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గతంలో అంగన్వాడీ వేతనాలను రెండుసార్లు పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఇప్పుడు కూడా ప్రతినెలా 1 న వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, గతంలో ఉన్న వేతనాల ఆలస్యానికి ప్రభుత్వం శాశ్వతంగా చెక్ పెట్టిందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేలు మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. దీనివలన మినీ అంగన్వాడీ కార్యకర్తల టీచర్లగా పదోన్నతి పొంది పూర్తి వేతనాలు పొందుతారని, అదనంగా మరో 5 వేలు మంది సహాయకులను నియమించబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో 58,204 అంగన్వాడీలకు రూ 75 కోట్ల వ్యయంతో 5 జీ స్మార్ట్ ఫోన్లు చేశామని, అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో టీవీలు, ఆర్ఓ ప్లాంటు, ఇండక్షన్ స్టవ్‌లు, నాణ్యమైన వంట సామగ్రి వంటి ఆధునిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్ ఉన్న గ్రాట్యుటీ కలని కూడా ఎన్డీఏ ప్రభుత్వం నెరవేరుస్తూ 2025 బడ్జెట్‌లో రూ.20 కోట్లు కేటాయించిందన్నారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన 11 డిమాండ్లులో ఇప్పటికే 9 డిమాండ్లను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని, వేసవిలో 15 రోజులు సెలవులు, ఆటవస్తువులు, బోధన చార్టుల వంటి సౌకర్యాలను ఎన్ డి ఏ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ఆర్థికంగా దివాలా తీసినప్పటికీ, ఆ ఇబ్బందులను అధిగమిస్తు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రాధాన్యతనిస్తున్నారు.

## మన శంకర వరప్రసాద్ అర్ధ శత దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, మార్చి 2 ప్రభాతవార్త:

పూర్ణ థియేటర్‌లో 50 రోజులు పండగ మెగాస్టార్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఇచ్ఛాపురం ఎం.తోటూరు పూర్ణ థియేటర్‌లో మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ సినిమా విజయవంతంగా 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి అభిమానులు థియేటర్ వద్ద సంబరాలు సరుపుకున్నారు. థియేటర్ యజమాని పూర్ణ చంద్ర రౌలోకి ఘన సన్మానం చేశారు .అనంతరం 50 రోజులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి అభిమానులు కె.ప్రసాద్, అలీం ఖాన్, సుగ్గు ప్రేమ్ కుమార్, తిప్పన జనార్దనరెడ్డి, అజ్జు, పుణ్యవాసులు, ఎన్.రఘు, అర్.వాసు, నరేష్, కె.దుర్యోధన కె.బైరాగి, కె.భాస్కర్ పాల్గొన్నారు.

## ఎర్ర చెరువులో అక్రమ నిర్మాణాన్ని ఆపండి



ఇచ్ఛాపురం, మార్చి 2 ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధి దాసన్నపేట జంక్షన్ నుండి వికె పేట రోడ్డు వరకు ఎర్ర చెరువు ఆక్రమణలకు గురౌతుందని పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు నందికి జాని తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్సుల్‌లో కమిషనర్ ఎన్.రమేష్‌కి వినతిపత్రం అందజేశారు. రెస్టారెంట్ నిర్మాణం నిమిత్తం అనుమతులు లేకుండా చెరువు గర్భంలో రెండు అంతస్థుల బహుళ నిర్మాణం చేపట్టి వెనుక వైపు ఆక్రమణలు కు పాల్పడుతున్నారని పిర్యాదు చేసారు.వెంటనే నిర్మాణాన్ని నిలిపి వేసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## సంతబొమ్మాళిలో బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం

సంతబొమ్మాళి, మార్చి 2 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం గవర్నమెంట్ హైస్కూల్‌లో బాలికల భద్రతపై టెక్కలి సబ్ డివిజన్ శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం ముఖ్యంగా బాలికలు వారి యొక్క చదువుపై దృష్టి పెట్టి బాగా చదవడానికి, వారు ఏదైనా ఇబ్బందికర పరిస్థితులలో ఉన్నప్పుడు పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ 181, 112 మరియు 1091, నెంబర్లు యొక్క వినియోగం గూర్చి, వేధింపులు గృహహింస, అంతేకాకుండా 1930 సైబర్ మోసానికి గురైనట్లయితే ఈ నెంబర్‌కు మరియు మాదకద్రవ్యాలు సరఫరా వినియోగం కోసం 1972, 1098 బాల్య వివాహాలు బాల కార్మికుల కొరకు విద్యార్థినిలకు తెలియపరచడం జరిగింది, అంతేకాకుండా బాల బాలికలకు గేమ్స్ ఆడించడం జరిగింది. ఎం.గిరిధర్ హెడ్ కానిస్టేబుల్ టెక్కలి, కె గణేష్ హెడ్ కానిస్టేబుల్ కోటబొమ్మాళి, కె.రమణమ్మ, సారవకోట ప్రధానోపాధ్యాయులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఆకట్టుకున్న హారిక 'హరికథ'



కోటబొమ్మాళి, మార్చి 2 (ప్రభాతవార్త):

ఫిబ్రవరి 1 నుండి 3 వరకు జరుగుతున్న కొత్తపల్లి శ్రీ శ్రీ శ్రీ రాధాకాంత స్వామి డోలోత్సవాలలో భాగంగా మొదటి రోజు కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పిల్లలు ప్రదర్శించిన సీతా స్వయంవరం అనే హరికథా గానం విశేషంగా ఆకట్టుకుంది. అంతరించిపోతున్న హరికథ, ఒగ్గుకథల ద్వారా విలువలను, తెలుగు మాధుర్యాన్ని చెవులకు విన సొంపుగా దైవ కార్యాలలో ఈ రోజుల్లో కూడా ప్రాధాన్యత ఇస్తున్న పిల్లలపై ప్రశంసల వర్షం కురిపించారు. డ్రగ్స్ వద్దు అంటూ చెప్పిన ఒగ్గుకథ, 'జస్ట్ సే నో' అని చెప్పే నాటికను ప్రేక్షకులు ఆనందించారు. ఇలాంటి వేదికలద్వారా ప్రభుత్వ బడులలో ప్రవేశాల పెంపుకు కృషి చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు కొర్లం శాంతి కుమారి చెప్పారు. కళావిలువల పునరుజ్జీవనంకు కృషి చేస్తున్న గైడ్ టీచర్ షణ్ముఖ మాస్టర్ సేవలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## బాలికల భద్రతపై డిఎస్పీ అవగాహన



సీతంపేట, మార్చి 2 ప్రభాతవార్త

బాలికల భద్రతపై పాలకొండ డిఎస్పి రాంబాబు అవగాహన కల్పించారు. సోమవారం సీతంపేట కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బ్యాడ్ టచ్ గుడ్ టచ్, పోక్స్ చట్టం మహిళల భద్రత సైబర్ క్రైమ్ బాల్యవివాహాలు గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వై.అమ్మన్నరావు ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.మారువాడలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



సంతబొమ్మాళి, మార్చి 2 ప్రభాతవార్త:

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ పరిధిలోని ఎం.మరువాడ గ్రామంలో రూ.2,40,000 వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్లకు సోమవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ రోడ్డు నిర్మాణానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దానురాజు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.గ్రామ అభివృద్ధి కోసం రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువసేన టీం సభ్యులు పాల్గొన్నారు.

## అసలైన స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పాతపట్నం వీధుల్లోనే కనిపిస్తుంది

### వైకాపా సీనియర్ నాయకులు బి.నారాయణమూర్తి



పాతపట్నం, మార్చి 2 ప్రభాతవార్త:

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో నెలకొన్న పారిశుధ్య సమస్యలపై ఉత్తరాంధ్రా చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి నారాయణమూర్తి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని పలు వీధులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు కేవలం ప్రచార ఆర్భాటమే తప్ప, అందులో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మేజర్ పంచాయతీలోని అనేక వీధుల్లో డ్రైనేజీలు పూడికతో నిండిపోయి, మురుగునీరు రహదారులపైకి వస్తోందన్నారు. దీనివల్ల దుర్వాసన వ్యాపించడమే కాకుండా దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులపై స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా అంటూ తిరగడమే కానీ లోపలి వీధుల్లోకి వచ్చి చూస్తే అసలైన స్వచ్ఛ సామ్రాజ్యం కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. పంచాయతీ అభివృద్ధికి నిధులు వస్తున్నా, పనులు చేయడానికి నిధులు లేవని అధికారులు చెప్పడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. వెంటనే డ్రైనేజీల్లో పూడిక తీయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని నారాయణ మూర్తి డిమాండ్ చేశారు. అలాగే జాతీయ రహదారిపై మూగజీవాల సంచారాన్ని నియంత్రించి ప్రమాదాలను అరికట్టాలన్నారు. వీధుల్లో తాగునీరు, విద్యుత్ దీపాలు వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు, ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## గున్నయ్య కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



కవిటి, మార్చి 2 ప్రభాతవార్త

మండలంలోని కుసుంపురం మాతృమూర్తి యువజన సేవా సంఘం స్థానికంగా ఉన్న కుత్తుమ గున్నయ్య కుటుంబానికి అండగా నిలిచింది.గున్నయ్య కుటుంబానికి అన్నపూర్ణ అమృతహస్తం పేరుతో నెలకు సరిపడ నిత్యాసర సరుకులు ( బియ్యం ప్యాకెట్, మంచినూనె, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు మొదలయిన ఇతర నిత్యావసర సరుకులు అందించింది. కార్యక్రమం లో సంఘం అధ్యక్షుడు అంగ సురేష్, కార్యదర్శి ఆశిష్, సభ్యులు సింధుల మోహన్, భాష, ప్రదీప్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలే మహారాణులు : ఎస్ఐ షణ్ముఖరావు



వీరఘట్టం, మార్చి 2 ప్రభాతవార్త

మహిళలే మహారాణులని, అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను గౌరవించాలని ఇది అందరూ బాధ్యతని స్థానిక ఎస్సై షణ్ముఖరావు అన్నారు సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ గాయత్రి కాలేజీలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సృష్టికి మూలకర్త మహిళ అని అటువంటి మహిళలను మనమంతా గౌరవించి, సత్కరించాలని ఆయన పిలుపు నిచ్చారు ఇటువంటి వేడుకలను ఈ కళాశాలలో నిర్వహించడం మహిళల పట్ల వారికున్న గౌరవానికి ఇదే నిలువెత్తు నిదర్శనమని ఆయన కొనియాడారు. కళాశాలలో ఈ సందర్భంగా పలు పోటీలను నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్ఐ షణ్ముఖరావు చేతుల మీదుగా వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ లోకేష్‌తో పాటు అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ఇచ్ఛాపురం, మార్చి 2 ప్రభాతవార్త:



శ్రీకాకుళం జిల్లా పార్టీ ఆఫీసులో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని, మహిళా సాధికారత లక్ష్యంగా ప్రిపరేటరీ మీటింగ్ శ్రీకాకుళం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఎలా మరింత అర్థవంతంగా, ప్రజలకు చేరువగా నిర్వహించాలనే అంశాలపై విస్తృతంగా చర్చించి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. మహిళా దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశానికి మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం లో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ , జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ విజయ, మాజీ శ్రీకాకుళం మున్సిపల్ ఛైర్పర్సన్ మెంటాడ పద్మావతి, శ్రీకాకుళం యువ నాయకులు ధర్మాన రామ మనోహర్ నాయుడు, అందవరపు సూర్య బాబు, శ్రీకాకుళం జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉలాల భారతి దివ్య, జిల్లా మహిళా విభాగం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

03-03pg10.qxd OK:03-03pg10.qxd 1/1/02 6:20 AM Page 1



# ఒక్క కప్! 4జట్లు!!

## సంగ్రామానికి రంగం సిద్ధం | సెమీఫైనల్లో అసలు పరీక్ష



### సిక్స్‌ల మోత

పొట్టి ప్రపంచకప్‌లో సిక్కుల మోత మోగుతోంది. స్టేడియాలు సిక్స్‌లతో హోరెత్తుతున్నాయి. బ్యాట్స్‌మన్ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నారు. సిక్స్‌లు, ఫోర్ల పరంగా ఈ ప్రపంచకప్ రికార్డు సృష్టిస్తోంది. ఇప్పటివరకు ఏకంగా 699 సిక్స్‌లు, 1340 బౌండరీలు పారాయి. వెస్టిండీస్ హిట్‌మ్యాన్ షిమ్రాన్ హిట్మెర్ సిక్స్‌ల మోత మోగించాడు. బౌలర్లకు చుక్క చూపిస్తూ 19 సిక్స్‌లతో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఫర్హాన్ 18 సిక్స్‌లు, మరో 37 బౌండరీలు బాదాడు. రికల్టన్(సౌతాఫ్రికా), షనక(శ్రీలంక) చెరో 15 సిక్స్‌లు.. సికిందర్ రజా(జింబాబ్వే), రూథర్ ఫోర్డ్(వెస్టిండీస్), జేసన్ హోల్డర్(వెస్టిండీస్) తలా 13 సిక్స్‌లు...అలెన్(న్యూజిలాండ్), విల్ జాక్స్(ఇంగ్లాండ్), బ్రెవిస్(సౌతాఫ్రికా), హార్దిక్ పాండ్యా(భారత్), ఇషాన్ కిషన్(భారత్) తలా 12 సిక్స్‌లు సాధించారు. శివమ్ దూబే ఇప్పటి వరకు 11 సిక్స్‌లు బాదాడు.



### 5 శతకాలు

టీ20 ప్రపంచకప్‌లో శతకాల మోత తక్కువే. కేవలం అయిదు సెంచరీలే నమోదయ్యాయి. అందులో రెండు సెంచరీలు పాక్ ఓపెనర్ ఫర్హాన్ ఖాతాలో ఉన్నాయి. నమీబియా, శ్రీలంకలపై సెంచరీల మోత మోగించాడు. ఇక కెనడా యువరాజ్(110), శ్రీలంక ప్లేయర్ నిశాంక(100), ఇంగ్లాండ్ కెప్టెన్ బ్రూక్(100) సెంచరీలు చేశారు. మరో నలుగురు సెంచరీల దరిదాపుల్లోకి వచ్చారు. ఈ టోర్నీలో ఎక్కువ రన్స్ చేసిన బ్యాట్స్‌మెన్లలో ఫర్హాన్(383) టాప్ ప్లేస్‌లో ఉన్నారు. అతను 7 మ్యాచ్‌ల్లో 160.25 స్ట్రయిక్ రేట్‌తో 383 రన్స్ చేశాడు. అందులో 2 సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. జింబాబ్వే ప్లేయర్ బెన్నెట్ ఆరు మ్యాచ్‌ల్లో 134.56 స్ట్రయిక్ రేట్‌తో 292 రన్స్, దక్షిణాఫ్రికా కెప్టెన్ ఆడమ్ మార్‌క్రమ్ 7 మ్యాచ్‌ల్లో 175.16 స్ట్రయిక్ రేట్‌తో 286 రన్స్ సాధించారు.






**కోల్‌కతా:** భారత్, శ్రీలంక అతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ చివరి అంకానికి చేరుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియాతో పాటు దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ సెమీస్ చేరుకున్నాయి. సూపర్8 గ్రూప్1 నుంచి దక్షిణాఫ్రికా, భారత్.. గ్రూప్2 నుంచి ఇంగ్లాండ్, న్యూజిలాండ్ సెమీఫైనల్లో ప్రవేశించాయి. గ్రూప్1లో టాపర్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా.. గ్రూప్2లో రెండో స్థానంలో నిలిచిన న్యూజిలాండ్‌తో మార్చి 4న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్‌లో తొలి సెమీఫైనల్ ఆడనుంది. గ్రూప్1లో రెండో స్థానం పొందిన టీమిండియా... గ్రూప్2 టాపర్ ఇంగ్లాండ్‌తో మార్చి 5న ముంబై వాంఖడేలో తలపడనుండి.అసలు సిసలు పరీక్ష ఎదుర్కోనుంది. ఫైనల్ మార్చి 8న అహ్మదాబాద్‌లో జరగనుంది.

**కూనలే అయినా సంచలనాలు**

ఫిబ్రవరి 7న మొదలైన పొట్టి క్రికెట్ ప్రపంచకప్ పలు సంచలనాలకు వేదికగా నిలిచింది. మొత్తం 20 జట్లు తలపడగా... 8 జట్లు సూపర్8కు వచ్చాయి. మేటి జట్లలో ఒకటైన ఆస్ట్రేలియా గ్రూప్ స్టేజ్‌లోనే ఇంటిదారి పట్టగా.. జింబాబ్వే, వెస్టిండీస్ సంచలన విజయాలతో సూపర్8కు చేరి ఆశ్చర్యపరిచాయి. ముఖ్యంగా ఆస్ట్రేలియా, అతిథ్య శ్రీలంకలను ఓడించి సర్‌ప్రైజ్ విక్టరీలు సాధించిన జింబాబ్వే.. అదే జోరును సూపర్8లో కనబరచలేకపోయింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ పరాజయాలే చవిచూసింది. వెస్టిండీస్ మాత్రం జింబాబ్వేపై గెలుపొంది.. భారత్, దక్షిణాఫ్రికా చేతుల్లో ఓడింది.

టీ20 ప్రపంచకప్ అతిథ్య జట్లలో ఒకటైన శ్రీలంక... సొంతగడ్డపై బోల్తా కొట్టింది. గ్రూప్ స్టేజ్‌లో మూడు విజయాలతో సూపర్8కు వచ్చిన లంకేయులు... ఇక్కడ మాత్రం నిరాశాజనక ఆటతీరుతో మూడు సూపర్8 మ్యాచ్‌ల్లోనూ ఓడింది. ఇక పాకిస్థాన్... గ్రూప్ స్టేజ్‌లో దయాది భారత్ చేతిలో షాక్ తింది. నిలకడలేమీ ఆటతీరుతో నిరుత్సాహపరిచింది. సూపర్8లో న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షార్పణం అవడం ఆ జట్టు సెమీస్ ఆశలపై ప్రభావం చూపింది. ఇంగ్లాండ్ చేతిలో ఓడినా తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో శ్రీలంకను ఓడించింది. మూడు పాయింట్లతో న్యూజిలాండ్‌తో సమంగా నిలిచింది. అయితే మెరుగైన నెట్ రన్‌రేట్ విషయంలో వెనకబడి పాకిస్థాన్... సెమీస్ పోరుకు ముందే వైదొలిగింది.



### వికెట్ల పంట

పొట్టి క్రికెట్ అంటే బ్యాట్స్‌మెన్ డామినేట్ గేమ్. కానీ ఈ ప్రపంచకప్‌లో బౌలర్లు కూడా తమవంత రోల్ పోషిస్తున్నారు. తమదైన రోజు బ్యాట్స్‌మెన్ గుండుల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఈ టోర్నీలో ఇప్పటివరకు వికెట్ టేకర్లుగా అమెరికా బౌలర్ వాన్ స్కాల్‌విక్, జింబాబ్వే బౌలర్ ముజర్బాని నిలిచారు. అమెరికా బౌలర్ నాలుగు మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీయగా అందులో రెండు సార్లు 4 వికెట్ల ఘనత ఉంది. ముజర్బాని 6మ్యాచ్‌ల్లో 13 వికెట్లు పడగొట్టారు. తరువాతి స్థానంలో 12 వికెట్లతో సౌతాఫ్రికా పేసర్ ఎంగిడి, టీమిండియా ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉన్నారు. బాచ్(సౌతాఫ్రికా), తీక్షణ(శ్రీలంక), అదిల్ రషీద్(ఇంగ్లాండ్), జాన్సెన్(సౌతాఫ్రికా) 11 వికెట్లతో తరువాతి స్థానంలో ఉన్నారు. యార్కర్ల కింగ్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా వికెట్ల వేటలో ఉన్నాడు. ఆరు మ్యాచ్‌ల్లో ఇప్పటివరకు 9 వికెట్లు తీశాడు.



### పరుగుల వరద

టీ20 ప్రపంచకప్‌లో పరుగుల వరద పారుతోంది. పలు జట్లు భారీ స్కోర్లు నమోదు చేస్తున్నాయి. ఇప్పటివరకు 11 సార్లు 200 ప్లస్ స్కోర్లు నమోదయ్యాయి. టీమిండియా రెండు సార్లు, శ్రీలంక 2 సార్లు 200మార్క్ దాటింది. టీ20 ప్రపంచకప్‌లో హైయెస్ట్ స్కోరు భారత్ ఖాతాలో ఉంది. చెన్నైలో జింబాబ్వేపై సూపర్8 మ్యాచ్‌లో టీమిండియా 4 వికెట్లకు 246 రన్స్ చేసింది. గ్రూప్ స్టేజ్‌లో నమీబియాపై ఢిల్లీలో సూర్య సేన చెలరేగి 209 రన్స్ చేసింది. ఇక జింబాబ్వేపై వాంఖడేలో వెస్టిండీస్ 6 వికెట్లకు 254 రన్స్ సాధించింది. ఇది ఈ టోర్నీలో సెకండ్ హయ్యెస్ట్ టీమ్ స్కోరు. శ్రీలంక కూడా రెండుసార్లు 200 ప్లస్ స్కోరు చేసింది. ఒమన్‌పై 225 రన్స్, పాకిస్థాన్‌పై 212 రన్స్ చేసింది. ఇక ఐర్లాండ్, పాకిస్థాన్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, స్కాట్లాండ్, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ తలా ఒకసారి 200 మార్కు దాటాయి.

### ఆఫ్ఘనిస్తాన్‌తో ఆరేళ్ల తర్వాత టెస్ట్

**ముంబై:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో ఎనిమిదేళ్ల తర్వాత టెస్ట్ మ్యాచ్ ఆడబోతోంది. దక్షి ణాఫ్రికా చేతిలో వైట్‌వాష్‌తో రేసులో వెనకబడిన టీమిండియా... జూన్‌లో సొంతగడ్డ పైనే ఆఫ్ఘనిస్థాన్‌తో తలపడనుంది. రెండు ఫార్మాట్ల సిరీస్ కోసం భారత్‌కు రానుంది. ఏకైక టెస్టు మ్యాచ్‌తో పాటు మూడు వన్డేల సిరీస్‌లో భారత్, అఫ్ఘన్ తలపడనున్నాయి. టెస్ట్ మ్యాచ్ జూన్ 6 నుంచి న్యూఛండీఘర్‌లో ఆడనుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి వన్డే జూన్ 14న ధర్మశాలలో, రెండో వన్డే జూన్17న లక్నోలో, మూడో వన్డే జూన్20న చెన్నైలో జరగనుంది. ఈ మేరకు భారత క్రికెట్ బోర్డు సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. రెండు జట్ల మధ్య ద్వైపాక్షి క సిరీస్ చివరగా 2024లో జరిగింది. ఇక 2018లో చిన్నస్వామి స్టేడియంలో జరిగిన టెస్ట్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై ఇన్నింగ్స్ 262 పరు గుల తేడాతో టీమిండియా నెగ్గింది. సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియాతో ఏకైక టెస్టు ఆడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు పేర్కొంది.

### ఒక్కో క్రికెటర్‌పై 17 లక్షల జరిమానా

**ఇస్లామాబాద్:** టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థానీ క్రికెటర్ల చెత్త ప్రదర్శనకు గాను ఆదేశ క్రికెట్ బోర్డు కన్నెర్ర చేసింది. ఒక్కో ప్లేయర్‌పై 17 లక్షల జరిమానా విధించింది. మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్, పేస్ బౌలర్ షహీన్ అఫ్రీది, ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్‌పైన కూడా ఫైన్ వేసింది. ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో సరైన ఆటతీరును ప్రదర్శించని క్రికెటర్లకు ఈ జరిమానా వేసినట్లు తెలుస్తోంది. చక్కని ప్రదర్శన చేసిన ప్లేయర్లకు జరిమానా నుంచి మినహాయింపు ఇచ్చింది. చెత్త పర్ఫార్మెన్స్‌ను ఏమాత్రం సహించేది లేదని పీసీబీ వెల్లడించింది. భవిష్యత్తులో మెరుగైన ఆటను ప్రదర్శించిన క్రికెటర్లకు మాత్రమే ప్రోత్సాహకాలు ఉంటాయని పీసీబీ చెప్పింది. పొట్టి ప్రపంచకప్‌లో పాకిస్థాన్.. సెమీస్ చేరడంలో విఫలమైంది. గ్రూప్ స్టేజ్‌లో టీమిండియా చేతిలో చిత్తు చిత్తుగా ఓడింది. ఇటీవలి ఆసియాకప్‌లోనూ మూడుసార్లు తలపడితే పాక్‌కు భారత్ చేతిలో ఓటములే ఎదురయ్యాయి. దీనికి తోడు శ్రీలంకపై భారీ తేడాతో గెలవాల్సిన మ్యాచ్‌లో పాక్ బౌలర్లు చేజేతులా అవకాశాన్ని చేజార్చారు. దీంతో పాక్ క్రికెటర్లపై ఆ దేశం అభిమానులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మాజీలు కూడా ఆటగాళ్లపై ఫైరవుతున్నారు.

**వాణిజ్యం**




# పింఛన్ వడ్డీరేటు ఈసారి 8.25శాతమే!

**న్యూఢిల్లీ, మార్చి 2:** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ( ఈపీఎఫ్)పై ఇచ్చే వడ్డీని ఉద్యోగులు భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వడ్డీ రేటును 8.25 శాతంగా కొనసాగించాలని ఈపీఎఫ్ఓ నిర్ణయించింది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాన్‌సుఖ్ మాండవీయ అధ్యక్షతన సోమవారం జరిగిన 239వ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు (సిబిటి) సమావేశంలో వరుసగా మూడో ఆర్థిక సంవత్సరంలోనూ వడ్డీ రేటును మార్చకపోవడం గమనార్హం. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లోనూ పీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతంగానే అందించారు. ఈసారి పీఎఫ్ వడ్డీ రేటు తగ్గిస్తారనే అంచనాలు ఉన్నప్పటికీ ఎలాంటి మార్పులు చేకుండా ఊరట కల్పించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రావిడెంట్ ఫండ్‌కు చెల్లించే డబ్బులకు 8.25 శాతం వడ్డీ రేటు ఇవ్వాలని సోమవారం జరిగిన సమావేశంలో సీబీటీ నిర్ణయం తీసుకుంది. వడ్డీ రేటుకు సంబంధించి సీబీటీ ప్రతిపాదనలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపిస్తారు. ప్రభుత్వం అధికారికంగా వడ్డీ రేటును నోటిఫై చేస్తుంది. ఆ తర్వాత ఈపీఎఫ్ చందాదారు అకౌంట్లకు వడ్డీ మొత్తం జమ చేస్తారు. ప్రస్తుతం ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లో 7 కోట్ల మందికిపైగా చందాదారులు ఉన్నారు. 2022 23 ఆర్థిక సంవత్సరంలో భవిష్య నిధిపై వడ్డీ రేటు 8.15 శాతంగా నిర్ణయించారు. ఆ తర్వాత 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8.25 శాతానికి పెంచారు. అప్పటి నుంచి ఈ వడ్డీ రేటులో ఎలాంటి మార్పులు చేయలేదు. వరుసగా మూడో ఆర్థిక సంవత్సరంలో పీఎఫ్ వడ్డీ 8.25 శాతంగా యథాతథంగా కొనసాగిస్తున్నారు. మరోవైపు.. ఇనాక్టివ్‌గా ఉన్న ఈపీఎఫ్ ఖాతాల్లోని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించి సైతం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. తొలి దశలో రూ. 1000 కంటే తక్కువ మొత్తాలు ఉన్న 1.33 లక్షల అకౌంట్లను గుర్తించారు. అందులో ఉన్న రూ. 5.68 కోట్లను సెటిల్ చేయనున్నారు. ఆ తర్వాత రూ. 1000 పైన బ్యాలెన్స్ ఉన్న అకౌంట్లను గుర్తించి వారి వారి బ్యాంకు ఖాతాల్లో ఆ సొమ్మును జమ చేయనున్నారు. కేంద్ర కేబినెట్ సైతం ఇటీవలే ఈ విషయంపై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నిష్క్రియంగా ఉన్న పీఎఫ్ ఖాతాల్లో సొమ్ము పేరుకుపోతున్న క్రమంలో ఆయా డబ్బులను వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు.

### భారీగా క్షీణించిన భారత్‌రూపాయి

**డాలర్ వర్సెస్ రూపాయి 91.50**

**ముంబయి, మార్చి 2:** డాలర్‌తో రూపాయి చెలామణీ భారత నష్టం చవిచూసింది. ఒక్కసారిగా 42 పైసలు క్షీణించి సోమవారం ట్రేడింగ్‌ముగిసేనాటికి 91.50గా స్థిరపడింది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌పై జరిపిన సంయుక్త దాడులు రూపాయి చెలామణిపైనా ప్రభావంచూపించాయి. ముడిచమురుధరలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో అమెరికా డాలర్‌కు డిమాండ్ భారీ ఎత్తున పెరిగింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలోను, విదేశీ ఫండ్స్ ఇన్వెస్టర్లుకూడా భారీగా విత్‌డ్రాచేయడంతో భారత కరెన్సీ క్షీణించింది. విత్‌డ్రాలన్నింటికీ డాలర్ కరెన్సీ చెల్లింపుల వ్యవస్థ కావడంతో డిమాండ్‌పెరిగి ఇతర కరెన్సీలన్నీ ఒత్తిడికి లోనయ్యాయి. అందులోభాగంగానే భారత్ రూపాయిపైనా ఈ ప్రభావంచూపించింది. ఇంటర్‌బ్యాంకు విదేశీ కరెన్సీ ఎక్స్ఛేంజి రేటు ప్రకారం రూ. 91.23వద్ద ప్రారంభం అయి కనిష్టంగా ఇంట్రాడేలో 91.65వదదకు కూడా చేరింది. చివరకు 91.50వద్దముగిసింది. 42 పైసలు భారీగా క్షీణించినట్లు తేలింది. శుక్రవారం కూడా రూపాయి 17 పైసలు నష్టపోయి 91.08 వద్ద స్థిరపడింది. విదేశీ ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణ, రాత్రికిరాత్రే చమురుధరలు పెరగడం వంటివి రూపాయి క్షీణతకు కారణం అయ్యాయని షేర్‌ఖాన్ ప్రతినిది అనూజ్‌చౌదరి అన్నారు. ఇక బ్రెంట్‌ముడిచమురు 8.01శాతంపెరిగి బ్యారెల్‌కు 78.71 డాలర్లుగా కొనసాగింది. దీనివల్ల దిగుమతి బిల్లులు పెరుగుతాయని, దీనికితోడు జలసంధి మూసి వేతతో చమురురవాణా వ్యయం కూడా మరింత పెరుగుతుందని అంచనావేస్తారు. వారాంతంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.7536.36 కోట్లు.

### టాప్‌గేర్‌లో ప్యాసింజర్ వాహనాల సేల్స్!

**ముంబయి, మార్చి 2:** ప్యాసింజర్ వాహన తయారీ సంస్థలు ఫిబ్రవరి చివరి నాటికి బలమైన అమ్మకాలను సాధించాయి. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ అన్ని విభాగాలలో స్థిరమైన డిమాండ్ కనిపించింది. అమ్మకాల వృద్ధికి యుటిలిటీ వాహనాలు ఎక్కువగా దోహదపడ్డాయి, ఇవి దేశీయ మార్కెట్లో మినీ కార్ల విభాగాన్ని అధిగమించాయి. చాలా వరకు ప్రధాన తయారీ సంస్థలు వార్షిక వృద్ధిని నివేదించాయి. ఈ నెలలో రిటైల్ వ్యాపారం బాగానే ఉందని, దేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి డేటా ప్రకారం, కంపెనీ మొత్తంగా 1,61,000 దేశీయ ప్యాసింజర్ వాహనాలను విక్రయించింది. ఇది గతేడాది అమ్ముడైన 160,791 యూనిట్ల కంటే కాస్త ఎక్కువ. కాంపాక్ట్ కార్ల విభాగంలో అమ్మకాలు తగ్గినప్పటికీ, యుటిలిటీ వాహనాల అమ్మకాలు గతేడాది 65,033 యూనిట్ల నుంచి 72,756 యూనిట్లకు పెరిగాయి. అమ్మకాలకు సంబంధించి, ఈ నెలలో మొత్తం అమ్మకాలు 2.14లక్షల యూనిట్లుగా ఉన్నాయని, దేశీయంగా టోకు అమ్మకాలు లక్షా 64 వేలు యూనిట్లుగా, రిటైల్ అమ్మకాలు గత సంవత్సరంతో పోలిస్తే 12 శాతం పెరిగాయని, డీలర్ ఇన్వెంటరీ 12 రోజులుగా ఉందని కంపెనీ తెలిపింది. తమ ఎగుమతుల్లో పశ్చిమాసియా దాదాపు 12.5 శాతం వాటా కలిగి ఉందని, దాదాపు 100 దేశాలలో షిప్‌మెంట్‌లు మారుతూ ఉన్నాయని కంపెనీ తెలిపింది. ఫిబ్రవరిలో టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 34 శాతం పెరిగి 62,329 యూనిట్లకు చేరుకున్నాయి, ఇది దాని పోర్ట్‌ఫోలియో అంతటా నిరంతర డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది. స్వదేశీ ఎస్‌యువీ తయారీ సంస్థ మహింద్రా మహింద్రా అమ్మకాలకు సంబంధించి, కంపెనీ దేశీయ యుటిలిటీ వాహన అమ్మకాలలో 19 శాతం వృద్ధినిసాధించింది.



### ఒక్కడాలరుపెరిగినా భారత్‌కు రూ.13వేలకోట్ల నష్టం

**హార్మోజ్ జలసంధి మూసివేతతో చమురు గండం**

**ముంబయి, మార్చి 2:** పశ్చిమాసియాలో ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు తీవ్రరూపం దాల్చడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భగ్గుమన్నాయి. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధిని ఇరాన్ అడ్డుకుంది. దీంతో సోమవారం మార్కెట్లు ప్రారంభమైన సమయంలో ఇంటర్‌కాంటినెంటల్ ఎక్స్ఛేంజీలో బ్రెంట్ క్రూడ్ ఏప్రిల్ కాంట్రాక్ట్ ఒక బ్యారెల్‌కు 10 శాతం పెరిగి 81.87 డాలర్ల గరిష్ఠానికి చేరింది. ఫ్యూచర్స్‌లో బ్రెంట్ క్రూడ్ 13 శాతం పెరిగి 82.37 డాలర్లకు పెరిగింది. 2025 జనవరి తర్వాత ముడిచమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. గల్ఫ్ తీరంలో మూడు చమురు ట్యాంకర్లను దెబ్బతీశామని ఇరాన్ ప్రకటించడంతో సరఫరా నిలిచిపోతుందనే భయంతో మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు వినియోగదారుగా ఉన్న భారత్‌కు ఈ ధరల పెరుగుదల శరాఘాతంగా మారింది. గతేడాది 160 బిలియన్ డాలర్ల మేర చమురును భారత్ దిగుమతి చేసుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధర కేవలం ఒక్క డాలర్ పెరిగినా, భారత్ ఏడాదికి అదనంగా రూ.13వేల కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. భారత్ రోజుకు 5.5 మిలియన్ బ్యారెళ్ల చమురును వినియోగిస్తుండగా, అందులో 1.5 నుంచి 2 మిలియన్ బ్యారెళ్లు వివాదాస్పద హార్మూజ్ జలసంధి గుండానే దిగుమతి అవుతోంది. ఇప్పటికే రష్యా నుంచి సరఫరా తగ్గడంతో పశ్చిమాసియాపై ఆధారపడిన భారత్‌కు ఇప్పుడు ఈ యుద్ధం భారీ ఆర్థిక సంక్షోభాన్ని తెచ్చేలా కనిపిస్తోంది. భారత్ వద్ద వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి.

### మార్కెట్లను వెంటాడుతున్న యుద్ధభయాలు

**రూ.7.50 లక్షలకోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి**

**- సూచీలన్నింటికీ తప్పని భారీ నష్టాలు**

**ముంబయి, మార్చి 2:** అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా నష్టపోయాయి. ప్రధానంగా అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించాయి. దీంతో ఇన్వెస్టర్లు ఒక్కసారిగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో సూచీలన్నీ కుప్పకూలాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,048.34 పాయింట్లు నష్టపోయి 80,238.85 వద్ద స్థిరపడింది. ఇది సెప్టెంబర్ 2025 తర్వాత సెన్సెక్స్ నమోదైన కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. నిఫ్టీ కూడా312.95 పాయింట్లు కోల్పోయి 24,865.70 వద్ద ముగిసింది. మార్కెట్లో నెలకొన్న భయాందోళనలకు అద్దం పడుతూ అనిశ్చితి సూచీ ఏకంగా 25.01 శాతం పెరిగి 17.13కి చేరింది. నిఫ్టీ 50లో కేవలం బీఈఎల్, సన్ ఫార్మా, ఐటీసీ షేర్లు మాత్రమే లాభాల్లో ముగియగా ఇండిగో 6.25 శాతం నష్టంతో టాప్ లూజర్‌గా నిలిచింది. మారుతి సుజుకి, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఆటో ఇండెక్స్ అత్యధికంగా 2.20 శాతం పడిపోయింది. ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లలోనూ ఒత్తిడి కనిపించింది. అయితే, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ మాత్రం 0.24 శాతం లాభపడి సానుకూలంగా ముగిసింది. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా ప్రధాన సూచీల కంటే ఎక్కువగా నష్టపోయాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకునేందుకు వెనుకాడు తున్నారని, లాభాల స్వీకరణ వైపు చూస్తున్నారని మార్కెట్ వర్గాలు తెలిపాయి. యుద్ధ భయాలతో సోమవారం ట్రేడింగ్ మొదలు కాగానే సూచీలు తిరోగమించాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల విలువ ఒక్కరోజులోనే రూ.6.50 లక్షలకోట్లు తగ్గి రూ.457 లక్షల కోట్లకు పడిపోయింది. ఇన్వెస్టర్లకు ఒక్కరోజులోనే రూ.6.50 లక్షల నష్టం వాటిల్లింది. సెన్సెక్స్ ఇండెక్స్‌లో ఇండిగో, లార్సెన్ అండ్ టర్బో, అదానీ పోర్ట్స్, మారుతీ సుజుకీ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ఈ స్టాక్స్ 36 శాతం మేర నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్ షేర్లు 2 శాతం మేర లాభపడ్డాయి. ఇక ఎన్ఎస్ఈలో నిఫ్టీ ఆటో సెక్టార్ టాప్ లూజర్‌గా మారింది. 2.2 శాతం మేర పడిపోయింది. నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ సైతం 2 శాతం మేర పతనమైంది. ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ అత్యధికంగా 6.36 శాతం మేర నష్టపోయింది. ఆ తర్వాత లార్సెన్ షేర్లు 5 శాతం మేర నష్టపోయాయి. అదానీ పోర్ట్స్ స్టాక్ 3.33 శాతం నష్టపోయింది. మారుతీ సుజుకీ స్టాక్ 3.16 శాతం పడిపోయింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.